


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

కళకళలాడిన పాఠశాలలు

తప్పుడు అఫిడవిట్ దాఖలు చేస్తే తెలిసిపోతది

అక్టోబర్ 21 నుంచి గ్రూప్–1 మెయిన్ పరీక్షలు

లోపలిపేజీల్లో...

సంపుటి 07, సంచిక: 192 | గురువారం | 13-06-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00




## కొలువుదీరిన చంద్రబాబు టీం

- పవన్‌కల్యాణ్, లోకేశ్ సహా 24 మంది ప్రమాణ స్వీకారం
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు హాజరు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో విశాలమైన మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో వేలాది మంది ప్రజల సమక్షంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగో సారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు, విభజన తర్వాత రెండోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా నిర్ణయించిన మూహుర్తం ప్రకారం ఉదయం 11.27 నిముషాలకు ఆయన ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా, ప్రధాని రాక ఆలస్యంతో మూడు నిముషాలు ఆలస్యమైంది. చంద్రబాబు అను నేను...అనగానే సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. కూటమి నేతలు, టీడీపీ శ్రేణులు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబును ప్రధాని మోదీ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేదిక మీద ఉన్న ప్రముఖులంతా చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత వరుసగా 23 మంది కొత్త మంత్రులచే గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్(జనసేన), పి.నారాయణ, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్(బీజేపీ), నిమ్మల రామానాయుడు, ఎన్.ఎం.డి. ఫరూఖ్, ఆనం రాంనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి కుమార్, కందుల దుర్గేష్(జనసేన), గుమ్మడి సంధ్యారాణి, బీసీ జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్, ఎస్ సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు ఒకరి తర్వాత ఒకరు మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో 11 మంది బిసిలు, ఇద్దరు ఎస్‌సిలు, ఒక ఎస్‌టి, ఒక ముస్లిం మైనారిటీ ఉన్నారు. మంత్రులందరూ ప్రమాణం చేసిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లతో చంద్రబాబు కొత్త కేబినెట్ గ్రూప్ ఫొటో దిగారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.



**హాజరైన కేంద్ర మంత్రులు, ప్రముఖులు**

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, చిరాగ్ పాశ్వాన్, అనుప్రియా పాటిల్, కింజారపు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీం కోర్టు మాజీ సీజే ఎన్వీ రమణ, తమిళనాడు మాజీ సీఎం పన్నీరు సెల్వం, కర్నాటక మాజీ సీఎం యడ్యూరప్ప, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, మెగాస్టార్ చిరంజీవి, తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, సినీనటులు శివాజీ, నారా రోహిత్, రాంచరణ్ తదితరులు హాజరయ్యారు. నారా ఫ్యామిలీ, మెగా ఫ్యామిలీ కుటుంబసభ్యులు పెద్దసంఖ్యలో విచ్చేసి సందడి చేశారు.

**ఆకర్షించిన విదేశీ అతిథులు**

చంద్రబాబు ప్రమాణస్వీకార తరువాయి 2లో

## అగ్నిప్రమాదం

### 50 మంది ఆహుతి

మృతుల్లో 41 మంది భారత కార్మికులు

కువైట్‌లోని విదేశీ కార్మికుల భవంతిలో మంటలు



**దుబాయ్ :** కువైట్‌లోని ఆరు అంతస్తుల భవంతిలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 41 మంది భారతీయులు మరణించారు. మరో 50 మంది ఆసుపత్రిలో ఉన్నారు. వీరిలో పలువురు సజీవదహనం కాగా అనేకమంది పొగవల్ల ఊపిరి ఆడక మరణించారు. ఇంకొందరు ప్రాణాలు దక్కించుకోవడం కోసం ఐదో అంతస్తులోంచి దూకి కింది అంతస్తుల్లోని బాల్కనీలకు తగిలి మరణించారు. పదులసంఖ్యలో గాయలైనట్లు ప్రభుత్వ వార్త సంస్థ వెల్లడించింది. మృతుల్లో ఎక్కువమంది కేరళ, తమిళనాడు, ఉత్తర భారత రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నారు. మరణిచిన వారంతా 20 నుడి 50 లోపు వయసు వారే. మొత్తం 50 మంది మృతులు ఉంటారని అంచనా. వీరిలో ఎక్కువమంది పొగ కారణంగా ఊపిరాడక మరణించారు. ఈ మంటల్లో 35 మంది అక్కడికక్కడే సజీవదహనం కాగా, పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు తరువాయి 8లో



## ‘టెట్’లో పెరిగిన ఉత్తీర్ణత




పేపర్1లో 67.13, పేపర్2లో 34.18 శాతం పాస్

తాజా ఉత్తీర్ణులకూ ప్రస్తుత ‘డిఎస్‌సి’లో ఛాన్స్

దరఖాస్తులకు 20 వరకు గడువు పొడిగింపు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్2024) పేపర్1లో 67.13 శాతం, పేపర్2లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. గత 2023 టెట్‌తో పొలిస్తే పేపర్1లో 30.24 శాతం పేపర్2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగింది. టెట్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో బుధవారం విడుదల చేశారు. టెట్‌లో మొత్తం 2,86,381 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పేపర్1పరీక్షకు 85,996 తరువాయి 2లో

## ‘రుణమాఫీ’ మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు

ప్రజాపక్షం/హైదరాబాద్

రైతు రుణమాఫీ అమలు చేసేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. గతంలో జరిగిన రుణమాఫీ అమలు తీరును పరిశీలించటంతో పాటు, అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీ పథకాలు, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలకు అనుసరించిన పద్ధతులను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. వాటి ప్రయోజనాలు, అనుసరిస్తున్నవిధి విధానాలు, నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) పథకంలో భాగంగా దేశంలో అర్హులైన



రైతులందరికీ ప్రతి ఏడాది రూ.6 వేలు ఆర్థిక సాయం అందిస్తోంది. మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, మేయర్లు, జెడ్‌పి చైర్మన్లు, రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, అధిక ఆదాయం ఉండి ఐటి పన్ను చెల్లించే వారిని ఈ పథకం నుంచి మినహాయించింది. ‘రుణమాఫీ అమలుకు అటువంటి ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలా? వీటితో అసలైన రైతులకు మేలు జరుగుతుందా? ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలంటే ఎలాంటి విధి విధానాలుండాలి’ అని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం రుణమాఫీతో చేయూతను అందించటం ద్వారా రైతుల చేతులను బలోపేతం చేయడానికి రేవంత్‌రెడ్డి ధృడ నిశ్చయంతో ఉన్నారు. అసలైన రైతులు, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతుల కుటుంబాలన్నీ ప్రభుత్వం అందించే లబ్ధిని అందుకునేలా తరువాయి 2లో

## విద్యకు అత్యంత ప్రాధాన్యం

బడ్జెట్‌లో నిధుల కేటాయింపు

నేటి బాలలే రేపటి పౌరులు

పాఠశాలల పునః ప్రారంభంలో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం ఎన్ఎస్ కెనాల్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్‌లో ఎన్ని నిధులైన కేటాయిస్తామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని బాలల బంగారు భవిష్యత్తుపై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్య ధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమనే భావన ప్రజల్లో కలిగేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, తాగునీరు, మరుగుదొడ్లు నీటి సౌకర్యంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాం సరైన సమయంలో అందిస్తే మంచి ఫలితం ఉంటుందని పాఠశాల తెరిచిన రోజునే అందేలా కార్యాచరణ చేశామన్నారు. ఇంగ్లీష్ మీడియంను బాగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యావ్యాప్తిలో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తరువాయి 2లో

పనుల్లో పురోభివృద్ధి లేకపోతే

## చర్యలు తప్పవు

దానవాయిగూడెంలో మున్నేరు ఆర్సీవాల్స్ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి పొంగులేటి



08




రాజకీయాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితేనే

## ప్రజాస్వామ్యం బలోపేతం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం / హైదరాబాద్

దేశ రాజకీయాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, బలమైన ప్రజాస్వామ్యం మహిళల హక్కులకు మద్దతు ఇస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివ రావు అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) తెలంగాణ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన అధ్యక్షతన బుధవారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని రాజ్‌బహదూర్‌గౌర్ హాల్‌లో జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా కూనంనేని సాంబశివ రావు, గౌరవ అతిథిగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ కార్యదర్శి డాక్టర్ రజిని తరువాయి 2లో

## మోదీ సర్కారుపై ప్రజా ఉద్యమం

సంయుక్త్ కిసాన్ మోర్చా స్పష్టీకరణ.. జులై 10న సర్వసభ్య సమావేశం

కేంద్ర వ్యవసాయ మంత్రిగా శివరాజ్ చౌహాన్ నియామకంపై ఆగ్రహం



**న్యూఢిల్లీ:** రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని మోదీ సర్కారుకు వ్యతిరేకంగా మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని సంయుక్త్ కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ప్రకటించింది. జులై 10న ఢిల్లీ వేదికగా జరగబోయే సర్వసభ్య సమావేశంలో విధివిధానాలను, కార్యాచరణను ఖరారు చేయనున్నట్టు తెలిందిి. కేంద్ర వ్యవసాయ మంత్రిగా శివరాజ్ సింగ్ చౌహాన్ నియామకంపై బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేసింది. 2017లో, మధ్యప్రదేశ్‌లోని మాంద్సార్‌లో ఆరుగురు రైతులు మృతి చెందడానికి కారకుడైన శివరాజ్‌కు వ్యవసాయ శాఖ కట్టబెట్టడం అన్యాయమని వ్యాఖ్యానించింది. కనీస మద్దతు ధర, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, రైతు రుణమాఫీ వంటి డిమాండ్లతో, మధ్యప్రదేశ్‌లో రైతులు ఆందోళనకు దిగారు. మధ్యప్రదేశ్ పోలీసులతోపాటు, ఆర్మీ జవాన్లు కూడా జరిపిన కాల్పుల్లో ఆరుగురు తరువాయి 8లో

## వాయనాడ్‌కు రాహుల్ గుడ్‌బై!

సంకేతాలిచ్చిన కేరళ పిసిసి ఛీఫ్

**వాయనాడ్ :** రెండు స్థానాలలో నెగ్గిన కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ వాయనాడ్ స్థానాన్ని వదులుకోవచ్చని కేరళ పిసిసి అధ్యక్షులు కె.సుధాకరన్ సంకేతాలిచ్చారు. వాయనాడ్‌లో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ దేశానికి నేతృత్వం వహించాల్సిన రాహుల్‌గాంధీని వాయనాడ్‌లోనే ఉండాలని భావించలేమన్నారు. కాబట్టి మనం బాధ పడొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయనను అర్థం చేసుకొని, మద్దతునివ్వాలని కోరారు. అదే సభలో లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేసి గెలిచిన కేరళలోని వాయ్‌నాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానాలలో, దేనిని వదులుకోవాలనే అంశంపై డైలమాలో ఉన్నానని కాంగ్రెస్ నాయకులు, ఎంపి రాహుల్ గాంధీ అన్నారు. తాను తీసుకునే నిర్ణయం ఏదైనప్పటికీ రెండు నియోజకవర్గాలూ సంతోషంగా ఉంటాయని చెప్పారు. రెండవసారి ఎన్నికైన తరువాత వాయ్‌నాడ్‌లో తొలిసారి పర్యటించిన రాహుల్‌గాంధీ



బుధవారం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఏమి చేయాలనే విషయంలో తనకు ప్రధాని నరేంద్ర మోదీ లాగా భగవంతుడి నుండి సంకేతాలు రావని అన్నారు. ఎన్నికల ప్రచారంలో మోదీ తాను జీవసంబంధీకుడిని (మానవ మాత్రుడిని) కాదని, తరువాయి 2లో

## కాంగో ప్రధాని పీఠంపై తొలి మహిళ



**కిన్షాసా :** సెంట్రల్ ఆఫ్రికా దేశం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డిఆర్ కాంగో) ప్రధాన మంత్రిగా మొదటిసారి ఒక మహిళ బాధ్యతలు తీసుకున్నారు. ఆమెతోపాటటు మరో 54 మంది కూడా మంత్రివర్గ సభ్యులుగా పదవీ ప్రమాణం చేశారు. ఆమె మంత్రివర్గంలో ఆరు గురు ఉప ప్రధానమంత్రులూ, మరో 10 మంది సహాయ మంత్రులు ఉన్నారు. సుమిన్వ సమర్పించిన దేశ ఆర్థికాభి వృద్ధి కార్యాచరణ ప్రణాళిక జాతీయ అసెంబ్లీ ఆమోదం పొందిన తర్వాత ఆమె ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. దేశంలో 20.60 లక్షల ఉద్యోగాల సృష్టికి, మేథమెటిక్స్ అకాడమీ స్థాపన, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ కేంద్రం సృష్టికి ఆమె తన ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఆఫ్రికాఖండంలో రెండవ అతిపెద్ద దేశం డిఆర్ కాంగో ప్రధానమంత్రిగా జుడిత్ సుమిన్వ తులుకా బుధవారం ఉదయం పదవీ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశంలో మొదటి సారి ఒక మహిళ ఈ విధంగా అత్యున్నత పదవీ బాధ్యతలు చేపట్టడం తకు గర్వకారణంగా ఉందన్నారు. ఇప్పటివరకూ ఉన్న సంప్రదాయాన్ని తాను బద్దలుకొట్టాననీ, ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్నానీ అన్నారు. "ఈ చారిత్రక ఘట్టం ప్రాధాన్యత ఏమిటో నాకు తెలుసు, కాగో దేశ ప్రధానిగా తన నియామకం ప్రాముఖ్యత, ఎంతో పెద్ద బరువు బాధ్యత నామీద ఉంది, ఈ బాధ్యతలు నిర్వహించడం నాకు ఎంతో గర్వకారణం, కాంగోలీ రిపబ్లిక్‌లో పురుషులు, స్త్రీలు చేసిన కృషి ఫలితంగా నేను ఈనాడు ఈ ఉన్నతమైన ప్రధానమంత్రి బాధ్యతల్లో ఉన్నాను" అని సుమిన్వ చెప్పారు. గత ఏడాది ప్రధానమంత్రి సమా లుకుండే మంత్రివర్గంలో ప్రణాళికాశాఖామంత్రిగా సుమిన్వ పనిచేశారు. తర్వాత ఆమెను దేశాధ్యక్షుడు ఫెలిక్స్ సిసెకెడి ఆమెను ఏప్రిల్ నెలలో ప్రధానమంత్రి పదవికి ఎంపిక చేశారు. కాంగో జాతీయ అసెంబ్లీ ఆమోదం పొందేవరకు ఆమె నామినేడెట్ అభ్యర్థిగా కొనసాగారు. జుడిత్ సుమిన్వ తులుకా వయసు 56 సంవత్సరాలు.

## చట్టాన్ని గౌరవిస్తా : బైడెన్

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌కు 25 ఏళ్ళు జైలుశిక్ష పడే అవకాశాలు కనిపించడంతో ఈ విషయంపై బైడెన్ ఎలాంటి భావోద్వేగాలూ లేకుండా స్పందించారు. హంటర్ బైడెన్ తప్పుచేసి నట్లుగా న్యాయస్థానం నిర్థారించడంతో తాను చట్టాన్ని గౌరవిస్తానని జో బైడెన్ వ్యాఖ్యానించారు. ఐతే ఈ విషయంలో తన కొడుకు తరపున క్షమాభిక్ష అడగబోననీ, తాను ఎవరకీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదని ఆయన కరాఖండీగా చెప్పారు. అంతకుముందు అమెరికా వైట్‌హౌస్ అధికారులు కూడా బైడెన్ ఈ విషయంలో జాతికి క్షమాణలు చెప్పాల్సిన అవసరం లేదని ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. మంగళవారంనాడు కోర్టు ఆయన కుమారుడికి వ్యతిరేకంగా తీర్పు చెప్పిన తర్వాత తన కార్యక్రమాలన్నీ వాయిదా వేసుకుని వెళ్ళి జో బైడెన్ కుమారుణ్ణి కలుసుకుని అతడిని గాఢంగా కౌగలించుకుని తన ప్రేమను ప్రకటించారు. మనుమడినని ముద్దాడారు. హంటర్ బైడెన్ ప్రవర్తనపై నీలి నీడలు కమ్ముకున్నాయి. న్యాయస్థానానికి సాక్ష్యాలుగా సమర్పించి ఫొటోలు, వీడియోలలో హంటర్ బైడెన్ అసభ్య ప్రవర్తన తండ్రి రాజకీయ, దేశాధ్యక్ష పదవీ గౌరవానికి తగినట్టుగా లేదని తేటతెల్లమైంది. తన దగ్గర అక్రమ తుపాకీ లేదనీ, డ్రగ్స్ ఎప్పుడూ వాడలేదనీ కోర్టుకు అబద్ధాలు చెప్పారు. కానీ లైసెన్సులేని తుపాకీతో నగ్నంగా నిలబడి ఫోజులివ్వడం, గరల్ ఫ్రెండ్‌తో ఫొటోలు, డ్రగ్స్, మద్యం మత్తులో తేలియాడటం వంటి విషయాలను నిర్థారించే విధంగా ఉన్న ఫొటోలన్నీ డెలావర్‌లోని విల్మింగ్టన్ న్యాయస్థానం వద్దకు సాక్ష్యాలుగా చేరాయి. అక్రమంగా తుపాకీ కలిగి ఉండటం, మాదక ద్రవ్యాలు ఉపయోగించడంతోసహా హంటర్ బైడెన్‌పై మోపిన మూడు అభియోగాలలోనూ ఆయన దోషి అని న్యాయమూర్తి మేరీ ఎల్లెన్ నోరికా నిర్థారించారు. అదేవిధంగా 14 లక్షల డాలర్లు పన్ను ఎగవేసిన కేసు కూడా హంటర్ బైడెన్‌పై కోర్టులో పెండింగ్‌లో ఉంది. హంటర్ బైడెన్‌కు ఎంత మేరకు ఎన్నేళ్ళు శిక్ష విధించాలన్న విషయం కోర్టు ఇంకా నిర్థారించకపోయినప్పటికీ చట్టాల ప్రకారం ఆయనకు 25 సంవత్సరాలు జైలుశిక్ష పడే అవకాశం ఉంది.

# యుద్ధమా? శాంతా? నిర్ణయం హమాస్‌దే

ఆంటోనీ బ్లింకెన్



**టెల్ అవీవ్ :** భద్రతామండలి ఆమోదించిన జో బైడెన్ శాంతి ప్రణాళికను హమాస్ అంగీకరించినప్పటికీ ఈ ప్రణాళికలో కొన్ని మార్పులు చేయాలని హమాస్ డిమాండ్ చేసింది. ఐతే ఇజ్రాయిల్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈ విషయంపై స్పందిస్తూ, మార్పులు జరగాలంటూ హమాస్ చేసిన ప్రతిపాదనల్లో కొన్ని ఉపయోగపడేవి ఉన్నాయనీ, మరికొన్ని అమలు సాధ్యం కావనీ తోసిపుచ్చారు. భద్రతా మండలి తీర్మాన ం ప్రకారం మొదట విధ్వంసాన్ని నిర్మూలించేందుకు ప్రథమ ప్రాధాన్యంగా కాల్పుల విరమణ జరగాలనీ, ఈ అంశానికే ప్రపంచదేశాలన్నీ ఇప్పుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయనీ అన్నారు. ఇప్పుడు తక్షణం యుద్ధాన్ని ఆపే సమయం తప్ప ఇతర అంశాలకు తక్కువ అవకాశం ఉందన్నారు. ఈ మాత్రం స్పందించడంకోసం హమాస్ నాయకులు రెండు వారాలు సమయం వృథా చేశారని ఆయన విమర్శించారు. "హమాస్ అదేపనిగా ఈ ప్రణాళికను వ్యతిరేకిస్తోందా? వారికి ఇష్టం లే దా? ఈ విషయంలో ఒక తుది నిర్ణయం తీసుకునే బాధ్యత హమాస్‌దే, వారు వద్దనుకుంటే యుద్ధమే కొనసాగుతుందని ప్రపంచం అందరికీ తెలుసు, ఇక నిర్ణయం వారిమీదే ఆధారపడి ఉంది" అని ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. ఈ విధంగా జాప్యం చేయడంవల్ల లక్షలమంది ప్రజలు తీవ్రమైన కష్టాలు పడుతున్నారని ఆయన అన్నారు.




**పథకం ప్రకారం దుష్ప్రచారం మండిపడిన ఇజ్రాయిల్**

తమ దేశంపై పథకం ప్రకారం దుష్ప్రచారం చేస్తున్నారనీ, ఐక్యరాజ్యసమితికి తప్పుడు సమాచారం అందిస్తున్నారనీ ఇజ్రాయిల్ మండిపడింది. ఐక్యరాజ్య సమితి విచారణకు తీసుకునే సమాచారాన్ని తప్పుగా చిత్రీకరించి అందజేస్తున్నారని విమర్శించింది. వారం క్రితం జరిపిన సెంట్రల్ గాజా దాడుల్లో ఇజ్రాయిల్ సైన్యం నలుగురు బందీలను సజీవంగా విడుదల చేయించి దేశానికి తీసుకువెళ్ళింది. ఈ సందర్భంగా వారు సంబరాలు కూడా చేసుకున్నారు. కానీ ఈ దాడుల సమయంలో 264 మందిని ఇజ్రాయిల్ సైన్యం హతమార్చి బందీలను విడుదల చేసుకుందని ఐక్యరాజ్యసమితి తప్పుపట్టింది. ఏడుగురు సైనికులు వార్ క్రైమ్స్‌కు పాల్పడ్డారనీ, వారు శిక్షార్హులనీ కూడా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఐతే ఈ వాస్తవాలను, ఇజ్రాయిల్ దాడులను ఆ దేశం ఖండించింది. వారం రోజుల వ్యవధిలో ఇజ్రాయిల్ గాజా వ్యాప్తంగా ఉద్ధృతంగా వివిధ మార్గాల్లో చేస్తున్న దాడుల్లో 800 మంది మరణించారనీ సరిహద్దులకు అతీతంగా సేవాభావంతో పాలస్తినాలో పని చేస్తున్న వైద్యుల బృందం స్పష్టం చేసింది. ఈ అంశాలన్నింటినీ ఇజ్రాయిల్ సైన్యం తప్పుపడుతున్నది. కాగా మరో వైపు ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయిల్ దాడుల్లో ఆరుగురు మరణించారు. హిజ్బుల్లాపై జరిపిన దాడుల్లో ఒక సీనియర్ కమాండర్ మరణించాడు. దీనికి ప్రతీకారంగా హిజ్బుల్లా కూడా ఎదురు దాడులు చేస్తున్నది. గత ఏడాది అక్టోబరు 30వ తేదీన పాలస్తినాపై ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించాక ఇప్పటివరకూ 37,164 మంది పాలస్తినా ప్రజలు మరణించారు. మరో 84,832 మంది తీవ్రంగా గాయపడ్డారు.

## 'కొరియా'ల మధ్య ముదిరిన వివాదం

దక్షిణ కొరియా ఎదురుదాడి

**సియోల్ :** దాయాది దేశాలైన ఉభయ కొరియాలమధ్య రావణకాష్ఠంలా కొనసాగుతున్న విభేదాలు, విద్వేషాలు రాను రాను పరాకాష్ఠకు చేరుతున్నాయి. సరిహద్దుల్లో శాంతి సాధనకోసం ఆరేళ్ళక్రితం చేసుకున్న ఒప్పందాన్ని కూడా దక్షిణ కొరియా రద్దు చేసింది. తాజాగా దక్షిణ కొరియా హెచ్చరికలు చేస్తూ సరిహద్దుల్లో గాలిలోకి కాల్పులు జరిపింది. ఉత్తర కొరియా సైనికులు తమ భూభాగంలోకి ప్రవేశించారనీ, అందుకే వారిని వెనక్కు తరిమి కొట్టేందుకు తొలి విడతగా హెచ్చరిక చేస్తూ గాలిలోకి కాల్పులు జరిపామనీ దక్షిణ కొరియా ప్రకటించింది. రోజుకో ఆయుధ ప్రయోగంతో బెదిరింపులు చేస్తోందనీ, సరిహద్దుల్లో ఉత్తర కొరియా ఆగడాలు మితిమీరిపోయాయనీ దక్షిణ కొరియా అంతర్జాతీయ సమాజం ఎదుట ఆరోపణలు చేస్తూ సానుభూతి సంపాదిస్తున్నది. ఉత్తర కొరియాలోకి దుష్ప్రచారం చేసే కరపత్రాలు వెదజల్లడంతో ఆగ్రహించిన ఆ దేశాధ్యక్షుడు కిమ్ చెత్త, చెదార నింపిన బెలూన్లను గగనమార్గంలో దక్షిణ కొరియాలోకి పంపడం ప్రారంభించడంతో సమస్య మరింత జటిలంగా మారింది.

## మితవాదులను ఓడిద్దాం రండి : మేక్రాన్ పిలుపు



**పారిస్ :** దేశంలో కరడుగట్టిన మితవాదులను, ఒకవర్గం ప్రజలను వేరు చేసేందుకు ప్రయత్నించేవారిని ఓడించేందుకు మధ్యేవాద రాజకీయపార్టీలనీ కలిసి రావాలని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ పిలుపు ఇచ్చారు. మితవాదులను వ్యతిరేకించేవారంతా తమతో కలసి రావాలని కోరారు. సోషలిస్టు, గ్రీన్ పార్టీ కూడా కలిసి రావాలని కోరారు. 'లెస్ రిపబ్లికన్‌పార్టీ' కరడుగట్టిన పచ్చి మితవాదులతో ఒప్పందం కుదుర్చుకోవడంతో ఇప్పటివరకూ ఉన్న ముసుగులు తొలగిపోయాయని యన అన్నారు. ఫ్రాన్స్ దేశం ఈనాడు గతంలో ఎన్నడూ లేని రీతిలో చరిత్రాత్మకమైన రీతిలో దిక్కుతోచక ఒక నాలుగు రోడ్ల కూడలిలో నిలబడిపోయి ఉందని ఈ సమస్య నుండి దేశాన్ని గట్టెక్కించాల్సి ఉందని అన్నారు. దేశంలో ప్రజలను విభజించి పాలించే విధానానికి తాము పూర్తిగా వ్యతిరేకమని ఆయన అన్నారు. యూరోపియన్ యూనియన్ పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో కరడుగట్టిన మితవాదులు ఆధిపత్యం సాధించడంతో కంగు తిన్న మేక్రాన్ ఆకస్మికంగా ఫ్రెంచ్ జాతీయ అసెంబ్లీని రద్దుచేసి మెరుపు ఎన్నికలు ప్రకటించారు. జాతీయ అసెంబ్లీ రద్దు చేశాక ఎన్నికల ప్రచార వ్యూహానికి తెర తీసిన మేక్రాన్ బుధవారం జరిగన మొదటి పత్రికాగోష్టిలో మాట్లాడుతూ, దేశంలో కరడుగట్టిన మితవాదుల విజయాన్ని ఒక రాజకీయ భూకంపంగా అభివర్ణించారు. ఫ్రెంచ్ రిపబ్లికన్ పార్టీ (కన్జర్వేటివ్ పార్టీ) 'లెస్ రిపబ్లికన్' నాయకుడు ఎరిక్ సియోట్టి కరడుగట్టిన పచ్చి మితవాదులతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వీరిని ఈ అధ్యక్ష ఎన్నికల్లో ఓడించేందుకు మధ్యేవాద పార్టీలన్నీ కలిసి రావాలనీ, తమతో చేయి కలపాలనీ కోరారు. ఓటర్లు ఈ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన పదే పదే విజ్ఞప్తి చేశారు. దేశానికి ఎవరు అత్యుత్తమ సేవలు అందిస్తారనే విషయంపై చర్చ జరగాల్సి ఉందన్నారు. యూరోపియన్ యూనియన్ ఎన్నికల్లో ఫ్రెంచ్ ప్రజలు తమ ఆందోళన వ్యక్తం చేశారనీ, ప్రజాస్వామ్య బద్ధంగా తమ స్పందన తెలియజేశాయన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆశయాలన్నింటినీ నెరవేర్చలేకపోయిందని ఆయన అంగీకరిస్తూనే కొత్త ప్రభుత్వం దేశంలో పునఃపారిశ్రామికీకరణకు కంకణబద్ధమై ఉందని అన్నారు. ఇప్పటివరకూ తాము ఒక బలమైన కూటమిని అభివృద్ధి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులపై కూడా ఆయన విరుచుకుపడ్డారు. మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు తమకు మెజారిటీ ఇవ్వాలని ఆయన కోరుతూ అధికారంలోకి వచ్చాక ప్రజలకోసం ఎలాంటి చర్యలు తీసుకునేదీ ఆయన వివరించారు. దేశంలోకి వలసలను అడ్డుకుంటామని, యూరోపియన్ యూనియన్ చట్టాలను కఠినంగా అమలు చేస్తామనీ ఆయన మాట ఇచ్చారు. అవిధంగా వృద్ధులకు రక్షణ కల్పిస్తామని, పిల్లలు, యువకులకు సరికొత్త జీవితం ఇచ్చేందుకు నూతన ప్రభుత్వ విధానాలు అమలు చేస్తామనీ, గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యవస్థను, స్కూలు విద్యను మరింత బలోపేతంగా తీర్చిదిద్దుతామనీ, మైనర్లపై హింస, అత్యాచారాలను అరికడతామని ప్రజలకు మేక్రాన్ వరాలు కురిపించారు. ఎన్నికల అనంతరం నిర్మాణాత్మకమైన చర్యలకుఉమ్మడి చర్చలు చేపడతామని మేక్రాన్ ప్రజలకు చెప్పారు.

## సూడాన్‌లో పేట్రేగిన అంతర్యుద్ధం



జుంటా సాయుధ గ్రూపులపై ఐ.రా.స నిషేధం

**ఖార్టూమ్ :** సూడాన్‌లో ఏడాదికాలంగా కొనసాగుతున్న అంతర్యుద్ధంలో జరుగుతున్న దారుణమైన అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనల నేపథ్యంలో కాల్పుల యుద్ధం చేస్తున్న రెండు ప్రత్యర్థి గ్రూపులనూ ఐక్యరాజ్యసమితి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చింది. సూడాన్‌లో అంతర్యుద్ధంవల్ల ఇప్పటికే 15,000 మంది మరణించగా లక్షలాదిమంది ఇళ్ళు వదిలి సరిహద్దు ప్రాంతాలకు పారిపోయారు. పెద్దసంఖ్యలో భారతీయులు స్వదేశం వచ్చేశారు. సూడాన్‌లో పిల్లలను యుద్ధంలో చేర్చుకోవడం, నిర్దాక్షిణ్యంగా వారిని హతమార్చడం, వారికి కనీస మానవహక్కులు ఇవ్వకపోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న పారామిలిటరీ ఆర్ఎస్ఎఫ్ (ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్), ఎస్ఎఎఫ్ (సూడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్)లను ఐక్యరాజ్య సమితి బ్లాక్‌లిస్ట్‌లో ఉంచింది. మరోవైపు సూన్ నగరం అల్‌ఫిషర్‌లో అంతర్యుద్ధం పెచ్చుమీరింది. 2019లో ప్రజాస్వామ్యవాదులను అణచివేసి అధికారం చేజిక్కించుకున్న ఆర్ఎస్ఎఫ్, ఎస్ఎఎఫ్ జుంటా కూటమి నాయకులమధ్య 2023 ఏప్రిల్‌లో విభేదాలు రావడవంతో ఈ రెండు అధికార సాయుధ గ్రూపులమధ్య అంతర్యుద్ధం ప్రారంభం కావడంతో సూడాన్ దేశం కకావికలమైపోయింది. జుంటా ప్రత్యర్థి సాయుధ గ్రూపులు స్కూళ్ళు, ఆసుపత్రులు, ఇళ్ళపై దాడులు చేసి వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నాయి. ఈ ఉల్లంఘనలు గడచిన నాలుగు సంవత్సరాలుగా 480శాతం మేరకు పెరిగిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ విధంగా 20 ప్రాంతాలు సంఘర్షణాత్మకంగా మారాయనీ, ఈ ప్రాంతాలలో పిల్లల దోపిడీ, పిల్లల హక్కుల ఉల్లంఘనలు దారుణంగా జరుగుతున్నాయనీ, పిల్లలను చంపడం, కిడ్నాప్ చేయడం, లైంగిక దోపిడీ, సైన్యంలో చేర్చుకోవడం వంటి ఘటనలు జరుగుతున్నాయనీ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెర్రెస్ బుధవారం తన నివేదికలో స్పష్టం చేశారు.

## ఛార్జీలు పెంపు ఆవాస్తవం

**ప్రజాపక్షం / హదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్ఆర్‌టిసి) బస్సుల్లో సాధారణ ఛార్జీలు పెరిగాయని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, సాధారణ చార్జీలు యథాతథంగానే ఉన్నాయని సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. జాతీయ రహదారులపై టోల్ చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుందని, ఆ పెంచిన టోల్ చార్జీల మేరకు టికెట్ లోని టోల్ సెస్‌ను సంస్థ సవరించిందని తెలియజేసింది. ఈ సవరించిన టోల్ సెస్ ఈ నెల 3వ తేదీ నుంచే అమల్లోకి వచ్చిందని, టోల్ ప్లాజాలు ఉన్న రూట్లలోనే టోల్ సెస్‌ను యాజమాన్యం సవరించిందని, సాధారణ రూట్లలో టికెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేసింది. వాస్తవాలు తెలుసుకోకుండా టిజిఎస్ఆర్‌టిసి సాధారణ బస్ ఛార్జీలను పెంచిందని ఉద్దేశ్యపూర్వకంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం మంచిదికాదని సంస్థ పేర్కొంది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై పోలీస్ శాఖ సహకారంతో చట్ట ప్రకారం టిజిఎస్ఆర్‌టిసి చర్యలు తీసుకుంటుందని సంస్థ యాజమాన్యం తెలియజేసింది.

## సర్కార్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

మార్గదర్శకాలుండాలని ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత గడువు ఆగస్టు 15లోగా పంట రుణాలు మాఫీ చేయటాన్ని ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యాంశంగా చేపట్టారు. పంట పండించే ప్రతి పేద రైతుకు లబ్ధి చేకూరేలా ఈ పథకం అమలు చేసి తీరాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుకే రైతు రుణమాఫీ పథకం అమలు దిశగా ప్రభుత్వం వేగంగా కార్యాచరణ మొదలు పెట్టిందని ప్రభుత్వవర్గాలు తెలియజేశాయి.

## అత్యంత ప్రాధాన్యం (మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తామన్నారు. అప్పటి యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకు వచ్చిన విద్యాహక్కు చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.

**విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి : మంత్రి తుమ్మల**

విద్యా, వైద్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. విద్యపై ఎంత ఖర్చు పెట్టేందుకైనా ప్రభుత్వం వెనకాడదని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన చేస్తుందన్నారు. రూ. 2వేల కోట్ల నిధులతో పాఠశాలలకు వసతుల కల్పన చేసి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామన్నారు. పేద పిల్లలే అగ్రస్థానంలో ఉండేలా విద్యాశాఖకు సంబంధించి ఎక్కడ లోటు లేకుండా చేస్తామన్నారు. మెగా డియస్సీ ద్వారా సుమారు 10వేల పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలల్లో ఆధునీక విద్య, ఆధునీక వైద్యం అందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తుమ్మల తెలిపారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం నాడే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించడం చాలా హర్షించదగిన పరిణామమన్నారు. విద్యార్థుల యూనిఫాం మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారు చేయించామన్నారు. కటింగ్, కాజా, బటన్ మిషన్ల పట్ల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు కలెక్టర్ తెలిపారు. యూనిఫాం మంచి నాణ్యతతో ఉన్నాయని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్స్‌సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళకళలాడిన పాఠశాలు

ప్రభుత్వ బడులలో ఉచితంగా యూనిఫాములు, పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి.ప్రభుత్వ,ప్రైవేటు,రెసి డెన్షియల్ అన్ని రకాల విద్యాసంస్థలూ బుధవారం తెరుచుకున్నాయి.48 రోజుల వేసవి సెలవుల అనంతరం పిల్లలు ఉత్సాహంగా బడికి వెళ్లారు. దీంతో పాఠశాల ప్రాంగణాలు విద్యార్థులతో కలకలలాడింది. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజు నుంచే ఉచితంగా యూనిఫాములు, పాఠ్యపుస్తకాల పంపిణీని ఆరంభించింది.202425 విద్య సంవత్సారానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థలు, టిఆర్ఇఐఎస్, టిఎస్ఎంఎస్, కెజిబివి,యుఆర్ఎస్, టిడబ్ల్యుయ ప్రాథమిక, ఎయిడెడ్ పాఠశాలలో ఒకట తరగతి నుంచి 12వ తరగతి వరకు 21,19,439 మంది విద్యార్థులు ఉండగా, వీరికి రెండు యూనిఫామ్‌ల చొప్పున మొత్తం ప్రభుత్వం ఉచితంగానే పంపిణీ చేయనుంది. ఇందులో మొదటి రోజు 21,19,439 యూనిఫామ్‌లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎంఎల్‌ఎలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్ అబిడ్స్ అలియాలోని ప్రభుత్వ మోడల్ హై స్కూల్‌లో హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు యూనిఫామ్‌లను, పాఠ్య పుస్తకాలు అందజేశారు. విద్యార్థులకు యూనిపాములను కుట్టే బాధ్యతలను ఈసారి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. దీంతో దాదాపు 30 వేల మహిళా సంఘాలకు ఉపాధి లభించిందని విద్యా శాఖ తెలిపింది. ఈ నెలాఖరులోగా రెండో జత యూనిఫామ్ కూడా పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నది. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఈసారి ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించింది. ప్రైవేటు పాఠశాలల మోజు నుంచి బయటపడేలా పిల్లల తల్లిదండ్రులలో మార్పును తీసుకొచ్చేలా ప్రయత్నిస్తోంది.

**21,19,439 విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ**

ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువున్న 21,19,439 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈసారి రెండు జతల దుస్తులకు అవసరమైన బట్ట తదితర వాటిని సరఫరా చేయాలని విద్యా శాఖ ఇది వరకే టెస్కోకు ప్రతిపాదనలుపంపగా, ఒక జతకు సరిపడే క్లాత్‌ను కూడా సరఫరా చేసింది. అలాగే 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థుల కోసం 1,11,97,976 నోట్‌బుక్స్‌ను సరఫరా చేయాలని ప్రతిపాదించగా, ఇందులో తొలి రోజు 11,65,995 విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీకి అందుబాటులో ఉంచారు. అలాగే 25,80,291 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. మొత్తం 1,50,17,812 పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తారు. అలాగే ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్‌ను కూడా ప్రభుత్వం పంపిణీ చేశారు.

## 'టెట్'లో పెరిగిన ఉత్తీర్ణత

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు హాజరవ్వగా, 57,725 మంది ఉత్తీర్ణులయ్యారు. పేపర్2లో 1,50,491 మంది హాజరవ్వగా 51,443 అభ్యర్థులు అర్హత సాధించారు. టెట్ అర్హత కాలపరిమితి జీవితకాలం ఉంటుంది. పేపర్1లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుంచి అయిదు తరగతులకు బోధించే ఎస్జీటీ పోస్టులకు, పేపర్2కు అర్హత సాధించిన అభ్యర్థులు ఆరు నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. మరోవైపు టెట్ దరఖాస్తుల సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా పరీక్ష అర్జీ ఫీజు తగ్గింపుపై నిర్ణయాన్ని ఎన్నికల కమిషన్ అంగీకరించలేదు. పేపర్ 1లో ఏడు సెషన్‌లో తెలుగు,హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ, బెంగాలీ 8 భాషలలో పరీక్షను నిర్వహించారు. పేపర్ 2లో తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళంతో పాటు సంస్కృతంలో గణితం, విజ్ఞాన శాస్రతం, లేదా సాంఘీక శాఖ విషయ నిపుణతలో నిర్వహించారు. పేపర్2లో గణితం, విజ్ఞాన శాస్త్రంలో 79,138 మంది హాజరవ్వగా, 29,601 మంది ఉత్తీర్ణులయ్యారు. సాంఘీక శాస్త్రంలో 71,353 మంది హాజరవ్వగా 21,842 మంది హాజరయ్యారు. https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టారు.

**వారికి వచ్చేసారి 'టెట్' ఫ్రీ**

అర్జీదారులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెట్2024లో అర్హత సాధించని అభ్యర్థులకు వచ్చే టెట్‌లో ఉచితంగా దరఖాస్తు తీసుకునేలా వెలుసుబాటు కల్పించగా, ప్రస్తుతం అర్హత సాధించిన అభ్యర్థులు ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. డిఎస్సి ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత టెట్ ఫలితాల్లో ఉత్తీర్ణులైన వారికి డిఎస్సి రాసే అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో డిఎస్సి దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించారు. ఇప్పటికే డిఎస్సికి దాదాపు 2.35 లక్షల మంది అర్జీ చేసుకున్నారు. డిఎస్సి పరీక్షలు జులై 17 నుంచి 31 వరకు జరగనున్నాయి.

## ప్రజాస్వామ్యం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ బిజెపి నిరంకుశ పాలనలో మహిళలు భయంకరమైన ముప్పు ఎదుర్కొంటున్నారని, వారి జీవితాలు, స్వేచ్ఛ, జీవనోపాధి దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఉపాధి పొందుతున్న గ్రామీణ మహిళలకు ఎంఎన్ఆర్ఇజిఎ నిధులు కుదించిందని, దేశంలో 50 లక్షల మంది స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించకుండా మోదీ ప్రభుత్వం మోసం చేసిందని అయన దుయ్యబట్టారు. మహిళా రాజకీయ సాధికారత కోసం పార్లమెంట్‌లో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా బిజెపి బుట్టదాఖలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ధోరణి, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ సూత్రాలపై దాడులు, మహిళలు తమ పోరాటాల ద్వారా సంవత్సరాలుగా సాధించిన విజయాలను ధ్వంసం చేశాయన్నారు. పూర్తి మెజారిటీ లేకుండా అడ్డదారిన మళ్ళీ మోదీ అధికారంలోకి వచ్చారని, మోదీ నిరంకుశ పాలనను పారద్రోలేందుకు అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకమై బలమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. మహిళల పురోగతికి ప్రత్యామ్నాయ దృష్టితో లౌకిక, ప్రగతిశీల భారతదేశాన్ని కాపాడే పోరాటాలు ప్రజాస్వామ్య మహిళా సంఘాలు రాజీపడకుండా నిర్మించాలని కూనంనేని సాంబశివ రావు కోరారు. డాక్టర్ రజిని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ విధానాల ప్రభావం దేశవ్యాప్తంగా మహిళల పరిస్థితిని మరింత దిగజార్చిందని, ఆకలి, పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, కుల, మతత్వదాడులు మహిళలను మరింత కుంగదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందుత్వ రాజకీయాలు మహిళలపై హింస దారుణంగా పెరగడానికి దారితీశాయని, బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మహిళలపై నేరాల రేటు జాబితా అగ్రస్థానంలో ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. మహిళలపై హింస, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం సమస్యలపై పోరాటాలు తీవ్రతరం చేస్తూ గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ కోసం ఉద్యమించాలని డాక్టర్ రజిని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు సీనియర్ నాయకురాలు పశ్యపద్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఛాయాదేవి, సహాయ కార్యదర్శి ముదుపు నళినిరెడ్డి, ఎండి.ఫైమీద, కోశాధికారి జె.లక్ష్మి, నాయకురాళ్లు పోటు కళావతి, మున్నా లక్ష్మి కుమారి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్లకార్డులతో ఎఐఎస్ఎఫ్ నిరసన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై సిబిఐ చేత విచారణ జరిపిన తర్వాతనే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని గురువారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్, 'హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద ప్లకార్డులతో 'నిరసన' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపించాలన్నారు. మే 5న పరీక్షను నిర్వహించగా దేశవ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారన్నారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు గాను 720 మార్కులు రావడం మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన అనుమానాలకు మరింత బలం చేకూరిందన్నారు. వాస్తవానికి పరీక్షల ఫలితాలు జూన్ 14న విడుదల చేయాలని,కానీ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల కంటే ఒక్క రోజు ముందే జూన్ 3న విడుదల చేయడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో ఎన్‌టిఏ డైరెక్టర్ జనరల్ శుభోధ్ కుమార్ సమాధానం చెప్పాలన్నారు. .ఇప్పటికే విద్యార్థులు వివిధ రాష్ట్రాల హైకోర్టులో పిటిషన్లు వేయడం జరిగిందని, కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభ గల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ చేతవిచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటిక్యాల రామకృష్ణ, గ్యార క్రాంతి, రాష్ట్ర నాయకులు చైతన్య, శివ, అన్వర్,వంశీ, వెంకట్, సన్నీ ,జోసెఫ్,మధు, బన్నీ, సాయి, హరీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన చంద్రబాబు టీం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి వివిధ దేశాల తరపున కాన్సల్ ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో ఎడ్గర్ పాంగ్ (సింగపూర్ కాన్సల్ జనరల్, చెన్నై),సిలాయ్ జకీ (ఆస్ట్రేలియా కాన్సల్ జనరల్), చాంగ్ న్యూన్ కిమ్ (రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సల్ జనరల్, చెన్నై), టకాహాషి మునియో (జపాన్ కాన్సల్ జనరల్, చెన్నై) గారెత్ విన్ ఒవెన్ (బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్, హైదరాబాద్), థియరీ బెర్తలాట్ (ఫ్రాన్స్ కాన్సల్ జనరల్, బెంగళూరు), మహ్మద్ అరిఫుర్ రెహమాన్ (బంగ్లాదేశ్ డిప్యూటీ కాన్సల్ జనరల్, చెన్నై), ఇవోట్ డెవిత్ (నెదర్లాండ్స్ కాన్సల్ జనరల్, ముంబయి), జెన్నిఫర్ అడ్రియానా లార్సన్ (యూఎస్ కాన్సల్ జనరల్, హైదరాబాద్), మహదీ షారోఖీ (కాన్సల్ జనరల్ ఆఫ్ ఇరాన్, హైదరాబాద్), సెంథిల్ తొండమాన్ (గవర్నర్, ఈస్టర్న్ ప్రావిన్స్, శ్రీలంక) తదితరులున్నారు.

**మెగా బ్రదర్స్‌తో మోదీ సందడి**

ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిశాక వేదికపై కాసేపు సందడి వాతావరణం నెలకొంది. తన దగ్గరకు వచ్చిన పవన్‌ను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. కాస్త దూరంలో ఉన్న ఆయన సోదరుడు చిరంజీవితో ఫొటో దిగాలని కోరగా, మోదీ ఆయన దగ్గరకు వచ్చి పలుకరించి, ఇద్దరి చేతులు పైకి ఎత్తి అభివాదం చేశారు. ఆ తర్వాత ఇద్దరిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా మాట్లాడారు.

ప్రజాపక్షం
గురువారం, జూన్ 13

# చంద్రబాబునాయుడు 4.0

తెలంగాణ సహోదర రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి సారధి నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 24 మంది సభ్యులతో కూడిన నూతన మంత్రివర్గం బుధవారం మధ్యాహ్నం కదు కోలాహలంగా జరిగిన ప్రమాణస్వీకారోత్సవంలో కొలువుదీరింది. మిత్రపక్షాలు జనసేనకు రెండు, బిజెపికి ఒక మంత్రిపదవి దక్కాయి. 11 మంది తొలిసారి ఎమ్మెల్యేలను మంత్రివర్గంలోకి తీసుకోవటం భవిష్యత్‌కు టీంను నిర్మించే ప్రయత్నంగా ఉంది. ఈ క్రమంలో ఎందరో పాతకాపులను సర్దుబాటుచేయాల్సి ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, ఇంకా నితిన్‌గడ్కరి, జె.పి.నడ్డా తదితర అరడజను మంది కేంద్రమంత్రులు, చిరంజీవి, రజనీకాంత్ వంటి తెలుగు, తమిళ సినీ ఉద్దండులు, ముఖ్యమంత్రులు వేదికనలంకరించిన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభాప్రాంగణంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రిగా నాల్గవ సారి ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు సరికొత్త చరిత్ర నెలకొల్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు, పరిశేష ఆంధ్రప్రదేశ్‌లో రెండవ పర్యాయం ఆయన ముఖ్యమంత్రి పదవి చేబట్టారు. పశ్చిమబెంగాల్‌లో జ్యోతిబసు, ఒడిసాలో నవీన్ పట్నాయక్, మధ్యప్రదేశ్‌లో శివరాజ్‌సింగ్ చౌహాన్ తదుపరి రికార్డు బహుశా బాబుదే కావచ్చు. అయితే ఎన్నిసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నదానికన్నా ఏమి సాధించారు, ప్రజలకు ఏమి మేళ్లు వనగూర్చారన్నది ప్రధానం.

ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో స్టార్ ఎట్రాక్షన్ తెలుగు సినీ కథానాయకుడు, జనసేనపార్టీ అధినేత 'పవర్‌స్టార్' కొణిదెల పవన్‌కళ్యాణ్. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ప్రజావ్యతిరేక, అభివృద్ధి రహిత, దోపిడీ, దౌర్జన్య, అవినీతి' పాలననుండి రాష్ట్రాన్ని రక్షించటమే ధ్యేయంగా టిడిపి, జనసేన, బిజెపి మధ్య వారధి నిర్మించిన స్ఫూర్తిప్రదుడు పవన్. మరోవిధంగా చెప్పాలంటే అతని దార్శనికత వల్లనే ఈ కూటమి 21 ఎంపి సీట్ల విజయం –ఢిల్లీలో నరేంద్రమోదీ మూడవ ప్రభుత్వానికి ప్రాణం పోసింది. అందుకే అతను 'పవన్ కాదు తుపాన్' అని మోదీ ఎన్‌డిఏ పక్షాల సమావేశంలో పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకించి ప్రశంసించారు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా రెండు నియోజకవర్గాల్లో పోటీచేసి రెండు చోట్ల ఓటమిపాలైన ఆయన ఈ పర్యాయం పిఠాపురం నుంచి భారీ మెజారిటీతో గెలుపొందటమే గాక తమ పార్టీ అభ్యర్థులు 21 మందినీ గెలిపించుకున్నారు. మంత్రివర్గంలోనూ లోకేశ్‌తో కలిసి వాడివేడి పెంచుతారని భావించారు.175 స్థానాలు కలిగిన రాష్ట్ర అసెంబ్లీలో తిరుగులేని కూటమికి ఓటర్లు 164 సీట్లను కట్టబెట్టారంటే అందులో సానుకూల ఓటుతో పాటు జగన్‌రెడ్డి దుష్పరిపాలన పట్ల ప్రజల ఏవగింపు ఓటు కూడా గణనీయం. అందువల్లనే కూటమి సమష్టి ఓటు అపూర్వంగా 56 శాతం దాటింది. గత ఎన్నికల్లో వైసిపికి 151 స్థానాలు ఇచ్చిన అదే ఓటర్లు ఈసారి 11 స్థానాలకు దిగకొట్టారంటే అది వారిలో గూడుకట్టుకున్న ఆగ్రహానికి ప్రతిబింబం. సంక్షేమ పథకాలకు లక్షల కోట్లు పంపిణీ చేశామని పాలకులు అనుకుంటే, వారబ్బసొమ్ము ఏమైనా పంచారా అనే స్థాయికి లబ్ధిదారులు ఎదిగారు.

ఈ నేపథ్యంలో చతికలబడ్డ రాష్ట్ర అభివృద్ధిని పునరుద్ధరించి వేగవంతం చేయాలన్నా, జగన్‌రెడ్డి ఉచితాలకు రెట్టింపు ఖర్చయ్యే తమ హామీలు నెరవేర్చి లబ్ధిదారులను సంతృప్తిపరచాలన్నా , వనరుల సమీకరణ కొత్తప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు. సంపద సృష్టించటం తమకే సాధ్యమని, పెట్టుబడులు ఆకర్షించి ఏటా నాలుగులక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగుల కుటుంబాల కళ్లల్లో వెలుగులు నింపుతామనే హామీలు నెరవేర్చటం ఎన్నికల ప్రచారంలో చెప్పినంత సులువుకాదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న మోదీయే చేతులెత్తేశారు.

అమరావతిలో రాజధాని నిర్మాణం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయటం ఈ ప్రభుత్వ తక్షణ బృహత్ కర్తవ్యం. ఇందుకు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నుండి విరివిగా నిధులు రాబట్టుకోవాలి. రాష్ట్ర విభజనానంతరం కాంగ్రెస్, బిజెపి కలిసి హామీయిచ్చిన ప్రత్యేక హోదా సాధించుకోవటానికి మోదీ ప్రభుత్వానికి ఏకపక్ష మెజారిటీలేని ప్రస్తుత సమయం అత్యంత అనుకూలం. అందువల్ల కేంద్రంతో సంపూర్ణ సహకారం ద్వారా రాష్ట్ర ప్రయోజనాల సాధనకై మోదీ ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చే గడుసుతనం కూడా అవసరం. ప్రత్యేక సంజీవని కాదన్న పాత ఆలోచనను చంద్రబాబు విడనాడకపోతే వైసిపికి ఫలవంతమైన క్షేత్రాన్ని అందించిన వారవుతారు. అది ఆంధ్రుల సెంటిమెంట్‌గా తయారైన విషయం విస్మరించరానిది.

# రసాయనాల వాడకం వద్దు!

లేఖలు



దేశంలోనే అత్యధికంగా పెస్టిసైడ్స్‌ను వినియోగిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉండటం పట్ల పర్యావరణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు క్రిమిసంహారకాలను మితిమీరిన స్థాయిలో ఉపయోగిస్తున్నారని వారు చెప్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాగు విస్తీర్ణం ఊహించని స్థాయిలో గణనీయంగా పెరిగినట్టు స్పష్టమౌతోంది. అయితే, ఫార్మర్స్ ఎవరి సలహాలు పాటించకుండా పంట పొలాలకు మందులు కొడుతున్నారు. సహజ సిద్ధంగా లభించే ఎరువులను వినియోగించకుండా రసాయనాల వైపే మొగ్గు చూపుతున్నట్టు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఫలితంగా నేల సారం దెబ్బ తిని, ఉత్పత్తి తగ్గుతోంది. పంట నష్టమూ కొన్ని సార్లు వాటిల్లుతోంది. అయితే, పురుగు మందుల వాడకాన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం అంతగా దృష్టి సారించడం లేదు. నామమాత్రంగానే పట్టించుకున్నట్టు ఆరోపణలున్నాయి. ప్రత్యామ్నాయ పోషకాల వినియోగాన్ని సాగులో ప్రోత్సహించే కార్యక్రమానికి కేంద్రం రూపకల్పన చేసినా అది కర్షకుడికి చేరడం లేదు. వ్యవసాయ ఆఫీసర్లు గ్రామాల వారీగా క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి. కోడి ఎరువు, పశువుల పేడ, వర్మి కంపోస్టు వంటి ఎరువులను భూముల్లో పోసుకోవడం ద్వారా పంట దిగుబడి పెరిగే అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సి ఉంది. తద్వారా రైతన్నకు పర్యావరణానికి మేలు కలుగుతుంది.

**కె.బాపురావు**

# భారత్‌లో కల్పనా చావ్లాలు కావాలే

భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మూడవ సారి రోదసి ప్రయాణం చేయడం స్ఫూర్తిదాయకమైన విషయం. కానీ మన దేశ పౌరసత్వం మాత్రమే కలిగిన మన భారతీయులు రోదసియానం చేసేలా మన ప్రభుత్వాలు ఉన్నత చదువులు చదివిన వారిని, శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలి.హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు బోధించాలి.ముఖ్యంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టు లను కేవలం మార్కుల పరంగా ఐఐటీ, నీట్, అంటూ యాంత్రిక పద్ధతిలో బోధించకుండా విశ్వరహస్యాలపై ఆసక్తి పెరిగేలా, నక్షత్రాలు,గ్రహాలపై అన్వేషణ సామర్థ్యాన్ని పెంచేలా, పరిశోధనలు ప్రయోగాలు చేసేలా శాస్త్రవేత్తల జీవిత కథలతో స్ఫూర్తిని నింపాలి.మన దేశంలో కూడా నేడు అంతరిక్ష ప్రయోగాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ సఫలీకృతం అవుతున్న మహిళా శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థినులు భవిష్యత్‌లో కల్పనా చావ్లా మాదిరిగా అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదగాలి. ఈ శతాబ్దంను స్పేస్ సైన్స్ శాసిస్తుంది.ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్ వంటి సబ్జెక్ట్‌లపై యావత్ ప్రపంచం ఆసక్తి తో చూస్తుంది.ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తోఈ విశ్వం పుట్టుక, మానవ ఉనికికి సంబంధించిన భవిష్యత్ వంటి ప్రశ్నల అన్వేషణలో నేటి యువతరం పెద్ద పెద్ద ఆశయాలతో , దార్శనికత తో విభిన్నంగా ఆలోచించాలి.

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**

# ఇకనైనా ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి



చాడ వెంకటరెడ్డి
సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు

ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో ఎన్‌డిఎ, ఇండియా కూటముల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ప్రజాస్వామ్య మనుగడకే ఈ ఎన్నికలు సవాలుగా నిలిచాయి. 140 కోట్ల జనాభా కలిగి దేశంలో భిన్నత్వములో ఏకత్వం కలిగి ఉన్న నేపథ్యంలో ప్రాంతీయ సెంటిమెంట్లు, మతాలు, కులాలు తెరపైకొచ్చి, ప్రధానంగా డబ్బు, మద్యం పంపిణీ చేసి, పోటాపోటీగా ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఎన్నికల ప్రచారం అట్టుడికి పోయింది.

ముచ్చటగా మూడవసారి 400లకు పైగా ఎంపి. స్థానాలు సాధించే లక్ష్యంగా మోదీ ప్రజలను మాయగారడి చేసే కుయుక్తులకు పాల్పడ్డారు. రామమందిరం నిర్మించామని చెప్పుకున్న బిజెపికి అయోధ్య నగరం ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఓడిపోయింది. మోదీ పాలనలో స్వాలంభనకు బదులుగా స్వాహాకరానికి పెద్దపీట వేయబడింది. కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, గుత్తెదారులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారుల ఆస్తులు అనేక రెట్లు పెరిగాయి. సామాన్య ప్రజల హక్కులు, కార్మికులు, అసంఘటిత కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సైతం రద్దు చేసే కార్మిక వ్యతిరేకిగా ముద్ర వేసుకోబడ్డారు. ఆశించినట్లు కాకుండా 400 స్థానాలకు బదులుగా ఎన్‌డిఎ కూటమికి 291 స్థానాలు మాత్రమే వచ్చాయి. ప్రజలు హెచ్చరిక లాంటి గుణపాఠం చెప్పారు. ఇండియా కూటమికి కూడా 237 స్థానాలు రావడం కాంగ్రెస్‌కు 52 నుండి 99 స్థానాలకు ఎగబాకడంతో కొంతమేరకు ప్రధాన ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ పొందగలిగినా లక్ష్యం నెరవేరలేదు. ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్యపక్షాలపై ఆధారపడి మాత్రమే మోడి పాలన చేయవలసి ఉంటుంది. అంటే మోదీ మార్కుకు బదులుగా ఎన్‌డిఎ ముద్రపడనుంది. మోదీ జాగ్రత్తగా, గతం కంటే భిన్నంగా ఏకపక్షంగా కాకుండా ఆచితూచి అడుగులు వేయవలసి ఉంటుంది. పదేళ్లు పాలించిన ఏకపక్ష, కార్పొరేటు విధానాలను విడనాడ వలసి ఉంటుంది. భాగస్వామ్య పక్షాలకు కత్తిమీద సాములాగే ఉంటుంది. ప్రజలకిచ్చిన హామీలు ప్రాంతీయ ఆలోచనల అమలులో ఆటుపోట్లు ఎదుర్కొవలసి ఉంటుంది. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం నిరంతరం ఇచ్చిన హామీలను అమలుకు పూనుకోవాలి. ప్రతిపక్షం ప్రధానంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోయినప్పుడు నిలదీస్తూ నిరసన గళం వినిపించవలసి ఉంటుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రజల పక్షంగా ఉద్యమించాల్సి ఉంటుంది. ఈ ఎన్నికలు మోదీ ప్రభుత్వ భవిష్యత్‌కు సవాలుగానే నిలిచాయి. రాజ్యాంగం నిర్దేశించిన ప్రజల హక్కుల అమలుకై ఇండియా కూటమి ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సివుంటుంది. ప్రతిక్షణం క్రియాశీలంగానే ఉండాల్సిఉంటుంది.

ఎన్నికలు ప్రజాస్వామ్యంలో కీలకమైనవి ప్రజల భవిష్యత్‌కు దశ

## 2024 పార్లమెంటు ధనికులకే నిలయమా!

నిర్దేశించేవి. ఎన్నికలలో సామాన్యులు అంటే ప్రజాసేవకులు నిలబడే పరిస్థితి లేదు. క్రిమినల్స్, మిలియనీర్లు పోటీ పడుతూ, ఎన్నికలలో నిలబడి సెంటిమెంట్, కులమతాలను బూచిగా చూపి ఎన్నుకోబడుతుండటం దేశ భవిష్యత్‌కు కళంకంగా మారబోతుంది. ఎన్నికలలో సంక్షేమ పథకాల హామీలు అరచేతిలో స్వర్గం చూపిస్తూ రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురిచేసాయి. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలెండర్‌కు రూ. 1200/ ధర నిర్ణయిస్తే కొన్ని రాష్ట్రాలు అందులో తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీ రూ. 700/లకిస్తున్నాయంటే సిలెండర్ రూ. 500/లకు ఇవ్వబడుతుంది. ఇది ఒక ప్రత్యేక ఉదాహరణ. ప్రజలను ప్రభుత్వాలపై ఆధారపడేస్తితికి తెస్తున్నారు. పరాన్నజీవులుగా తయారు చేస్తున్నారు.

## శ్రమకు తగిన ఫలితమేది

కూలీ పనిచేసే వారికి కనీసం కూలి ధరలు పెరుగుదలకు తగినట్లుగా ఇవ్వరు. ప్రజలకు అవసరాలు పెరిగిపోయాయి. వాటిని పాలకులు బలహీనతగా తీసుకొని ఒకచేతిలో జీఎస్టీ, వ్యాట్, ట్యాక్సు, ఇన్‌కంట్యాక్స్ రకరకాల పన్నులు వేస్తూ రెండవ చేతి ద్వారా సంక్షేమ పథకాలనందిస్తున్నామని ప్రగల్భాలు పలకడాన్ని ప్రజలు గుర్తించలేకపోతున్నారు. ప్రజలద్వారా పన్నులు, ప్రజలకే సంక్షేమ పథకాలందించడమంటే ప్రజలను మభ్య పెట్టి మాయచేయడమే. ప్రభుత్వ కార్యాలయాలలో పర్మినెంట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుంటారు. కాని వేతన వ్యత్యాసం పొంతనుండదు. ఇద్దరు ఒకే పని. కాని వేతనాలలో భారీ తేడ. ఇక్కడ కూడా దోపిడి జరుగుతుంది. పేదరికంలో ఉన్న ప్రజలకు శ్రమకు తగ్గ సమాన వేతనాలు, కూలీ ఇస్తే సంక్షేమ పథకాల ఆవశ్యకత ఉత్పన్నమే కాదు.

## రాజకీయ పార్టీల కోలాహలం

కొత్తకొత్త పార్టీలు ప్రజాకర్షణ నినాదాలతో పుట్టుకొస్తున్నాయి. ప్రజాస్వామ్యమంటే ప్రజలే ప్రభువులుగా గుర్తించబడాలి. కాని ప్రజాప్రతినిధులుగా ఎన్నికకగానే ప్రజాప్రతినిధులు ప్రభువులుగా మారుతున్నారు. ప్రజలు అరకొర బ్రతుకులుతో అల్లాడుతున్నారు. ఓట్ల వరకే ప్రజలు ఆ తదుపరి ఉత్సవ విగ్రహాలుగానే గుర్తించబడుతున్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన పాలకులు రాజ్యాంగం ప్రసాదించిన కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్య సౌకర్యలెందుకు అందుబాటులో ఉంచరు. ఏ పని కావాలన్నా ప్రజాప్రతినిధుల దగ్గర మోకరిల్లడమేనా! ఇదే ప్రజాస్వామ్యమా? వ్యవస్థ పని చేయాలి కాని ప్రతి అంశంలో కూడా ఆఖరుకు ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలలో కూడా ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష భాగస్వామ్యం ఉండే పరిస్థితి వస్తే చట్టాలు చట్టబండలుగా మారుతాయి. క్రిమినల్స్ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడమంటే ఎన్నికల విధనాంలోనే లోపం ఉన్నట్లు గుర్తించాలి. అందుకే ఎన్నికల విధానంలోనే సమూలమైన మార్పులు రావాలి. వృత్తి రీత్యా ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలతో లావాదేవీలున్నప్పుడు ప్రభుత్వ ఎం.పి., ఎం.ఎల్.ఎ., ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అయ్యే నిబంధనలలో మార్పు తేవాలి. వ్యక్తుల కంటే వ్యవస్థ ముఖ్యమనే రీతిలో ఎన్నికల నిర్వహణలో నిష్పాక్షికత, ప్రలోభాలు లేకుండా ప్రధానంగా వృత్తి రాజకీయాలలో ఉన్నవారినే గుర్తించి ఎన్నికలలో పోటీకి అర్హతను నిర్ధారించాలి. అప్పుడే అసలు సిసలైన ప్రజాస్వామ్యంగా గుర్తించబడుతుంది.

## రీకాల్ విధానం అవసరం

పాలకులు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకుండా ప్రజల పైన అణచివేతకు పాల్పడుతున్నప్పుడు ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే అధికారం ప్రజలకు ఉండాలి. ఎవరికి ప్రయోజనల కోసం ప్రజాస్వామ్యం, పాలకుల కోసం కాదు ముఖ్యంగా ప్రజల కోసం హక్కుల అమలు కొరకు ప్రజాస్వామ్యం పనిచేయాలి. అవినీతి సర్వాంతర్యామిగా ఎందుకు మారింది. కేంద్రీకృత విధానాల కారణంగానే.అందుకే వికేంద్రీకరణ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించబడాలి. ఎన్నికలప్పుడు డబ్బులెందుకు ఖర్చు పెట్టాలి. తిరిగి వివిధ రూపాలలో అక్రమమార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం ప్రజాస్వామ్య మూల సిద్ధాంతానికి విరుద్ధం.
అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకుంటున్నప్పుడు రాజ్యాంగ ఆదేశిక, ప్రాథమిక సూత్రాలనైన అమలు చేయకపోతే ప్రజాస్వామ్యానికే అర్థమే ఉండదు. రాజకీయ పార్టీలు వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు ప్రాముఖ్యతనిస్తే ప్రజలు కండ్లు తెరచిన నాడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ప్రతిఒక్కరూ ప్రజాస్వామ్య పద్ధతులలో ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాలంటే ఉద్యమాలే శరణ్యం. అప్పుడే భారత దేశ ప్రజాస్వామ్యం మూడుపువ్వులు, ఆరుకాయలుగా విలసిల్లడం ఖాయం. గత పదేళ్ళ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రభుత్వ ఒత్తిడి పెరిగింది. దీంతో ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో పడింది. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమనే సంకేతాన్నిస్తూ భారత ఓటర్లు ఇచ్చిన తీర్పును ఇకనైనా మూడవసారి అధికారంలో వచ్చిన ప్రధాన మంత్రి మోదీ గుర్తెరగాలి. ప్రజాస్వామ్యాన్ని పరిఢవిల్లేలా తన వైఖరిని మార్చుకోవాలి. లేదంటే ఉద్యమాల ద్వారానే అది సాధ్యం.

# ఆరోగ్యంపై ఆచరణాత్మక విధానాలు ఎక్కడ?

ప్రకృతి విపత్తులు ఒకవైపు... ఎప్పటికప్పుడు పుట్టుకొస్తున్న కొత్తకొత్త వ్యాధులు మరోవైపు మానవాళికి సవాళ్లు విరుతున్నాయి. పర్యావరణ పరిరక్షణతో ప్రకృతి విపత్తులు లేదా సమస్యలను కొంత వరకూ కట్టడి చేయవచ్చు. అదే విధంగా ప్రజారోగ్యాన్నికూడా నియంత్రీకరించవచ్చు. కానీ, అంతకు అవసరమైన చిత్తశుద్ధి మాత్రం ప్రపంచ దేశాల్లో కనిపించడం లేదు. ఆచరణాత్మ విధానాలు అమలు జరగడం లేదు. ఇటీవల 77వ ప్రపంచ ఆరోగ్య సభను ఘనంగా నిర్వహించుకున్నామన్న ఆనందం ఎంతకాలం నిలుస్తుందో చెప్పలేని పరిస్థితి. దేశాలు, ఖండాలు, ప్రాంతాలకు అతీతంగా, ప్రజలకుమెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా ప్రపంచ ఆరోగ్య సభ (డబ్ల్యుహెచ్ఎ) 1948లో ఏర్పడింది. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై చర్చలుజరుపుతున్నది. సమీక్షిస్తున్నది. రుగ్మతలులేని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అవసరమైన తీర్మానాలు చేస్తున్నది. 'ఆరోగ్యం కోసం అందరూ... అందరి కోసం ఆరోగ్యం' అనే నినాదంతో ఈ ఏడాది డబ్ల్యుహెచ్ఎ మే 27 నుంచి జూన్ ఒకటో తేదీవరకు జరిగినసమావేశంలో సభ్యదేశాల నుంచి వచ్చిన సుమారు 300సిఫార్సులను పరిగణలోకి తీసుకున్నారు. 2005నాటి అంతర్జాతీయ ఆరోగ్యనిబంధనలు (ఐహెచ్ఆర్) కింద వాటినిపరిశీలించారు. యావత్ ప్రపంచాన్ని భయపెడుతున్న మహమ్మారి విజృంభణలు, ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులను అంచనా వేయడానికి, పరిష్కరించడానికి అవసరమైన సహాయసహకారాలు అందించాలని నిర్ణయించారు. ఐహెచ్ఆర్ నిర్దేశించిన ప్రాథమిక సామర్థ్యాలను సృష్టించడం, బలోపేతం చేయడం, సంరక్షించడం వంటి కీలక అంశాలను ఈ సభ లోతుగా చర్చించింది. ప్రజారోగ్యానికి వాటిల్లే ముప్పును గురించి చర్చించమేగాక, నిర్వారణకు అనుసరించాల్సిన చర్యలను కూడా ప్రతిపాదించింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోలన్న ఆలోచనను స్వాగతించి తీరాలి. ఈ సభలో తీసుకున్న తీర్మానాలు సక్రమంగా అమలు కావడం లేదన్నది చేదు నిజం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) స్వయంగా పలు సందర్భాల్లో విఫలమవుతున్న నేపథ్యంలో, దాని అనుబంధ సంస్థగా కొనసాగుతున్న డబ్ల్యుహెచ్ఎ మాత్రం ఏం చేయగలుగుతుంది? ఒకవేళ ప్రపంచ దేశాలు చిత్తశుద్ధితో కృషి చేస్తే మాత్రం, ప్రపంచ దేశాల ప్రజలకు మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించగలుగుతాం.

# పేదరికంపై కాకిలెక్కలు?

మన దేశంలో పేదరికంపై వెలువడుతున్న వివిధ నివేదికల్లో కనిపిస్తున్నవి కాకిలెక్కలే తప్ప వాస్తవ పరిస్థితులు కావన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2022–23 ఆర్థిక సంవత్సరానికిగాను, దేశ గృహ వినియోగ వ్యయ సర్వేలో పేదరికం డేటాపై విధానపరమైన మార్పుల ప్రభావం కనిపిస్తున్నదనే వాదన ఉంది. పేదరికానికి దారితీస్తున్న పరిస్థితుల నుంచి గణాంకాల వరకూ అనేక అంశాలను ప్రామాణికంగా తీసుకొని, తీవ్రతను లెక్కించాల్సిన అవసరం ఉంది. కానీ, ఎంత వరకూ ఈ పద్ధతిని అవలంభిస్తున్నారన్నది అనుమానమే. గృహ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సిఇఎస్) ఆధారంగా పేదరికాన్ని కొలవడం సాధ్యమవుతుంది. అయితే, గత యుపిఎ సర్కారు, ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వం కూడా ఈ సర్వేల ఆధారంగా పేదరికం తగ్గుతున్నట్టు ప్రకటించాయి. ఏ ప్రభుత్వమూ పేదరికం రేటు పెరిగిందని అంగీకరించదు. ఈ విషయంలో ఎన్‌డిఎ ముందు వరుసలో ఉంటుంది. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) నుంచి నిరుద్యోగిత వరకూ లెక్కలేనన్ని గణకాలు, గణాంకాలను ప్రకటిస్తున్నదన్న విమర్శలు కొత్తకాదు. ఇటీవల నిర్వహించిన గృహ వినియోగ వ్యయ సర్వేలో కొత్త విధానాన్ని అవలంభించారు. మోడిఫైడ్ మిక్స్‌డ్ రిఫరెన్స్ పీరియడ్ (ఎంఎంఆర్‌పి)ని అమలు చేశారు. హెచ్‌సిఇఎస్ ప్రారంభం నుంచి నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్ఒ) 30 రోజుల రీకాల్ వ్యవధిని ఉపయోగించింది. దీనిని యూనిఫామ్ రిఫరెన్స్ పీరియడ్ (యుఆర్‌పి) అంటారు. అయితే, మెరుగైన డేటా, మరింత ఖచ్చితత్వం కోసం యుఆర్‌పిని ఎంఎంఆర్‌పికి మార్చారు. ఈ విధానంలో మొదటగా వారం రోజులు, అనంతరం 30 రోజులు, ఆ తర్వాత 365 రోజుల వివరాలను లెక్కిస్తుంది. అంతేగాక, గతంలో సర్వే కోసం ఒకే విధమైన ప్రశ్నావళిని ఉపయోగించి, సమాచారాన్ని సేకరించేవారు.



కానీ, 2022–23 సర్వేలో ఆహార పదార్థాలు, వినియోగ వస్తువులు, సేవా వస్తులు, మన్నికైన వస్తువులు అనే మూడు విభిన్నమైన ప్రశ్నావళులను ఉపయోగించడంతో మరింత ఖచ్చితత్వం వచ్చిందని అధికారులు అంటున్నారు. ఇంతకు ముందు ఒకే ప్రాంతం లేదా సమయంలో మాత్రమే డేటాను సేకరించేవారు. ఈసారి బహుళ సందర్భనలను అనుసరిస్తున్నారు. ఒక మనిషి ఎన్ని కేలరీల ఆహారం తీసుకుంటున్నారనే అంశంపై పేదరికాన్ని లెక్కించేవారు. ఈ విధానంలో ప్రామాణికత తగ్గిందన్న విమర్శలు రావడంతో, ప్రొఫెసర్ సురేష్ తెండూల్కర్ కమిటీ కొత్త మార్గదర్శకాలను ప్రతిపాదించింది. దారిద్ర్య రేఖ ప్రమాణాలు, కొనుగోలు శక్తి, ద్రవ్యోల్బణ రేటు వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. తాజా అధ్యయనంలో ఈ ప్రతిపాదనలను అమలు చేశారు. అయితే, ఈ నివేదికలోని అంశాలు వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. యుపిఎ 2004–2011)కాలంలో పేదరికం 37.2 శాతం నుండి 21.9 శాతానికి తగ్గింది. అంటే, సగటు వార్షిక క్షీణత 2.2 శాతం పాయింట్లు. అదే విధంగా ఎన్‌డిఎ(2011–2022) కాలంలో పేదరికం 21.9 శాతం నుండి దాదాపు 6 శాతానికి పడిపోయింది. అంటే, సగటు వార్షిక తగ్గింపు 1.6 శాతం పాయింట్లు. ఈ గణాంకాలను చూస్తే, పేదరికంగా కనీస స్థాయికి పడిపోయిందని స్పష్టమవుతుంది. కానీ, దేశంలో సుమారు 80 కోట్ల మందికి ఉచిత ఆహార పథకాన్ని అమలు చేస్తున్నట్టు మోదీ ప్రభుత్వం పలు సందర్భాల్లో ప్రకటించింది. నిరుద్యోగిత గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది. ఉపాధి దొరకక, ఆదాయం లేక కోట్లాది మంది కొనుగోలు శక్తి క్షీణించింది. ఆకలి సూచీలోనే మన దేశం అధ్వాన్న స్థితిలో ఉంది. ఈ వాస్తవాలు కళ్లకు కనబడుతుంటే, పేదరికం తగ్గిందనే సర్వే నివేదికల్లో నిజం ఎంత? ఈ కాకి లెక్కలు ఎవరికి ఉపయోగకరం?

## అంటార్కిటికాలో బయటపడిన పాత నది

అంటార్కిటికాలో కొన్ని మిలియన్ సంవత్సరాలుగా మంచు కింద నిక్షిప్తమైన ఓ నది బయటపడింది. ఇక్కడ మారుతున్న వాతావరణ పరిస్థితులకు, రాబోయే ప్రమాదాలకు దీనిని సూచికగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. అమెరికాలోని రియో గ్రాండే నది మాదిరిగానే, అంటార్కిటికా ఖండంలో బయపడిన నది కాలువలు 680 మైళ్లకు పైగా విస్తరించి ఉన్నాయి. భూమి పశ్చిమార్ధ గోళంలో ఉంటుంది కాబట్టి, దీనిని పశ్చిమ అంటార్కిటికా లేదా లెస్సర్ అంటార్కిటికా అని అంటారు. తూర్పు, పశ్చిమ అంటార్కిటికాలను ట్రాన్స్ అంటార్కిటిక్ పర్వత శ్రేణులు వేరు చేస్తున్నాయి. ఈ పశ్చిమ అంటార్కిటికా భారీ మంచు పలకలతో కప్పబడి ఉంటుంది. ఇది 34 నుంచి 44 మిలియన్ సంవత్సరాల క్రితం విడిపోయిందని అంచనా వేస్తున్నారు. అంటార్కిటికాలో ఒకప్పుడు తేలికపాటి వాతావరణం ఉండేదని, నీటి ప్రవాహానికి అనువైన పరిస్థితులు ఉండేవని కొత్తగా బయటపడిన పాత నది ఈయోసిస్ స్పష్టం చేస్తున్నది. అంతేగాక, ఖండాంతర నదీ వ్యవస్థ ఉనికిని గుర్తుచేస్తున్నది. ఇప్పటి మాదిరి కాకుండా పశ్చిమ అంటార్కిటికాలోని చాలా ప్రాంతాలు సముద్ర మట్టానికిపైన భారీ తీర మైదానాలుగా ఉండేదన్న వాస్తవాన్ని కూడా రుజువు చేస్తున్నది. ఈ నది చివరి భాగం ఇప్పటికీ నీటితోనే ఉండడం విశేషం.

# బంగారు తల్లులకు 'బాత్ రూములు' కట్టరా?

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరుతో మౌలిక వసతులు చేపట్టడానికి ఇచ్చిన ఉత్తర్వులు GOMs No 5 జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గారు ఈ కమిటీలు పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలను కల్పించటం కోసం పది అంశాలుగా శ్రీకారం చుట్టారని చెప్తున్నాడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎంతో ప్రశంసనీయమైనదని గొప్పలు గుప్పిస్తున్నారు ఇంత వరకు బాగానే వుంది రాష్ట్రంలో జూన్ 12 నుండి బడి గడప తొక్కుతున్నబంగారుతల్లిలకు
బాత్ రూమ్ సౌకర్యాలు కల్పించడానికి ముఖ్యమంత్రి గారికి మనసేందుకు రావడం లేదనివిద్యార్థులుప్రశ్నిస్తున్నారు ?
రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలలు కళాశాలలు హాస్టల్స్ లలో సుమారు 30 లక్షల మంది విద్యార్థినిలు విద్యను అభ్యసించున్నారు వీరిలో ప్రతి ముగ్గురిలో ఒక్కరు మాత్రమే మూత్రశాలల సౌకర్యం ఉన్నదని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి సుమారుగా రాష్ట్రలో (1)ప్రాథమిక పాఠశాలు 25331 (2)మాధ్యమిక పాఠశాలలు 6883)(3) ప్రాథమిక & మాధ్యమిక పాఠశాలలు 123) (4) మాధ్యమిక &హైస్కూల్ 202) (5)మాధ్యమిక& సెకండరీ స్కూల్స్ 9937) (6) ప్రాథమిక మాధ్యమిక &మాధ్యమిక సెకండరీ 817) మొత్తం 43.293 వేల వరకు ఉన్న పాఠశాలలో 35 వేలకు పైగా పాఠశాలలకు మూత్రశాలలు లేవు మూత్రశాలలు ఉన్న విద్యా సంస్థల్లో కూడా ఉపయోగించడానికి పనికిరాకుండా తయారైనవి నీటి సౌకర్యం లేని కారణంగా అనేక విద్యాసంస్థల్లో మూత్రశాలకు తాళాలు పడివున్నాయి మూత్రశాలలు నీటి సౌకర్యం కలిగివున్న విద్యా సంస్థకు స్కావెంజర్ పోస్ట్ లేని కారణంగా తీవ్రమైన దుర్వావసనలు వస్తున్నాయి విద్యాసంస్థలకు హాజరవుతున్న విద్యార్థులు తగినంత మంచినీరు తీసుకోవడం లేదు దీని వలన వారు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు పట్టణ నగర ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్శినీలకు మూత్రశాలులేని కారణంగా చెప్పుకోలేని బాధలకు గురవుతున్నారు గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థినీలు చెట్టు పుట్టలు చాటున చేసుకోవలసిన పరిస్థితి దాకరించింది కొన్ని చోట్ల విద్యార్థినీలు గోనె బస్తాలతో తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మించుకుంటున్నారు సంక్షేమ హాస్టల్స్ లో ఉండి చదువుకుంటున్న విద్యార్థినులకు సైతం తగినన్ని మూత్రశాలు లేవు రాష్ట్రంలో రెండు వేల హాస్టల్స్ ప్రైవేటు భవనంలో నడుస్తున్నాయిఈ భవనాలలో 200 మంది విద్యార్థులకు రెండు బాత్‌రూములు మాత్రమే ఉంటున్నాయి కొన్నిహాస్టల్స్ లోవిద్యార్థినుల పాత చున్నీలతో మూత్రశాలలనునిర్మించుకుంటున్నారు మరికొన్నిచోట్ల కాలకృత్యాలు తీర్చుకొనుట కొరకు కోడి కూతకన్న ముందే లేచి చెరువులు వాగులు చెంతకు చేరుతున్నారు ఇలా ఆరుబయటకు వెళుతున్నప్పుడు పదుల సంఖ్యలో విద్యార్థినులు విష సర్పాల కాటుకూ నీటి ప్రవాహంలో పడ మృతి చెందుతున్నారు కొన్ని జిల్లాలలో పాఠశాలలకు వస్తున్న మహిళా టీచర్లకు సైతం మూత్రశాలల సౌకర్యం లేక కేవలం మూత్రశాలల కొరకే స్కూల్ పక్కన గల ఇంటిని అద్దెలకు తీసుకుంటున్నారు 77 సంవత్సరాల పాలనలో భావి పౌరులు మరుగుదొడ్లు లేక బహిరంగ ప్రదేశాలలో కాల కృత్యాలు తీర్చుకోవటం స్వాతంత్రం భారతదేశంలో సిగ్గుపడాల్సిన విషయం
పాఠశాలలకు హాజరవుతున్న బాలికల సంఖ్య తక్కువ ఆ కాస్త మంది కూడా చదువు నుండి జారి పోవడనికి మూత్రశాలల సౌకర్యం లేకపోవడం ఒక ప్రధాన కారణం అని అనేక సర్వేలు తెలుపుతున్నాయి అయితే మన పాలకులకు మూత్రశాలలు నిర్మించాలనే స్పృహ కలగడంలేదు
పిడికెడు మంది కోలువుదీరిన మంత్రుల ఎమ్మెల్యే వారు ఉండే భవనంలో ముత్రశాలలకు లక్షల వరకు ఖర్చు పెట్టారు కోట్ల నిధులు వెచ్చించి మూత్రశాలలు నిర్మించినట్లు ఈ మధ్య మీడియాలో ప్రసారమైంది కొంతమంది కోసం ప్రజాధనాన్ని మంచినీళ్లులాగా ఖర్చు చేసే పెద్దలు. లక్షలాది మంది పేదింటి బిడ్డలకు మూత్రశాలలు నిర్మించటానికి మనసు ఒప్పడం లేదు విద్యాసంస్థలలో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేకపోతే కోర్టు తీవ్రంగా మందలిస్తూ ఆరు నెలలలోఅన్నివిద్యాసంస్థ లకుమూత్రశాలలూమంచినీటి సౌకర్యం కల్పించాలని మళ్లీ ఆదేశించింది అయినా ప్రభుత్వం కాళ్లు కదపలేదు ఆడపిల్లగా పుట్టీనందుకా మాకు ఇంత 'ఘోష? అంటా విద్యార్థినీలు నిలదీస్తూన్నా స్పందించే నాధుడే లేదు మన పక్కనే గల తమిళనాడు పంజాబు ఉత్తరప్రదేశ్ హర్యానా తదితర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించడంలో బాగా వెనకబడిపోయిందని జాతీయ సర్వేలు తెలుపుతున్నారు
విద్యహక్కు చట్టం వస్తే మన విద్యా సంస్థలకు సకల సౌకర్యాలు వస్తాయని ప్రభుత్వాలు చెప్పాయి ఈ చట్టం అమల్లోకి వచ్చి 14 సంవత్సరాలు పూర్తయ్యింది
అయినా పాఠశాలల్లో ఈ మౌలికమైన మార్పులు జరగలేదు మూత్రశాలల సౌకర్యంమెరుగుపడలేదు పాలకులకి ఓట్లు రాల్చే పథకాల పైన ఉన్న ప్రేమ బాలికలవిద్యాభవిష్యత్తుపై లేకపోవడం దుర దృష్టకరం మన మూత్రశాలలో చీట్టి తల్లులకు చింతలు తీర్చేవారు లేకపోవడం ఘోరం మూత్రశాలల సమస్యలు పరిష్కారం కోసం బంగారు తల్లులందరూ భద్రకాళులు కావాలి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పై ఒత్తిడి తెచ్చి కనీస సౌకర్యాలకై పోరాడాలి..!

**శోభా రమేష్**
8978656327

## ఆరంతస్తుల భవనానికి షోకాజ్ నోటీసు జారీ

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ శివారు పద్మనగర్‌లో అనుమతి లేని ఆరంత స్తుల పేరున్న పాఠశాల భవనానికి షోకాజు నోటీసు జారీ చేశారు. ఈ నెల 11న "ఆరంత స్తులకు అనుమతి ఏదీ?" అనే శీర్షికన ప్రజాప క్షంలో ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. నగరపాలక సంస్థలో టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యాన్ని అద్దం పట్టేలా యేడాదిగా చర్యలకు వెనుకడుగు వేసిన విధానంపై కథనం ప్రచు రితమైంది. 999 చదరపు అడుగుల గృహ నిర్మాణానికి అనుమతులు పొందగా సుమారు లక్ష చదరపు అడుగుల ఆరంతస్తుల భవన సము దాయం నిర్మించి పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నారు. అట్టి భవన సముదాయానికి యేడాదికి లక్షల్లో పన్ను చెల్లించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కేవలం సంవత్సరానికి రూ.33312 పన్ను చెల్లిస్తున్నారు. ప్రభు త్వానికి లక్షల్లో ఆదాయానికి గండి కొడుతున్నారు. అట్టి ఆరంతస్తుల భవ నానికి సరైన అనుమతులు లేవని సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగు లోకి వచ్చి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధి కారులు బేఖాతరు చేస్తూ వచ్చారు. యేడాదిలో ఓసారి హియరింగ్‌కు హాజరు కానప్పటికీ చర్యలు తీసుకోలేదు. మరోసారి తాజాగా సంబంధిత భవన యజమానికి నోటీసులు జారీ చేశారు. వారంలోగా వివరణ ఇవ్వా లని ఆదేశించారు. అయితే నగరపాలక సంస్థ కమిషన్ ద్వారా అట్టి భవ నాన్ని సీజ్ చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమ యంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూల కంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యవ సాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్ని కల సమయంలో పించన్ల పెంపుదలతోపాటు మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడంలో విఫలమైందన్నారు. వ్యవసాయ కార్మికులకు, ఉపాధి కూలీలకు దినసరి వేతనం రూ.600 ఇవ్వాలని, ఉపాధిహామి కూలీలపై వేదింపులు అపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న మిర్యాలగూడలో నిర్వహించే కౌసయ్ కార్మిక సంఘం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి వ్యవ సాయ కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, నాయకులు బొడ్డు బాల సైదులు, సుకన్య, బొంగరాల వెంకన్న, రెమిడాల భిక్షం, హను మంతు, సర్వయ్య, కన్నెకంటి సీతారాములు, పూలమ్మ, వెంకటచారి తది తరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై లైంగిక దాడి

**ప్రజాపక్షం/చందంపేట:** వృద్ధురాలిపై లైంగిక దాడి జరిగిన ఘటన మండల పరిధిలోని చిత్రియాల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కేతపల్లి బాలమ్మ(80) సో మవారం తన ఇంటి నుండి కిరాణా షాపుకు వెళుతున్న తరుణంలో బాల మ్మ బంధువు అయిన చాట్ల బలరాం(47) గుడుంబా తాగి బాలమ్మకు కూడా గుడుంబా తాగించి ఆమెపై లైంగిక దాడి చేయడమే కాకుండా ఆమెను కొరికి గాయపరచగా స్పృహకోల్పోయిన బాలమ్మను మంగళవారం చుట్టుపక్కల వారు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంగళ వారం రాత్రి పోలీసులు బాలమ్మ దగ్గరకు వచ్చి చూసే సరికి తీవ్ర రక్త స్రావం కావడంతో బాలమ్మను 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం చందంపేట ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం వైద్యాధికారుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం ఆమెను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన చాట్ల బలరాంను కస్టడిలోకి తీసుకొని అత్యాచారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విషయం తెలిసుకున్న గ్రామస్థులు మహిళలు పెద్ద ఎత్తున బుధ వారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వృద్ధురాలిపై ఆత్యచారం చేసిన చాట్ల బలరాంను ఉరితీయాని ధర్నా నిర్వహించారు. విషయం తెలు సుకున్న ఎంఎల్‌ఏ బాలునాయక్ నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీ సులకు సూచించారు. బాలమ్మ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక

అదనపు కలెక్టర్ ప్రియాంక



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ :** 2024–2025 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ సి.హె చ్ ప్రియాంక తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ 3,5,8 తరగతులకు గాను జిల్లాకు 31 సీట్స్ కేటాయించిందని జిల్లాలో 3వ తరగతికి సంబం ధించి 110 దరఖాస్తులు, 5వ తరగతికి 126 దరఖాస్తులు,8వ తరగతికి 9 4 దరఖాస్తులు మొత్తం 330 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తు చేసు కున్న విద్యార్థిని, విద్యార్థుల కుటుంబ సమక్షంలో జిల్లా కలెక్టరేట్ సమావే శ మందిరంలో లాటరీ పద్ధతి ద్వారా 3వ తరగతిలో 16 మంది, 5వ తర గతిలో 8 మంది, 8వ తరగతిలో 7 మంది మొత్తం 31 మందిని ఎంపిక చే యడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధి కారి కె.శంకర్, సూపరిండెంట్ శ్రవణ్‌కుమార్, డిఈవో కార్యాలయ సూప రిండెంట్ పార్థసారధి,గిరిజన నాయకులు, ప్రజాప్రతిధులు హాజరైనారు.

## తాగునీటి సమస్య ఉండొద్దు

ఎమ్మెల్యే బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలా లలోని గ్రామాలలో నీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షించాలని ఎమ్మెల్యే బాలునాయక్ అధికారులకు సూచించారు. బుధ వారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆర్‌డబ్ల్యూఎస్ గెస్ట్ హౌస్‌లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపిపి జాన్ యాదవ్, బిక్కు, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, వెంకటయ్య, వివిధ శాఖల ఎస్‌సి, ఈఈ, డిఈ, ఏఈలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పట్టణంలోని 8వ వార్డు గాంధినగర్‌లో బడిబాట కార్యక్రమాన్ని కౌన్సిలర్ పంగరెక్క స్వామి బుధవారం ప్రారంభిం చారు. పాఠశాలను అందంగా అలంకరించి పిల్లలకు ఉత్సాహంగా ఉండే టట్లు పాఠశాలను తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీచ్ మహల్ల పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, మాజీ ఎంఈఓ రఘు వర్ధన్, సిఆర్‌పిఎఫ్ అధ్యక్షులు వినోద్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీధర్, జిటిఏ సంఘ అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చదువుతోనే అన్నీ సాధ్యం

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ పాటశాలలో బుధవారం ప్రొఫె సర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హను మంతు కె జెండగే ప్రారంభించారు. ఈ సందర్భంగా బడి బాట కార్యక్రమ పోస్టర్, పంప్లేట్‌ని ఆవిష్కరిం చారు. ఆ తర్వాత విద్యార్థులకు అక్షర అభ్యాసన్నీ చే యించారు. అనంతరం పాటశాల ఆవరణలో మొక్కలు నాటరు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ బలకార్మికు లను నిర్మూలించి అందుబాటులో ఉన్న పాఠశాలలో చేర్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలతో నియోజక వర్గంలో ఉ న్న పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు తెలి పారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశా ల ఉండాలని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తా మని తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఈ పోటీ ప్రపంచంలో బాధ్యతాయుతమైన క్రమశిక్షణతో కూడిన పౌరునిగా మీకు అతి దగ్గరగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్చాలని కోరారు. అదే విధంగా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉంటుందని సుశిక్షులైన గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యు యేట్ ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతు లు ఉంటాయ న్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్, గుట్ట ఎంపీపీ శ్రీ శైలం, ఎంఈఓ కృష్ణ, ఎంఎన్ఓ లక్ష్మి , పాఠశా ల ప్రధానోపాధ్యాయులు శ్యాం సుందరి, ము న్సిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవి, వెంకటేష్, కమిషనర్ లావణ్య, మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సత్య, ఆంజనేయ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలన**

ఆలేరు పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్ర భుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మా ట్లాడుతూ డ్రైనేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వెంటనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు. నిలిచిపోయిన నీటి కాలువల ద్వారా మీరు బయట కు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని డబుల్ బెడ్ రూమ్ వద్ద నివసిస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరించాలని, అక్కడి మున్సిపల్ కమిషనర్ లావణ్యకు ఎమ్మార్వో శ్రీని వాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవి వెంక టేష్, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, సమంత రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు ఉప్పలయ్య, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, చిలుకు కిష్టయ్య, సైదాపురం సురేష్, మన్నె సంతోష్, పర్రె రమేష్, అంగడి ఆంజనేయులు, కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీ సులో కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆలేరు పట్టణంతో పాటు గుండాల, యాదగిరిగుట్ట మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య లబ్ధిదారు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈరసారపు యాదగిరి, మండల ఎంపీపీ గంధమల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, కృష్ణమూర్తి జాంగిర్, నాగ రాజు, మురళి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను స్వయం కృషితో సాధించాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** లక్ష్యాలను స్వయం కృషితో సాధించాలని జిల్లా కలెక్టరు హను మంత్ కే.జెండగే విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో పదికి పది (10/10) జిపిఎ సాధించిన ప్రభుత్వ, ప్రయి వేటు పాఠశాలలకు చెందిన 68 మంది విద్యార్దినీ విద్యార్థులకు జిల్లా కలెక్టరు మెమొంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నచ్చిన రంగాలలో అభివృద్ధి చెందాలని, విజయం సాధించడానికి లక్ష్యాలను ఏర్పరచుకో వాలని, స్వయం కృషితో సాధించాలని ఉద్బోధించారు. జిల్లా స్థానిక సంస్థల అద నపు కలెక్టరు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రజల ఆరోగ్యానికి ఒక చిహ్నంగా నిలిచిందని, స్వచ్ఛందంగా నిష్పక్షపాతంగా ఒక జీవితాన్ని ప్రసాదిం చాలనే ఉద్దేశ్యంతో మానవతా వాదాన్ని చాటేలా అనేక కార్యక్రమాలను నిర్వహి స్తున్నదని, అందులో భాగంగా విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పనులు చేపట్టడం ప్రశంసనీయమని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇది స్ఫూర్తివంతమైన కార్యక్రమమని, 31 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పదికి పది సాధించడం హర్షనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ స్టేట్ మెంబర్ ఆర్.మహేందర్‌రెడ్డి, రెడ్డిస్ జిల్లా ఛైర్మన్ జి.లక్ష్మి నర్సింహ్మారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, డైరెక్టర్లు కొడాలి వెంకటేశ్, జంపాల అంజయ్య, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఫలితాలు సాధించడమే ధ్యేయంగా...

కలెక్టర్ దాసరి హరిచందన





**ప్రజాపక్షం/నల్లగొండ :** బడి ఈడు ఉన్న ప్రతి పిల్లవాడు,అమ్మాయి బడిలో ఉండాలన్నదే ప్ర భుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రభుత్వం జయశంక ర్ బడిబాట పేరున పిల్లలందరిని ప్రభుత్వ పా ఠశాలలో నమోదు చేయించుకోవడమే కా కుం డా, వారికీ అన్ని రకాల సౌకర్యాలను క ల్పించ డం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ దా సరి హ రిచందన అన్నారు. ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జిల్లా కేంద్రంలో వి ద్యార్థుకు దుస్తులు, పుస్తకాలను మున్సిపల్ చై ర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వా రా సుమారు 2 లక్షల దుస్తులను కుట్టించి వి ద్యార్థులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు దుస్తులను, పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగ తిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించ డమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంఈఓ అరుం ధతి, స్థానిక కౌన్సిలర్ రైసా వసూమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని వసతుల కల్పన : వెంకట్రావ్**

**మునగాలః** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్ర భుత్వ పాఠశాలలో విద్య ఉండే విధంగా ప్ర భుత్వం అన్ని వసతులు కల్పించిందని జిల్లా క లెక్టర్ ఎస్.వెంకట్రావ్ పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లాలోని మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబా టలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత పుస్తకా లు, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాణ్య మైన విద్య బోధన అందించేందు కు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో అభివృద్ధి పనులు చే పట్టడం జరి గిందని కలెక్టర్ తెలిపారు. ప్ర భుత్వం మంచి ఆశయంతో విద్యార్థిని,విద్యార్థు లు ఏకరూప దుస్తులు అందిస్తున్నారని, స్వ యం సహాయక సంఘాల ద్వారా ఏకరూప దు స్తులు తయారు చేయడం జరిగిందని కలెక్టర్ తె లిపారు. కార్య క్రమంలో డిప్యూటి సీఈవో, మండల ప్రత్యేక అధికారిణి శిరీష, ఎంపిపి బిం దురెడ్డి,జడ్పి టిసి జ్యోతి, ఎంఈవో సలీం,పాఠశాల హెచ్‌ఎం సీతారామరాజు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సాయిఈశ్వరీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హామీలు మరచి గత ప్రభుత్వంపై నిందలా

ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేటః** ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెల లైన హామీలు అమలుమరచి గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన మీడియా సమా వేశంలో ఆయన విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణపై స్పందించి మాట్లాడారు. ప్రభుత్వం చేతగానిత నాన్ని కప్పి పుచ్చుకుంటూ కమీషన్ల ఏర్పాటు పేరుతో డ్రామాలు చేస్తుందన్నారు. విచారణ కమిషన్లు వాటి పని అవి చేసుకుంటాయి ప్రభుత్వం ఎందుకు లీకులు ఇస్తుంది. ఎన్ని కల కోడ్ ముగిసాక హామీల అమలుపై ప్రజలు నిలదీస్తారని కమీషన్ల విచారణ పేరుతో మీడియాకు లీకుల డ్రామాలు, కాంగ్రెస్ పనలేని ఆరోపణలన్ని వరుసగా తేలిపోతున్నాయ న్నారు. కాళేశ్వరంలో నీళ్లు నిలిపి సాగునీరు అందించకుండా తప్పు చేస్తున్నారని, నాలుగు నెలలుగా సమయం వృథా చేసి ఇప్పుడు హడావుడి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వలో పా లంటూ ఆరోపణలను రాజకీయాల కోసం వాడుకుంటున్నా రని ప్రజలు గమనిస్తున్నారన్నారు.నీళ్లు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు మంచినీళ్ల కోసం రోడ్డులు ఎక్కే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ప్రభుత్వ చేత గాని తననాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోంద న్నారు.ఎన్ని కమీషన్లు వేసి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.కమీషన్ల విచారణ కంటే మీడియా లీకులు ఎక్కువ అయ్యాయి అన్నారు. కమీషన్ల విచారణ పేరుతో రైతు రుణ మాఫీపై దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు.

## సూర్యాపేట అతలాకుతలం

ఓ పక్క ఈదురుగాలులు...
మరో పక్క భారీ వర్షం

**ప్రజాపక్షం/సూర్యాపేటః** జిల్లా కేంద్రం ఒక్కసా రిగా అతలాకుతలం అయింది. బుధవారం సా యంత్రం ఐదు గంటలకు ఓ పక్క ఈదురుగాలు లు, మరో పక్క భారీ వర్షంతో తడిసి ముద్దయిం ది. రహదారుల వెంట ఉన్న చెట్లు నేలకొరగగా ఇంటిపై కప్పులు లేచిపోయాయి. స్తంభాలు నేల కొరగడంతో విద్యుత్ అధికారులు సరఫరాలను నిలిపివేశారు. జిల్లా కేంద్రంలో ఈదురు గాలుల తో కూడిన వర్షం బీభత్సవాన్ని సృష్టించింది. దీం తో పట్టణ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈదురుగాలులకు పట్టణంలోని ప్రధాన వీధుల్లో జమ్మిగడ్డ, 60 ఫీట్ల రోడ్డు, చర్చి కాంపౌండ్ ప్రాం తాల్లో చెట్లు కూలిపోయాయి. ఖమ్మం క్రాస్‌రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న హైమాక్స్ లై ట్ స్తంభం ఈదురుగాలులకు విరిగిపోయింది. స్తంభం రోడ్డు మీద కాకుండా డివైడర్ మీద పడ టంతో పెనుప్రమాదం తప్పింది. 60 ఫీట్ల రోడ్డులో బిఎన్‌రెడ్డి విగ్రహం సమీపంలో ఓ భవనం మెట్ల పై కప్పుకు వేసిన రేకులు గాలికి లేచి పక్కన ఉన్న ఇండ్లపై పడటంతో ఒక్కసారిగా ఆ ప్రాంతవాసు లు భయాందోళనకు గురయ్యారు. కొత్త బస్టాండు ఎదురుగా ఉన్న మురుగు కాల్వలు నిండి వర్షపు నీరు రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులు, పాదా చారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గాలి దుమా రంతో విద్యుత్ స్తంభాలు పెద్ద ఎత్తున నేలకొరగ డంతో అధికారులు సరఫరాను నిలిపివేసి మరమ్మ త్తులు చేసే పనిలో నిమగ్నమైయ్యారు. దీంతో సూ ర్యాపేట జిల్లా కేంద్రం రాత్రి పొద్దుపోయేంతవర కు అంధకారంలో ఉంది. భారీ వర్షంతో మురుగు కాల్వలు, నాళాలు నిండుకుని రోడ్డుపైకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించండి

ప్రభుత్వ విప్ అడ్లూరి,
కలెక్టర్ యాస్మిన్ బాష



**ప్రజాపక్షం/పెగడపల్లి :** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశా లలోనే చదివించాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్, జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాష తల్లిదండ్రులను కోరారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠ శాలలో బుధవారం నిర్వహించిన బడి బాట కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష పాల్గొన్నారు. ఈ సంధ ర్భంగా అడ్లూరి మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులున్నాయని, ప్రభుత్వ పాఠ శాల విధ్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు పుస్త కాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్, స్కాలర్‌షిప్ అవకాశం ఉంటుందన్నారు. జగిత్యాల జిల్లాలో బుధవారం ఒకరోజే 62730 మంది విధ్యార్థులకు ఏకరూప యూనిఫాంలను, 40 వేల పుస్తకాలను, 70 వేల వర్క్‌బుక్స్, 3.82 లక్షల నోట్‌బుక్స్‌ను అందించడం జరిగిందన్నారు. జగిత్యాల కలె క్టర్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో విధ్యార్థులను చేర్పించేందుకు ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి దేవరాజ్, ఆర్డీవో మధుసూధన్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ లక్ష్మి నారా యణ, డీఆర్డీవో, ఎంపిపి గోలి శోభ, జడ్పిటిసి కాసుగంటి రాజేందర్‌రావు, నందగిరి పిఏసిఎస్ చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపివో మహేందర్, ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యా యురాలు లలిత, ఐకెపి ఏపిఎం సమత, జిల్లా అధికా రులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు సహకరించాలి : ఎమ్మెల్యే బత్తుల**



**మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు నోట్, పాఠ్య పుస్తకాలతోపాటు యూనిఫాంలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చ డానికి ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. అనంతరం డిజిటల్ తరగతులను, మరుగుదొ డ్లను, మూత్రశాలలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరిశర్మ, ఎంఈవో బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయులు లావూరి బాలు, వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ నాగ మణి, నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, జొన్నలగడ్డ శ్రీని వాస్‌రెడ్డి, మైబెల్లి తదితరులు ఉన్నారు.

**క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలి : ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్ :** విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులతో పాటు దేశానికి కీర్తి తీసుకురావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురా బాద్‌లోని ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభ కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది గొప్ప నాయకులతో పాటు మంచి వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనంతో పాటు పుస్తకాలు యూనిఫారమ్స్ కూడా అందిస్తుందన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేతిరి వెంకట నర్సింహారెడ్డి, హుజరాబాద్ ఎమ్మార్వో విజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముత్యం రాజు లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన

అడిషనల్ కలెక్టర్ శ్రీ గంగాధర్



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా బోధన చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ శ్రీ గంగాధర్ తెలి పారు. బుధవారం మండలంలోని జమిలాపేట గ్రామంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేం దుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమ న్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యా ర్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేపట్టా లని కోరారు. ఉపాధ్యాయులు విద్యా బోధన చేయడంలో నూతన టెక్నాలజీని ఉపయోగించు కోవాలని కోరారు.అనంతరం పాఠశాల విద్యా ర్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు జత దుస్తులను కూడా అందజేశారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ ఎం.శ్రీధర్, ఎంపీడీవో కే.శ్రీని వాస్ రెడ్డి, ఎంఈఓ ఎం.నాగవర్ధన్ రెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సునీత, మండల నోడల్ అధికారి సురేష్ రెడ్డి, ఏపిఎం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎరుకల విజయలక్ష్మి, పాండురంగం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/డిండి:** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం శాంతి గూడెం గ్రామానికి చెందిన అర్హులైన లబ్దిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్ర మంలో శాంతిగూడెం మాజీ సర్పంచ్ చింతపూడి ఇందిరా భాస్కర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపిపి జాన్‌యాదవ్, జెడ్పిటిసి అరుణసురేష్, ఆర్డివో శ్రీరాములు, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, యూనుస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ప్రజాపక్షం/మునుగోడు :** నారాయణపురం మం డల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ లింగస్వా మిపై ముక్కుమ్మడి దాడి చేసిన నిందితులను శిక్షిం చాలని కోరుతూ బుధవారం మునుగోడు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిందితులను శిక్షించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ మండల అధ్య క్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఫోటో గ్రఫీ వృత్తిలో ఉన్న మమ్మల్ని సెల్ ఫోన్‌లో చిత్రీకరించలేదని మాపై దాడి చేయడం సరైంది కాదని మండిపడ్డా రు. సెల్ఫోన్లో చిత్రీ కరించడం మా పని కాదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు మాద గోని సైదులు, ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న, గౌరవ అధ్యక్షులు పొట్లప ల్లి యాదయ్య, జాజుల లింగస్వామి,ఉపాధ్యక్షుడు నిమ్మల నాగ ర్జున,కోశాధికారి నూకల లింగస్వా మి, రావిరాల కుమారస్వామి, కోణం మురళి, వి జయ్,శ్రీశైలం, రావుల శ్రీను,వసంత్, మల్లికార్జు న్, నరేష్ స్వామి, వినయ్ పాల్గొన్నారు.

## నీట్ లీకేజీపై విచారణకు డిమాండ్




**ప్రజాపక్షం/ నర్సంపేట:** నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారధి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించి నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది. దాదాపు దేశా వ్యాప్తంగా 24లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. ప్రటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు శివమణి, స్టాలిన్, అనిల్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సర్వే వేగవంతం



**ప్రజాపక్షం/గీసుకొండ:** ఇంటింటా చేపడుతున్న నల్లా కనెక్షన్ల సమాచారాన్ని సేకరించి సర్వే పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఊకల్, మరియపురం గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ ఇంటింటా సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో ఇప్పటి వరకు చేపట్టిన సర్వే వివరాలను ఎంపీఓ ఆడెపు ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. 57 మందితో 9180 కుటుంబాలను సర్వే చేస్తున్నట్లు ఎంపీఓ తెలిపారు. నల్లా కనెక్షన్ ఉండి ఆన్‌లైన్‌లో నమోదుకాని వారి వివరాలను కూడా సేకరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పోతన శ్రీధర్, నల్లెపు స్వప్న, సిబ్బంది రత్నాకర్ పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనకాల గల మీ సేవా కేంద్రాన్ని జిల్లా ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు తనిఖీ చేశారు. మీ సేవా కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ దుర్గారావు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్, సర్టిఫికేట్ల జారీ తదితర వసూళ్లలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత క్యూర్ కోడ్ పద్ధతి ద్వారా క్యాష్‌లస అన్లైన్ లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పథకం అన్ని ప్రైయివేట్, ప్రభుత్వ సేవాకేంద్రాలుఅమలు చేయాలని బావిస్తోందన్నారు.

## ఇంటింటి సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులను కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక్షంగా సర్వే అధికారులతో కలిసి ఒక కుటుంబాన్ని స్వయంగా సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే టీములు ప్రతీ ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ కనెక్షన్ ఇంటి యజమాని పేరు,కుటుంబ వివరాలు,ఆధార్ నెంబర్, కులం,ఇంటిలో నివసిస్తున్నా వారి జనాభా,నల్లా ఏ విధంగా వస్తున్నాది,ఇంటి యజమాని ఫోటో,నల్ల వలన ఏమైనా సమస్యలు ఉన్నా యా, అంశాలను సేకరించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి శైలజ,ఎంపిడివో పనస అనిత,ఎంపివో సురేష్,కార్యదర్శి అడగాని సాంబ శివ రావు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ప్రజావాణి ధరఖాస్తుల పరిశీలన వేగంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఆర్‌డిఓలు తహసీల్దార్లతో మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ దరఖాస్తుల పరిశీలన పై రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ధరణి లోని ఒక్కొక్క మాడ్యుల్స్‌లలో ఉన్నా డాటా ఎంట్రీ రోజువారీ టార్గెట్ ప్రకారము పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తులను అందుబాటులో ఉన్న రికార్డుల ద్వారా పరిశీలించి పూర్తి చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## వరద ప్రమాద నివారణపై అవగాహన



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోంగుపేట మండలంలోని వరద ముంపు ప్రభావిత గ్రామాలను పస్రా ఎస్ఐ కమలాకర్ బుధవారం సందర్శించి వరదల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించిన. గోవిందరావుపేట మండలంలోని ముంపు ప్రాంతమైన ప్రాజెక్టునగర్ గ్రామాన్ని పస్రా ఎస్ఐ తన సిబ్బందితో కలిసి రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గతంలో వరద ముంపుకు గురైన ప్రాజెక్టునగర్ గ్రామాన్ని సందర్శించారు. గత అనుభవాల దృష్టిలో పెట్టుకొని గ్రామంలో వరద తాకిడి పెరిగితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామస్తులకు సూచనలు చేశారు. ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వరద ముంపుకు గురి కావడానికి అవకాశం ఉన్న ప్రాంతాల వారు వర్ష తీవ్రత బట్టి వరద తాకిడిని అంచనా వేస్తూ ఉదృతి పెరిగితే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాల్సి ఉంటుందని చెప్పారు.

## ప్రభుత్వ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండలం గణపురం కాలనీలో ప్రభుత్వ పథకాలపై కాఫెడ్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో 55 మంది డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ఐకెపి సిసి మల్లాచారి మాట్లాడుతూ పథకాలు వినియోగించుకోవాలని మహిళా సంఘాలకువివరించారు.వాజేడు, వెంకటాపురం మండలాల కోఆర్డినేటర్లు జి కామేష్, హనుమంతు, రమాదేవి, స్వరూప, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

### రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, విద్యతోనే భవిష్యత్తు ముడిపడి ఉందని రాయికోడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం చదువుల తల్లి సరస్వతి దేవి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దామోదర్ రాజ నర్సింహ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ం విద్య వైద్యా రంగాలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రైవేట్ పాఠశాలక దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యను అందించడంతో పాటు పుస్తకాలు అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. విద్యార్థులకు పుస్తకాలను అందించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు అప్పగించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 29 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు,అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులు దాదాపు 756 పాఠశాలలో పూర్తి చేయడం జరిగిందన్నారు. పిల్లలను పనులకు పంపకుండా బడికి పంపించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా పరిషత్ చైర్మేన్ మంజుశ్రీ, జయపాల్ రెడ్డి జడ్పీటీసీ మల్లిఖార్జున్ పాటిల్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, అదికారులు పాల్గొన్నారు.

### విద్యారంగ పురోభివృద్ధికి కృషి



**ఖిలా వరంగల్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ పురోభివృద్ధికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాలో భాగంగా బుధవారం ఖిలా వరంగల్‌లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లను, ఏక రూప దుస్తులను పంపిణీ కార్యక్రమంలో మంత్రి సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని నగర మేయర్ గుండు సుధారాణి, ఎంఎల్‌సి అలుబెల్లి నర్సిరెడ్డి, కలెక్టర్ పి ప్రావీణ్యలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దయెత్తున చర్యలు చేపడుతుందని, బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రభుత్వ పాఠశాలల్లో 20 కోట్ల రూపాయల వ్యయంతో మౌళిక వసతులు కల్పించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఈఓ వాసంతి, విద్యాశాఖ అధికారులు, మెప్మా, అమ్మ ఆదర్శ పాఠ శాలల కమిటీల సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యం



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాష్ట్ర పంచాయతీ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంతి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే, ఎంఎల్ఎలు కోవలక్ష్మి, హరీష్ బాబు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, వేణు, ఎంఎల్‌సి దండే విట్టల్, ఐటిడిఎ పిఒ కుష్బూ, డిఎఫ్ఒ నీరజ్ కుమార్ తో కలిసి జిల్లా అభివృద్ధిపై జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం కావడంతో రానున్న మూడు నెలలు జిల్లాలోని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, వైద్యులు వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని, కలుషితమైన నీరు త్రాగడం వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని తెలిపారు. గిరిజన గ్రామాలు ఎక్కువగా ఉండటం వల్ల విషపురుగుల వల్ల ఏమైనా హాని జరిగినపుడు వైద్యులుస్పందించాలని సూచించారు. రాజంపేట గ్రామపంచాయతీఏర్పాటుపై అధికారులతో మాట్లాడి పరిశీలిస్తామన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించకూడదన్నారు. ప్రజాప్రతినిధులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సి, జడ్‌పి చైర్మన్ సహకారంతో జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్ళేవిధంగా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఆర్‌డిఒలు లోకేశ్వరావు, కాశబోయిన సురేష్, అధికారులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ విధివిధానాలపై హర్షం

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** రైతు రుణమాఫీపై విధి విధానాలను రూపొందించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం హర్షనీయమని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రైతులకు రుణమాఫీ ఆగస్టు 15లోగా చేస్తామని హామీ ఇచ్చారని, ఈమేరకు ఆపనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరడం హర్షనీయమన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని లక్షకుపైగా రుణాలు తీసుకున్న వారిని వదిలేసి కేవలం రూ. 99వేల వరకు అప్పు తీసుకున్నవారిని పరిగణలోకి తీసుకోవడం బాధకరమన్నారు. దీంతో చాలా మంది రైతులు నష్టపోయారన్నారు. రైతులు ఎంత తీసుకున్న అందులో రూ.2లక్షల వరకు మాఫీ చేయాలని మిగతా అప్పు రైతులే కట్టుకుంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేవలం ముగింపు తేది మాత్రమే ప్రకటించి అంతకుముందు ఉన్న రైతు పాత బకాయిలు మొత్తం రుణమాఫీ చేశారని, అలాగే అప్పులు చెల్లించిన రైతులకు ఒక్కొక్కరికి రూ. 5వేల బోనస్ ఇచ్చారన్నారు. గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సన్న, చిన్నకారు రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోని ముఖ్యమంత్రి రూ.2లక్షల రుణమాఫీ ఎలాంటి షరత్తులు లేకుండా పూర్తి చేయాలని ఆయన కోరారు. రైతులకు వెన్నుదన్నుగా నిలవాలని ఆకాంక్షించారు.

# పేదలకు మెరుగైన సేవలందించాలి

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట సర్వజన ఆసుపత్రిని మాజీ మంత్రి హరీష్ రావు అకస్మీకంగా సందర్శించి...ఆసుపత్రిలోని వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులను, వారి బంధువులను ఆత్మీయంగా పలకరిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ , ఆర్ఎంఓ, వైద్య బృందంతో కలసి అన్ని విభాగాలను తనిఖీ చేశారు. గర్భిణులతో మాట్లాడి వారికి సరైన వైద్య పరీక్షలు అందుతున్నాయా, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషేంట్లకు, డెలివరీ అయిన మహిళలకు డైట్ మెను సరిగ్గా అందుతుందా? అటెండెన్స్‌కు కూడ భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు పౌష్టిక భోజనం, పాలు,గుడ్లు, అందించాలని, రోగులకు అందించే భోజనంపై నిర్లక్ష్యం లేకుండ చూడాలని సూపరింటెండెంట్‌కను కోరారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుచేసుకోవద్దని. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. వైద్యులు పెషెంట్లకు మరింత అవగాహన పెంచాలని సూచించారు. ఫార్మాసి విభాగాన్ని సందర్శించి పెషెంట్లకు మందులు సక్రమంగా అందుతున్నాయా ? అడగకాచాలమందులు స్టాక్ లేదని బయట తెచ్చుకోమంటున్నారని సమాధానం చెప్పారు. దీంతో స్టాక్‌లేని మందులను ప్రభుత్వాన్ని అడిగి తెప్పించాలని,రోగులకు ఇబ్బంది పెట్టవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుంది భరోసా కల్పించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మందులు,వైద్య పరీక్షల కోసం రోగులకు బయటకు పంపించవద్దని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆసుపత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాల ఉంది కాబట్టి మరింత మెరుగైన వైద్య 24 గంటలు అందుతుందన్నారు. అయా విభాగాల వైద్య సేవలుప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎమర్జెన్సీ వైద్య సేవలను మరింత పటిష్ట పర్చాలని సూచించారు.

# సుబోత్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే




### ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ నీట్ పరీక్ష కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని,అవకతవకలకు బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సుబోత్ కుమార్ సింగ్ రాజీనామా చేయాలని ఎఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నీట్ పరీక్ష అవకతవకలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా నరేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం 2024 సంవత్సరం నీట్ పరీక్ష విధానంలోనూ,పరీక్ష ఫలితాలను వెల్లడించిన విధానంలోనూ అనేక అవకతవకలు జరిగాయని వెంటనే విచారణ జరిపించి,దోషులను కఠినంగా శిక్షించాలని,నీట్ పరీక్షను రద్దు చేసి విద్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేల్పులప్రసన్న కుమార్, నాయకులు మిట్టపల్లి నవీన్, రంజిత్, యాశిన్ తదితరులు పాల్గోన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

### జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె. జయరాంరెడ్డి




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని, బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి కానీ పనిలో కాదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా సరే పిల్లలు చదువును మధ్యలో ఆపకూడదు అని సూచించారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ప్రారంభం అయినప్పటి నుండి బాల కార్మికులు చాలా వరకు తగ్గినారని, పూర్తి స్థాయిలో ఆ వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని జడ్జి అన్నారు. బాలల చట్టాలకు సంబంధించి ఏదైనా న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని జడ్జి తెలిపారు. విద్య సంవత్సరం ప్రారంభం అయిన వేళ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే కార్యక్రమం వేగంగా జరగాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, కార్యదర్శి బల్లా మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్, న్యాయవాదులు రత్నం కిరణ్, వేషాల అనిల్, నీలం ప్రశాంత్, రావుల రమేష్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధన



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రైయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోదన జరుగుతుందని జిల్లా కలెక్టర రిజ్వాన్ బాష షేక్ అన్నారు. బుధవారం జనగామలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని పండగలా నిర్వయిస్తోందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటిలు గుర్తించిన పనులను పిఎం శ్రీ కింద చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలను వంద శాంతం ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విద్యార్థులు శ్రద్ధగా వినాలని, మౌళిక వసతులైన తాగునీరు, శాటినేషన్ తదితర మౌళిక సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ఇటీవల వచ్చిన పదోతరగతి ఫలితాల్లో జనగామ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి మార్కులతో రాణించారన్నారు. అత్యధిక మంది విద్యార్థులు పాస్ కావడంతో పాటు 10 జిపిఎ సాధించిన వారు సైతం ఉన్నారన్నారు. పాఠశాలలకు అడ్మిన్ ఫండ్ కింద నిధులు కేటాయిస్తామని, నాణ్యమైన విద్యకు కృషి చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరబోయిన బాగ్యలక్ష్మి , మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి తమ తల్లిదండ్రులు కన్న కళ్ళని నిజం చేయాలనాన్నరు. అనంతరం మైత్రేయ కళాబృందంచే నృత్య ప్రదర్శణ నిర్వయించారు. పదవత తరగతిలో 9.8 జిపిఏ సాధించిన హర్షితను సత్కరించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాము, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, జిసిడిఓ గౌసియాబేగం, వార్డు కౌన్సిలర్ చంద్రకళ, ఎంపిడిఓ సంపత్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుశ్రీనివాసరావు,సిఆర్‌పిలు హరిత, దీనామణితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ సర్వే పనులు, విత్తన ఎరువుల దుఖానాలు తనిఖీ

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ బుధవారం మిషన్ బగీరథ సర్వే పనులు, విత్తన ఎరువుల, దుఖానాలను తనిఖీ చేశారు. లింగాలఘనపురం మండలం నెల్లుట్ల పరిధిలోని ఎస్ ఎస్ అగ్రిమాల్, పటేల్‌గూడెం గ్రామంలోని అగ్రోస్ రైతే సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎరువులు, విత్తన విక్రయాల వివరాలు రిజిస్టర్‌ను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వయించాలని, కల్తీ, విత్తనాలు ఎరువులు అమ్మరాదని, బ్లాక్ మార్కెట్‌కు తరలించొద్దని హెచ్చరించారు. మిషన్ భగీరథ పనుల్ని పరిశీలించి నల్లా కనెక్షన్ల వివరాలు యాప్‌లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. డిఎఓ వినోద్‌కుమార్, తహాశీల్దార్ వినయలత, ఎంపిఓ మల్లికార్జున్, పంచాయితీ కార్యదర్శులు,ఫీల్ట్ అసిస్టెంట్లు, వీఓఎలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తాడి చెట్టు పైనుండి జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన భూపాలపల్లి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మోరంచపల్లి గ్రామానికి చెందిన ఆముదాలపల్లి రఘుపతి గౌడ్ (55) గీతా వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ మోకుజారి కింద పడిపోయారు. తీవ్ర గాయాల పాలైన గీత కార్మికున్ని భూపాలపల్లి లోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి పక్కటెముకలు విరిగాయని తలకు కాళ్లకు గాయాల య్యాయని తెలిపారు. ఈ సమాచారాన్ని మోరంచపల్లి సొసైటీ అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్, శ్రీపతి తిరుపతి గౌడ్‌లకు తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ కు సమాచారం అందించగా వారు ఎక్సైజ్ సిఐ, ఎక్సైజ్ సురిండెంట్ భూపాలపల్లికి తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సేఫ్టీ మొకు లే దీనికి పరిష్కారమని ప్రభుత్వ పెద్దలు స్థానిక ఎమ్మెల్యే స్పందించి సేఫ్టీ మోకులు ప్రభుత్వం నుండి త్వరగా వచ్చేలాగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, మెరుగు దేవేందర్ గౌడ్, చుక్క రాము గౌడ్, ఆముదాలపల్లి మొగిలి గౌడ్, ప్రభుత్వం గీతా కార్మికున్ని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

## పంచాయతీరాజ్‌శాఖమంత్రి సీతక్క





**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లాలోని వంతెనలు, రహదారుల పనులను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ, అప్పపల్లి గ్రామాల మధ్యలోగల వాగుపై కోటి 82 లక్షలతో నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క జడ్పి చైర్పర్సన్ క్రిష్టారావు, ఎంఎల్సి దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసన సభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీశ్ బాబు, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరివేణు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వంతెన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం కావడంతో ఇరు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసిఫాబాద్ మండలంలోని వాడిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల క్రింద 6 లక్షల 20 వేల రూపాయలతో నిర్మించిన గదులను మంత్రి ప్రారంభించారు. మంత్రి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభమయ్యాయన్నారు. 6 నుండి 14 ఏండ్ల లోపు బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, అధికారులు పాల్గొన్నారు.

### పాత్రికేయుల అభివృద్ధికి కృషి

**ఆసిఫాబాద్:** పాత్రికేయుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా పనిచేస్తుందని పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని బాపునగర్ లో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థానిక ఎంఎల్ఏ కోవలక్ష్మి, ఎంఎల్సి దండే విట్టల్, జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు, డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూజర్నలిస్టుల సొంతిం టి కల సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇళ్ల స్థలాలతో పాటు విద్య, వైద్యం వంటి రంగాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం రూ. 25 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఎంపిఅభ్యర్థి సుగుణక్క, నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం నాయక్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఆసిఫాబాద్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా రక్షణే ధ్యేయం : కలెక్టర్



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** ప్రజల రక్షణే ధ్యేయంగా అధికార యంత్రాంగం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. వర్షాకాలంలో కురిసే వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో, వరదలలో చిక్కుకునే ప్రజలను రక్షించేందుకు హైదరాబాద్ లో మంచిర్యాల జోన్‌కు చెందిన 44 మందికి శిక్షణ అందించిన నేపథ్యంలో ప్రమాదంలో ఉన్న వారికి రక్షించడం కొరకు బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఫ్లడ్ రెస్క్యూ టీమ్ ద్వారా నిర్వహించిన డెమో కార్యక్రమానికి రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని లోతట్టు ప్రాంతాలలో గత సంవత్సరంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఆపద రాకుండా తక్షణమే రక్షణ చర్యలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఒక కానిస్టేబుల్, స్పెషల్ పార్టీ నుండి 20 మంది కానిస్టేబుళ్ళు మొత్తం 44 మందికి శిక్షణ అందించడంతో పాటు అవసరమైన రక్షణ పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన టీం సభ్యులు వరద ప్రాంతాలలో చిక్కుకున్న వారిని కాపాడటంతో పాటు రక్షణ చర్యలలో భాగంగా రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా పడిపోయిన చెట్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో ఎక్కడైనా ప్రమాదం జరిగితే వెంటనే అప్రమత్తమై ఎలాంటి నష్టం జరుగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో వర్షాకాలంలో ఏర్పడే వరద పరిస్థితులలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి నష్టం, పశువులు, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా రక్షణలో భాగంగా వరద పరిస్థితులలో వినియోగించే 5 హెచ్‌పి. మోటార్ తో కూడి 10 సీటర్ బోట్, 10 లైఫ్ బోయ్స్, 50 సీ మాస్టర్ లైఫ్ జాకెట్స్, 5 మెడికల్ స్ట్రెచర్స్, 4 ఫుడ్ కటర్స్ పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. సుశిక్షితులైన 44 మంది సభ్యులో కూడిన ఫ్లడ్ రెస్క్యూ టీమ్ సభ్యులు అందుబాటులో ఉంటూ ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, గోదావరిఖని ఏసిపిలు, ప్రకాష్, రమేష్, ఎఆర్ ఎసిపి. ప్రతాప్, పోలీసు శాఖ అధికారులు, ఎన్‌డిఆర్ఎఫ్ టీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల తీరుపై మండిపాటు



**ప్రజాపక్షం/ముత్తారం:** పాఠశాల ప్రారంభనాడే విద్యార్థులచే పనులు చేయించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాఠ్యపుస్తకాలను ఆటోలకు మోపిస్తూ ఆటో వెంబడి సైతం వెళ్లి పాఠశాలకు పాఠ్యపుస్తకాలను పాఠ్యపుస్తకాలు తీసుకువచ్చే బాధ్యత పాఠశాల సిబ్బందితో చేపట్టాల్సిన పనులను విద్యార్థులతో చేయిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే, ప్రభుత్వం ద్వారా వచ్చిన పాఠ్య పుస్తకాలు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉండగా, వాటిని పాఠశాలకు తరలించేందుకు పాఠశాల సిబ్బందికి బదులుగా పాఠశాల విద్యార్థులను పంపించి, ఆటో ద్వారా పాఠ్య పుస్తకాలను పాఠశాలకు తరలించడం ఇక్కడ కనిపించింది. దీనిపై సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని వివరణ కోరగా, పాఠశాలలో సిబ్బంది కొరత కారణంగా విద్యార్థులతో ఆటో ద్వారా పాఠ్య పుస్తకాలను పాఠశాలకు తీసుకువచ్చినట్లు తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులతో పనులు చేయించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రారంభం రోజునే ఉపాధ్యాయులు విద్యార్థులచే పనులు చేయించగా ఇలా ఇంకెన్ని పనులు చేయిస్తారోనని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

# వలస కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలోని వివిధ వాణిజ్య వ్యాపార రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఇటుక బట్టీలు,హోటల్స్, ఇతర వాణిజ్య వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో చిన్నపిల్లలను పనిలో చేర్చుకోవడానికి వీలులేదని, బాలకార్మిక నిరోధ చట్టాన్ని వాణిజ్య వ్యాపార ప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. మన జిల్లాలో ఉన్న అన్ని ఇటుక బట్టిలను తనిఖీ చేసి వలస కార్మికుల పిల్లలకు సంబంధించి ఏజ్ గ్రూప్ వారీగా ఆడిట్ నిర్వహించి రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వలస కార్మికుల పిల్లలను వెంటనే సమీపంలో గల అంగన్వాడీ కేంద్రం లేదా ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా జాయిన్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వలస కార్మికుల పిల్లల పూర్తి బాధ్యత సదరు యాజమాన్యాలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పని ప్రదేశంలో వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. సిఐ కృష్ణ మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య యజమానులు తమ దగ్గర పని చేసే కార్మికులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. వలస కార్మికులు తీసుకుంటున్న ఆహారంపై శ్రద్ధవహించాలని, రాబోయే సీజన్లో పౌష్టికాహారం లేక వీరోచనాలు, వాంతులతో వలస కార్మికులు అనారోగ్యం పాలు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మన దగ్గర పని చేసే కార్మికుల యోగక్షేమాలు మన బాధ్యతగా పరిగణించాలని, మందులు ఉచితంగా అందించాలని సూచించారు.

# ప్రభుత్వ స్కూళ్లలోనూ ఆధునిక హంగులు

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్నీ వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం ఖానాపూర్ మండలం మస్కాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కు విద్యార్థులు,ఉపాధ్యాయులు పులాబొకేను అందించి.బ్యాండు మేళాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని,నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన,ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలు,మధ్యాహ్న భోజనం,ఉపకార వేతనాల వంటి ఎన్నో ప్రభుత్వం ప్రోత్సహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో త్రాగునీరు,మరుగు దొడ్లు,విద్యుత్,వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.గత పదవ తరగతి ఫలితాల్లో 9.8 జిపిఏతో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన నలుగురు విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ,దీనిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఐఐఐటి,ఐఐటి,జేఈఈ,నీట్ వంటి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు.పాఠశాలలలో వంద శాతం హాజరు నమోదయ్యే విధం గా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోస్టర్‌ను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి ఈ నెల పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో ఆయనను కలెక్టర్ సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం,త్రాగునీటిని అందించాలని,ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమాలలో డీఈవో రవీందర్ రెడ్డి, తహసిల్దార్ శివరాజ్,ఎంపీడివో సునీత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు హసీనా,ఎంపీపీ అబ్దుల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,విద్యార్థుల తలిల్లదండ్రులు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** కాగజ్ నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామ పోడు రైతులకు అండగా ఉంటామని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం ఆ గ్రామ రైతులతో సమావేశంలో ఏర్పాటు చేశారు. తాము 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పట్టా భూములను ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్ కోసం సేకరిస్తున్నారని ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామని, 145 సర్వే నెంబర్లో ఉన్న దాదాపు 700 ఎకరాల పట్టా భూములు రైతులు సాగు చేసుకోవచ్చని, ఫారెస్ట్ అధికారులు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు. పట్టా భూములను కూడా ఫారెస్ట్ అధికారులు కబ్జా చేస్తామంటే రైతులు తిరగబడతారని హెచ్చరించారు. బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అన్నింటికీ చదువే ప్రధానం



**ప్రజాపక్షం/ మంచిర్యాల :** మనిషి జీవితంలో గొప్ప మార్పుకు చదువు మాత్రమే ప్రధానమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. 2024 25 విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభంలో భాగంగా బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, రాపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా సకలసౌకర్యాలతోకూడిననాణ్యమైనవిద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు.

# బాలల హక్కులను గౌరవిద్దాం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రపంచ బాల కార్మిక నిరోధక దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ, అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక సిరిసిల్ల లోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల కార్మికుల నిర్మూలన బాలల హక్కుల పట్ల అవగాహన ప్రజల్లో కల్పించేందుకు సంతకాల సేకరణ సిగ్నేచర్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సీనియర్ సివిల్ జడ్జి జస్టిస్ రాధికా జైస్వాల్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ కమటం అంజయ్యమాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూల కోసం ప్రపంచ కార్మిక సంస్థ (ఐ.ఎల్.ఓ.) ప్రతి సంవత్సరం ఒక స్పష్టమైన థీమ్ తో ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా స్వచ్ఛంద సంస్థలను, ప్రభుత్వ శాఖలను కోరుతుందని అన్నారు. సమాజంలో విస్తృత అవగాహనకు, బాల కార్మిక నిర్మూలన కోసం ప్రజల్లో సంకల్పం పెంచేందుకు స్వచ్ఛందంగా తాము బాధ్యతను తీసుకునేందుకు ఇలాంటి సిగ్నేచర్ క్యాంపులు దోహద పడతాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడారు.

# సామాజిక అంశాలపై అవగాహన



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లన్నపేట గ్రామం లో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారాలు ఉంటాయన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు, తంత్రాలు మూఢనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. లేదా 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే పోలీసులు వస్తారని అన్నారు.

# క్రీడలతోనే మానసిక దృఢత్వం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లా నూత న జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఫ్లడ్ లైట్స్ వెలుగులతో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్ట్ ను జిల్లా ఎస్పి అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడారు. జిల్లాలో పని చేస్తున్న అధికారుల సిబ్బంది సంక్షేమనికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటానికి టెన్నిస్ కోర్టు అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని అన్నారు. నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది వారి పిల్లల కోసం ఫ్లడ్ లైట్స్ ల వెలుగులతో అందుబాటులోకి తీసుకవచ్చిన అత్యాధునిక టెన్నిస్ కోర్టు ని సద్వినియోగం చేసుకోవలని అన్నారు. క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికి తీస్తాయన్నారు. పోలీసులు ఈదే స్పూర్తిని ప్రొఫషన్ లోనూ చూపించాలి అన్నారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు తోడ్పడతాయన్నారు. పోలీస్‌అధికారులకు, సిబ్బందికి ఫ్లడ్ లైట్స్ ల వెలుగులతో అత్యాధునిక టెన్నిస్ కోర్టు అందుబాటులోకి తీసుకవచ్చిన జిల్లా ఎస్పి అధికారులు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్ పి.చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్, సిఐ రఘుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్యకు అభినందన



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మొదటి ప్రయత్నంలోనే కడియం కావ్య అఖండ విజయం సాధించిందని రాష్ట్ర అటవి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ ఎంపి కడియం కావ్య ఆత్మీయ సన్మానం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిధిగామాట్లాడారు. కడియం కావ్య గెలుపును కాక్షించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టిక్కెట్టు ఇచ్చారన్నారు. సుమారు రెండు లక్షలకు పైగా ఓట్లతో కావ్య విజయం సాధించడం గర్వంగా ఉందని, పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, కష్టపడిన ప్రతి నాయకుడిని గుర్తింపు ఉంటుందన్నారు. కడియం కావ్య తండ్రికి తగిన తనయురాలుగా పేరు తెచ్చుకోవాలని, వరంగల్‌ను పార్లమెంట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. కావ్య కు ఎల్లప్పుడు అందరి ఆశిస్సులు ఉంటాయన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ అభివృద్ధిలో స్టేషన్‌ఘనపూర్‌ను అగ్రబాగాన ఉంచాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేవని, పనిలో పోటీ పడతాం తప్పు కుర్చునే కుర్చీలో కాదన్నారు. దేవాదుల ప్రాజెక్టులో ప్రతి గ్రామానికి నీరందించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. విద్యా, వైద్యంతో పాటు వివిధ రంగాల్లో నియోజకవర్గాల్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ తనను భారీ మెజార్టీలో గెలిపించిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో కొట్లాడతానన్నారు. అందరి ఆశిస్సులు తనకు ఎల్లప్పుడు ఉండాలని, ఎంపి ఎన్నికల్లో మాధిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ విజయకేతనం ఎగరవేయాలన్నారు. ఎంఎల్ఏలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, తెలంగాణ కోఆపరేటీవ్ అఫెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నెని రవీందర్‌రావు, మేయర్ గుండు సుధారాణి, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, అయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఇతర కార్పొరేషన్ ఛైర్మన్లు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజ్‌పై విచారణ జరపాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కైలాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని,మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు.ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు,విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాకు బలానిస్తుంది.కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి,నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు.ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై ,పేపర్ లీకేజీ లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని కైలాష్ డిమాండ్ చేశారు.

# బాధితుడికి ఎల్‌ఓసి అందజేత



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామానికి చెందిన గోలి బాలకిషన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకున్నాడు. వైద్య ఖర్చులకోసం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి విషయం తెలుపగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఒక లక్ష 65 వేల ఎల్ ఓ సి ని బాలకిషన్ తండ్రి గోలి రాజేందర్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. మాజీ సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, దర్ర మహేష్, వెంకటేష్, సుద్దాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో కార్మికుడికి గాయాలు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్‌కె 7 గనిలో బుధవారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద సంఘటనలో మల్లెపూల అనిల్ జనరల్ మజ్దూర్ కార్మికుడికి ఎడమ కాలు విరిగింది. వెంటనే ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. జరిగిన ప్రమాదం గురించి తోటి కార్మికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గనిలోని 2వ సీం 17వ రేసులో ప్యానల్స్ (రెస్ట్రొరెంట్) పనులు నిర్వహిస్తుండగా ఒక ప్యానెల్ అనిల్ కార్మికుడి కాలు పైన పడింది. జరిగిన ప్రమాదంలో అనిల్ కాలు విరిగిపోయింది. గనిలో అధికారుల పని ఒత్తిడి, అవసరంలేని చోట పనులు చేపించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు ఆరోపిస్తున్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్సిసీపీఎల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ మైదానంలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కి అతిథిగా హాజరయ్యారు. అనంతరం సిసిపిఎల్ అధ్యక్షుడు చింతల మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గెలుపొందిన జట్లకు ప్రధ మ బహుమతిగా( కింగ్స్11) ట్రోఫీతోపాటు రూ.70వేల నగదును, ద్వితీయ బహుమతిగా (డ్రీమ్స్11) రూ.30వేల నగదును సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడస్ఫూర్తితో మంచి మార్గంలో ముందుకు సాగాలని క్రీడా పోటీలతో యువతకు శారీక దృఢత్వంతో పాటు స్నేహభావం పెరుగుతాదని అన్నారు. ఆటల పోటీలలో గెలుపు ఓటమిలు సహజమని ఓడిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలన్నారు. గత రెండు నెలలుగా నూతన "ఆక్షన్" పద్ధతిలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూ మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఇంత పెద్ద మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించిన క్రీడా కమిటీని అభినందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ తదితరులున్నారు.

# పనుల్లో పురోగతి లేకపోతే చర్యలు

పదిరోజుల్లో మళ్లీ వస్తా..

నాణ్యత లోపిస్తే ఊరుకునేది లేదు

మున్నేరు ఆర్వీ వాల్స్ పరిశీలించిన

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి





**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఇప్పటికే నాలుగు నెలల ఆలస్యం అయ్యింది..ఆర్సీవాల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి.. ఇందుకోసం ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడండి.. పదిరోజుల్లో మళ్లీ వస్తా.. పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం ఖమ్మం రూరల్ మండలంలో విస్తృతస్థాయిలో పర్యటించారు. దానవాయిగూడెంలో మున్నేరు ఆర్వీవాల్స్ నిర్మాణ పనులను మంత్రి, ఖమ్మం మన్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ గణేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో మాట్లాడారు. యుద్ధప్రాతిపదికన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైతే ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలన్నారు. గోళ్లపాడు సైడ్ డ్రైన్ల మాదిరిగా మున్నేరు సైడ్‌డ్రైన్‌లను నిర్మించాలన్నారు. స్టారింగ్ పాయింట్ ఎండింగ్ పాయింట్‌లను గుర్తించి సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను చేపట్టాలని తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు.

### పేదవారికి అండగా ఉండాలన్నదే లక్ష్యం

అనంతరం రామన్నపేట చేరుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేసి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యపట్ల మాటలకే పరిమితం అయ్యిందే తప్పా.. చేతల్లో అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు అద్దె భవనాల్లో నడిపించి విద్యావ్యవస్థను విస్మరించిందన్నారు. దాని ప్రతిఫలంగానే విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల బాట పట్టారన్నారు. పేదవారికి అండగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనంతరం రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటయాపాలెం, ఖమ్మం రూరల్‌లోని దానవాయిగూడెం, రామన్నపేట, కామంచికల్, పాటివారిగూడెం, జాన్‌బాద్ తండా1, జాన్‌బాద్‌తండా2, పడమట్టితండా, దారేడు గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమాల్లో సిపిఐ నాయకులు బోజెడ్ల సూర్యం, పిట్ల కృష్ణమూర్తి, వేములపల్లి రాధకృష్ణ, బత్తిని సీతరాములు, సోమ్లు, మాలోత్ రాజు, రాంరెడ్డి, రాఖీ, దేవరపల్లి వెంకటకృష్ణ, జంగాల ఉపేందర్, బోడ వీరన్న, కలింగ మోహన్‌రావు, బొప్పి గాంధీ, బత్తిని సీతరాములు, సర్పంచ్‌లు తూరుగంటి సంగయ్య, శంకర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ధరావత్ రామ్మూర్తినాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్‌నాయక్, ప్రతాపనేని రఘు, బట్టుపోతుల సతీష్, వెంపటి రవి, వెంపటి వెంకన్న, కొక్కు రాజుతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## 'మధ్యాహ్న' కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించండి

ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బుచ్చన్నయాదవ్ వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీమేరకు నెలకు పదివేల జీతం చెల్లించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో సుధాకర్‌కు మధ్యాహ్న బోజన పథకం వర్కర్స్ యూనియన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్నయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, వంట సామాగ్రిని ప్రభుత్వమే అందించాలని, వంటగ్యాస్, కోడిగుడ్లు, సరుకులు సరఫరా చేయాలని, లేనిపక్షంలో నెలకు రూ.25వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వయస్సు పైబడిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లించాలని, వంట కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని కోరారు. రాగి జావా అల్పాహారం అందించుటకు అదనపు వేతనం ఇవ్వాలన్నారు. వంట కార్మికులను అక్రమంగా తొలగించరాదన్నారు. ప్రతీ కార్మికునికి ప్రమాదబీమా చెల్లించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ సాయిలు, ప్రధాన కార్యదర్శి దేవేంద్ర, ఎం.లక్ష్మి, ఆడెపు భవాని, బొజ్జ మరియమ్మ, కె.రజిత, గుర్రం పద్మ, ఊకంటి లక్ష్మి, శారద తదితరులున్నారు.

## గుర్తింపుపత్రాల జారీలో సింగరేణి యాజమాన్యం జాప్యం

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



**ప్రజాపక్షం/కాసిపేట :** సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎఐటియుసికి యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వడంలో జాప్యం చేస్తుందని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం కాసిపేట మండలం లో కాసిపేట 2 గని ఆవరణలో ఎఐటియుసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. సమావేశానికి వాసిరెడ్డి సీతరామయ్య హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి నెలలు గడుస్తున్న ఎఐటియుసికి గుర్తింపు పత్రం ఇవ్వలేదని, గుర్తింపు పత్రం అందించకపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో జాప్యం జరుగుతుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి ఎల్లవేళల ముందుంటుందని, సింగరేణిలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్‌టిసి ప్రైవేట్ హైర్ బస్‌డ్రైవర్లు

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి :** టిజి ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రైవేట్ హైర్ బస్‌డ్రైవర్లను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ఎఒ రహతుల్లాకి ఎఐటియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఆర్‌టిసిలో పనిచేస్తున్న ప్రైవేట్‌హైర్ బస్‌డ్రైవర్లను ఆర్‌టిసి యాజమాన్యం, ప్రభుత్వం శ్రమదోపిడికి గురిచేస్తుందని ఆరోపించారు. కార్మికుల డిమాండ్లు పరిష్కారం చేయకుంటే ఈనెల 14తర్వాత సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్మికులందరికి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రతి నెల 5లోపు బ్యాంకు ద్వారా వేతనాలు అందించాలని, కార్మికులందరికీ ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు బోనస్ లేదా ఇన్సెంటి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, ఆర్‌టిసి ప్రైవేట్ బస్ డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆసిఫాబాద్ డిపో అధ్యక్షుడు మధుసూదన్, ఉపాధ్యక్షుడు అయిల్లా భాస్కర్, కోశాధికారి సాయి కృష్ణ, కార్మికులు ఆత్మకూరి సంతోష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు : ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ప్రభుత్వ అనుమతులు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు, విద్యావ్యాపారం చేస్తూ ఫీజుల పేర్లతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండు చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలను విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు డి.రాము, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, పాలమూరు యూనివర్సిటీ ఎఐఎస్‌ఎఫ్ అధ్యక్షుడు పవన్, నాయకులు, రాజశేఖర్, సురేష్, రమేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'నీట్' లీకేజీపై విచారణ జరపండి





### ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్.. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలల్లో విద్యనభ్యసించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షపై అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్రం సమగ్ర విచారణ జరపాలని ఎఐఎస్‌ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. ఎఐఎస్‌ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రకటించిన నీట్ ఫలితాలలో అవకతవకలు జరిగినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, వారి అనుమానాలకు సాక్ష్యంగా ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అనుమానాలకు బలం చేకూర్చిందని తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ టెస్ట్‌ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అనుమతి లేని ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పుస్తకాలు, షూ, బెల్ట్ తదితర వస్తువుల అమ్మకాలను నిరోధించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, శ్రీపతి వినయ్, దేవరాజుల శివ, రిషిత, రేష్మ,దీప్తి, వైష్ణవి, ప్రియాంక, అనూష, ఐశ్వర్య, రాము, రాజు పాల్గొన్నారు.

**కరీంనగర్ ప్రతినిధి :** నీట్ పరీక్ష ఫలితాలపై అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఎఐఎస్‌ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ నీట్ ఫలితాల్లో అవకతవకలు జరిగాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పొన్నం భాస్కర్, హరీష్, నవీన్, లావణ్య, మమత, వనిత, సుమలత పాల్గొన్నారు.

**నర్సంపేట :** నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై విచారణ జరిపించాలని ఎఐఎస్‌ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారధి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్రప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శివమణి, స్టాలిన్, అనిల్ కుమార్, సాయి పాల్గొన్నారు.

**సిద్దిపేట అర్బన్ :** నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ నీట్ పరీక్ష కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని ఎఐఎస్‌ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నీట్ పరీక్ష అవకతవకలపై నిరసన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసి విద్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, మిట్టపల్లి నవీన్, రంజిత్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.





## సీజ్ చేసిన పాఠశాలలో అడ్మిషన్లు

మాస్టర్‌మైండ్స్ పాఠశాలపై కేసు నమోదు చేయాలి

ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్

**ప్రజాపక్షం/బోడుప్పల్ :** విద్యాశాఖ అధికారులు సీజ్ చేసిన పాఠశాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ పాఠశాలపై కేసు నమోదు చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉప్పల్ హనుమసాయి నగర్‌లో అనధికారికంగా ఏర్పాటు చేసిన ది మాస్టర్ మైండ్స్ పాఠశాలను ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సీజ్ చేశారు. కానీ సీజ్ చేసిన ప్రిన్సిపాల్ గదిని మంగళవారం సదరు పాఠశాల యాజమాన్యం సీజ్‌ను తొలగించి, అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. తక్షణమే విద్యాశాఖధికారులు మాస్టర్ మైండ్స్ పాఠశాలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ నిబంధనలకు పాతర వేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ నిబంధనలనే పాటించని మాస్టర్ మైండ్స్ యాజమాన్యం, విద్యార్థుల భవిష్యత్‌ను ఏరకంగా తీర్చిదిద్దుతుందో చెప్పాలన్నారు. విద్యాశాఖ అధికారుల మొద్దు నిద్ర కారణంగానే ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఆరోపించారు.



## రేపటి నుంచి ఉద్యోగుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

317 జిఒ మంత్రివర్గ సబ్ కమిటీ సమావేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ''317''జిఒ అంశంలో ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఈనెల 14నుంచి 30వతేదీ వరకు ఉద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ''317 జిఒ మంత్రివర్గ ఉప సంఘం'' నిర్ణయించింది. మల్టిపుల్ అప్లికేషన్స్ దరఖాస్తులకు అవకాశం కల్పించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు రశీదు ఇవ్వనున్నారు. సబ్ కమిటీ చైర్మన్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అధ్యక్షతన హైదరాబాద్‌లోని సచివాలయంలో బుధవారం ''317 జిఒ మంత్రివర్గ ఉపసంఘం'' సమావేశమైంది. సమావేశానికి సబ్ కమిటీ, సభ్యులు రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శివశంకర్, రఘునందన్‌రావు, జిఎడి అధికారులు హాజరయ్యారు. వెబ్‌సైటు ద్వారా దరఖాస్తులలో లోకల్ స్టేటస్ ఆప్షన్ ఇవ్వాలని, అలాగే కేంద్రప్రభుత్వ ఉద్యోగుల భార్య/భర్తలకు కూడా ఆప్షన్ ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. కాగా ఇప్పటి వరకు వెబ్‌సైట్ ద్వారా 12,011 దరఖాస్తులను స్వీకరించగా, ఈ దరఖాస్తులను రీవెరిఫికేషన్‌కు అవకాశం కల్పించారు. ఉద్యోగులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు స్టేటస్‌ను దరఖాస్తుదారుల సెల్‌ఫోన్‌కు మెసేజ్ ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది.



## తెలంగాణ, కర్ణాటక ఆర్థికసంఘాల ఉమ్మడి భేటీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** స్థానిక సంస్థల బలోపేతానికి పరస్పరం అవగాహన పెంపొందించుకునేందుకు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు దృష్టి సారించాయని తెలంగాణా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కర్ణాటక రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ ఎండి సమెల్ల, ఆర్‌యస్ పాండేలు పేర్కొన్నారు. రాష్ట్రంలో స్థానికసంస్థల పనితీరు పరిశీలనతో పాటు స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు కర్ణాటక ఆర్థిక సంఘం చైర్మన్ నారాయణస్వామి, సభ్యులు ఎండి సమెల్ల, ఆర్‌ఎస్ పాండే ఆధ్వర్యంలో ఆర్థిక సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్రంలో పర్యటిస్తుంది. అందులో భాగంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ కాలనీలోని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యాలయంలో రెండు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధుల బృందం బుధవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యులు సంకేపల్లి సుధీర్‌రెడ్డి, మాలోతు నెహ్రూ నాయక్, ఎం.రమేష్‌లతో పాటు రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి స్మితా సబర్వాల్ పాల్గొన్నారు. అదే విధంగా కర్ణాటక రాష్ట్రం నుండి ఆ రాష్ట్ర చైర్మన్ నారాయణ స్వామి సభ్యులు ఎండి సమెల్ల, ఆర్ ఎస్ పాండే తదితరులు పాల్గొన్నారు. కర్ణాటకలో స్థానిక సంస్థల పనితీరును వివరించడంతో పాటు ఆర్థిక పరిపుష్టికి ఆ రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలు కర్ణాటక ఆర్థిక సంఘం చైర్మన్ వివరించారు. అదే విదంగా తెలంగాణాలో స్థానిక సంస్థల పనితీరును తెలుసుకోవడం తో పాటు ఆర్థికంగా బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఇతర రాష్ట్రాలలో కూడా పర్యటించి రెండు రాష్ట్రాలలో స్థానిక సంస్థల పని తీరును మెరుగు పరిచేందుకు గాను తీసుకోవాల్సిన చర్యలను రెండు రాష్ట్రాల ప్రతినిధుల బృందం పరస్పరం చర్చించుకొని ఒక అవగాహనకు వచ్చారు.




## వాయనాడ్‌కు రాహుల్ గుడ్‌బై!

(మొదటి పేజీ తరువాయి)

సకల నిర్ణయాలు తీసుకునే దేవుడే తనను భూమిపై పంపాడని చెప్పారని రాహుల్ గుర్తు చేశారు. ఆయనకు చిత్రమైన భగవంతుడు ఉన్నాడని, ఆయనను (మోదీని) తయారు చేసి, భగవంతుడే అదానీ, అంబానీల పక్షాన నిర్ణయాలు తీసుకుంటారని ఎద్దేవా చేశారు. దురదృష్టవశాత్తు తనకు మాత్రం ఆయనకు లాగా దేవుడు మార్గదర్శనం చేయడన్నారు. తాను మానవమాత్రుడిని మాత్రమేనన్నారు. దేశంలోని ప్రధాన విమానాశ్రయాలను, విద్యుత్ ప్రాజెక్టులను అదానీకి అప్పగించాలని, రక్షణ రంగంలో పారిశ్రామికవేత్తలకు సహాయపడేందుకు అగ్నివీర్‌ను పెట్టాలని దేడువు మోదీకి దిశానిర్దేశం చేశారన్నారు. దురదృష్టవశాత్తు తనను దేవుడు అదేశించేంతటి భాగ్యం లేదని, ఎందుకంటే తాను మానవమాత్రుడినే అని చెప్పారు. భారత దేశ పేద ప్రజలే తన దేవుళ్ళు అని, వాయనాడ్ ప్రజలు తనకు దేవుళ్ళు అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తాను ప్రజలతో నేరుగా మాట్లాడుతానని, వాళ్ళు కూడా తాను ఏమి చేయాలో చెబుతారని, ఇది తనకు సులభంగా ఉంటుందన్నారు. లోక్‌సభకు 2024లో జరిగిన ఎన్నికలు భారత రాజ్యాంగ పరిరక్షణకు జరిగిన పోరాటమని, అందులో ప్రేమ, అభిమానాలు ద్వేషాన్ని, అహంకారాన్ని ఓడించాయన్నారు. మోదీ తమపై పెత్తనం చేయలేరని కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, ఇతర రాష్ట్రాల ప్రజలు ఎన్నికల్లో స్పష్టం చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. వారణాసిలో ఓటమి నుండి ప్రధాని దాదాపుగా బైటపడ్డారని, అయోధ్యలో బిజెపి ఓడిపోయిందన్నారు.

## మోదీ సర్కారుపై ప్రజా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

రైతులు మరణించగా, వందలాదిమంది గాయపడ్డారు. అప్పట్లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా శివరాజ్ ఉన్నారు. ఆయన ఆదేశాల మేరకే కాల్పులు జరిగాయని ఎస్‌కెఎం అంటున్నది. కాగా, 2014 నుంచి 2019 వరకూ కేంద్రంలో తిరుగులేని బలమున్నందున ఎన్‌డిఎ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించిందని ఎస్‌కెఎం తన ప్రకటనలో ఆరోపించింది. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన కేబినెట్ సమావేశంలో రైతు డిమాండ్లపై కేంద్రం ఎలాంటి చర్చ జరపలేదని, నిర్ణయాలు ప్రకటించలేదని గుర్తుచేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకానికి రూ.20,000 కోట్లు విడుదల చేయడాన్ని ప్రస్తావిస్తూ, రైతు కుటుంబాలకు ఊతమిచ్చే ఈ పథకం కింద, నెలకు కేవలం రూ.500 ఏమాత్రం సరిపోవని ఎస్‌కెఎం పేర్కొంది. ఈమొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకొచ్చిన వివాదాస్పదమైన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా సుమారు ఏడాది పాటు వివిధ రీతుల్లో ఉద్యమాన్ని కొనసాగించామని, ఆ చట్టాలను రద్దు చేసినప్పటికీ, మిగతా హామీలను ఇంతవరకూ మోదీ ప్రభుత్వం నెరవేర్చలేదని ఎస్‌కెఎం పేర్కొంది. కార్పొరేట్‌రంగానికి ప్రాధాన్యమిస్తున్న కేంద్రం, దేశంలో వ్యవసాయ రంగాన్ని కూడా బడా సంస్థలకు కట్టబెడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. రైతు డిమాండ్ల సాధన కోసం మరోసారి ఉద్యమించక తప్పదని స్పష్టం చేసింది. ప్రజలందరినీ కలుపుకొని ముందుకు వెళతామని, భారీ ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలిపింది. జులై 10న జరిగే సర్వసభ్య సమావేశంలో ఇందుకు సంబందించిన నిర్ణయాలు తీసుకుంటామని వివరించింది.

## అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

కోల్పోయారు. పెద్దసంఖ్యలో విదేశీ కార్మికులు, ముఖ్యంగా భారతీయులు నివసిస్తున్న ఆరు అంతస్తుల భవంతిలో బుధవారం తెల్లవారుజామున అందరూ నిద్రిస్తున్న సమయంలో ఈఘటన చోటు చేసుకుంది. దీంతో ప్రాణనష్టం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈభవంతిలో 200 మంది నివసిస్తున్నారు. వీరంతా ఒకేకంపెనీకి చెందిన కార్మికులు. వంటగదిలో మంటలు చెలరేగాయని ఘటన జరిగిన భవనం కువైట్‌లోని అతి పెద్ద నిర్మాణ సంస్థ కు చెందినది. కువైట్ దక్షిణ అహ్మది గవర్నరేట్‌లోని మంగాఫ్ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున ఓ వంటగది నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. తర్వాత అతి తక్కువ సమయంలో మంటలను అదుపు చేశారు. ప్రమాద కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. వారిలో భారతీయులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.కువైట్ హోంశాఖమంత్రి షేక్ ఫహద్ అల్ యూసుఫ్ అల్‌సబా ఘటనాస్థలాన్ని సందర్శించి మృతుల సంఖ్యను ధృవీకరించారు. భవనం యజమానిని, ఈ ప్రమాదానికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల కోసం ఎన్‌బిటిసి గ్రూపు ఈ భవంతిని అద్దెకు తీసుకుంది. కువైట్ మొత్తం జనాభాలో భారతీయులు 10లక్షల మంది ఉన్నారు. వీరిలో 30 శాతం మంది అంటే తొమ్మిది లక్షల మంది కార్మికులే ఉన్నారు. ఈ ఘటనతో కువైట్ యావత్తూ దిగ్భ్రాంతికి గురైంది.

**అధికారుల సస్పెన్షన్... హెల్ప్‌లైన్ నంబర్**

భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ భారతీయుల సజీవ దహన ఘటపట్ల తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తంచేశారు. ''కువైట్‌లోని భారత దౌత్యవేత్త ఘటనాస్థలానికి వెళ్లారు. తదుపరి సమాచారం కోసం మేము ఎదురుచూస్తున్నాం. ఈ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా' అని జైశంకర్ తెలిపారు. భారత్‌లో ఉన్న కుటుంబీకులు సంబంధిత వివరాలు తెలుసుకునేందుకు 965–6550 5246 నంబరుతో ఒక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు కువైట్‌లోని భారతదౌత్య కార్యాలయం ఎక్స్ వేదికగా తెలియజేసింది. ఈ ఘటన అనంతరం ఈప్రాంత మున్సిపాలిటీ బ్రాంచ్‌లో పనిచేసేఅనేకమంది కీలకమైన అధికారులను సస్పెండ్ చేశారు. డిప్యూటీ గవర్నర్ జనరల్(హవల్లీ, అల్ అవల్లీ గవర్నరేట్ ఎఫైర్స్) సహా అల్ అహ్మదీ మునిసిపాలిటీ వ్యవహారాల తాత్కాలిక డైరెక్టర్, ఇంజనీర్,ఆడిట్ ఎకౌంటెంట్, ఉల్లంఘనల నిర్మూలనా అధికారి సహా అనేకమందిని సస్పెండ్ చేశారు. అధికారులు బృందాలుగా ఏర్పడి ఘటనపై దర్యాప్తు, సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాల మేరకు విదేశీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి కీర్తీ వర్ధన్ సింగ్ హుటా హుటిన కువైట్‌కు బయలుదేరి వెళ్ళారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దయాకర్



ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకోవడం పట్ల టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం సిఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10ఏళ్ల పాలనలో దాదాపు 4వేల పైచిలుకు పాఠశాలలను మూసివేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్యం పాఠశాలలు పునరాభివృద్ధికి రూ.2వేల కోట్లు వెచ్చించడం, ఎకో ఉపాధ్యాయ పాఠశాలను మూసివేయకుండా చూస్తామని సిఎం హామి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

## బకాయిలు చెల్లించకుంటే 19న మౌన ప్రదర్శన

### టిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాపక్షం/హైదరాబాద్:ఆర్‌టిసి ఉద్యోగుల 2013 వేతన సవరణ బాండ్ల బకాయిల డబ్బులు చెల్లించాలని టిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఇ.వెంకన్న ఒక ప్రటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం రూ.281 కోట్లకుగాను రూ.81 కోట్లే ఆర్‌టిసికి ఇచ్చినందున యాజమాన్యం ఆ డబ్బులను కేవలం డ్రైవర్లకు మాత్రమే చెల్లించి సర్దుబాటు చేసిందని, మెజార్టీ ఉద్యోగులకు బకాయి డబ్బులు రాకపోవడంతో తీవ్ర అసహనంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి మిగిలిన ఉద్యోగులందరికీ తక్షణమే బాండ్ల డబ్బులు చెల్లించాలని లేనియెడల ఈనెల 19న హైదరాబాద్‌లోని ఎంజిబిఎస్ మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మౌన ప్రదర్శన చేపడతామని వారు తెలియజేశారు.

# ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు

### ప్రకృతి విపత్తుల సమయంలో.. రాజకీయాలకు అతీతంగా పనిచేద్దాం

### హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం





ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, వర్షాకాల ఇబ్బందులలో రాజకీయాలకు అతీతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని విధాల పకడ్బందీ చర్యలు తీసుకోవాలని వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులను కోరారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, కమిషనర్ ఆమ్రపాలి కాటలతో కలిసి వర్షాకాల సన్నద్ధత, కార్యాచరణ ప్రణాళిక, పారిశుద్ధ్యం, వెటర్నరీ, ఆహార భద్రత, నాలాలు, యుబిడి, బక్రీద్ ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఇన్‌చార్జ్ కమిషనర్ ఆమ్రపాలి జిహెచ్ఎంసి పరిధిలో వర్షాకాల సన్నద్ధత కోసం కార్యాచరణ ప్రణాళికను మంత్రికి వివరించారు. సంబంధిత శాఖల అధికారులు, జోనల్ కమిషనర్‌లతో సమీక్షించామని, అన్నిఏర్పాట్లతో వర్షాకాల ఇబ్బందులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రికి తెలిపారు.

### ప్రమాదకర పురాతన భవనాలు సీజ్

ప్రమాదకరంగా మారిన పురాతన భవనాలు, ప్రహరీగోడలను గుర్తించి కూల్చివేయడం, ఖాళీ చేయించడం, మరమ్మతులు చేయడంతో పాటు సీజ్ చేస్తున్నామని, సెల్లార్స్ కూడా గుర్తించి, లేబర్ క్యాంప్స్ ఉంటే ఖాళీ చేయిస్తున్నామని, సెల్లార్ తవ్వడం ఈ సీజన్‌లో బ్యాన్ చేశామని మంత్రికి చీఫ్ సిటీప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్ వివరించారు. డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు, డిఎఫ్ఆర్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామని, ముందస్తు సమాచారం ప్రజలకు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, వర్షాలు వరదల వల్ల ఏ ఒక్క ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉంటూ అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం జిహెచ్ఎంసికి అన్నివిధాలా అండగా ఉంటుందని, పార్టీలకు అతీతంగా జిహెచ్ఎంసి పరిధిలోని కార్పొరేటర్లు, శాసనసభ్యులందరం కలిసి పకృతి విపత్తులు సంభవించినప్పుడు కలిసికట్టుగా పనిచేద్దామని మంత్రి కోరారు. నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలని, ప్రజలు కూడా నాలాలో వ్యర్థాలు వేయవద్దని, ప్రవాహం సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఇంజనీర్ ఇన్ చీఫ్(ఇఎన్‌సి) జియాఉద్దీన్, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు దేవానంద్, కోటేశ్వర్ రావు, జోనల్ కమిషనర్లు, స్నేహ శబరిష్, అభిలాష అభినవ్, హేమంత్ సహదేవ్ రావు, ఎన్. రవి కిరణ్, వెంకన్న, అదనపు కమిషనర్లు కె. శ్రీవాత్సవ, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఎసిపిలు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభం

### పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎంఎల్ఏ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌కు గతంలో మంజూరు చేసి గుర్తుచేసిన పనులను మేరకు ఆ పనులను ఎమ్మెల్సీ వాణిదేవితో కలిసి బుధవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. మిగిలిన పనులైన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి నాదర్గుల్ గ్రామం వరకు సెంట్రల్ లైటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పెద్దచెరువు, మంత్రాల చెరువుపైన కూడా వీలైన తొందర్లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కారవంతమైన విద్యనందించాలి

ప్రజాపక్షం/షాబాద్ : విద్యార్థులకు సంస్కారవంతమైన విద్య అందించాలని ఎంపిపి కోట్లా ప్రశాంతి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి అపర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందజేశారు. పాఠశాలలో పదవ తరగతిలో 9.5 మార్కులు సాధించిన విద్యార్థులు స్వాతి, శ్రీతికకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మ ణ్, ప్రధానోపాధ్యాయులు వసంత పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి అప్పల పాలు కావొద్దు : ఎంపిపి



ప్రజాపక్షం/కొత్తూరు: ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి విద్యార్థుల తల్లిదండ్రులు అప్పల పాలు కావద్దని కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి శోభ లింగం నాయక్, ఎంపిడివో అరుంధతి, మాజీ సర్పంచ్ రవినాయక్ పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



ప్రజాపక్షం/కేశంపేట: విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాపిరెడ్డిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జడ్పిటిసి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆజం అలీ, ఎంపిడిఓ రవిచంద్రకుమారెడ్డి, ఎంఈఓ మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్మశానవాటిక సందర్శించిన చైర్మన్

ప్రజాపక్షం/నార్సింగి : మణికొండ మునిసిపాలిటి పరిధిలోని 14వ వార్డులో గల ఎస్సీ శ్మశానవాటికను మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్‌తో పాటు మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన ఆక్రమణలకు గురయ్యే అవకాశాలు ఉంటాయిని, సర్వే చేయించి ప్రహరీగోడ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో డిఈ దివ్య జ్యోతి , ఏఈ మౌనిక, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, శివాజీ నగర్ కాలనీ చైర్మన్, ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## మోష్ పబ్ నిర్వాహకుల అరెస్ట్




ప్రజాపక్షం/శేరిలింగంపల్లి : అమ్మాయిలను ఎరగా వేస్తూ పబ్‌కు పిలిచి అబ్బాయిల డబ్బులు కాజేస్తున్న మోష్ పబ్ నయా ముఠా సభ్యులు అరుగురిని మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీ నుండి వచ్చిన ఆరుగురు వ్యక్తులు గ్రూప్‌గా ఏర్పడి మాదాపూర్‌లోని గలేరియా మాల్‌లోని మోష్ పబ్ నిర్వహిస్తున్నారు. నిరుద్యోగ యువతులను ట్రాప్ చేసి వారి పేరు మార్చి డేటింగ్ సైట్‌లలో ఫోటోలను పెట్టి అబ్బాయిలను ట్రాప్ చేసి దగ్గరలోని పబ్‌లకు తీసుకువస్తారు. అంతకు ముందే ఆ పబ్ మేనేజర్లతో ఒప్పందం కుదుర్చుకొని అలా తీసుకువచ్చిన అతడి వద్ద బిల్లులలో తమ వాటా డబ్బు మాట్లాడుకుంటారు. ఇందుకుగాను వీరికి ఆయా పబ్‌లలో సపరేట్ క్యూఆర్ కోడ్ మెషిన్, సపరేట్ సర్వ్ చేసే వాళ్ళు ఉంటాయి. ఈ విధంగా అబ్బాయిల వద్ద నలభై రోజులలో రూ.40 లక్షల వరకు మోసం చేసినట్లు డిసిపి తెలిపారు. ఈ గ్యాంగ్ నెలరోజుల తర్వాత మరొక ప్రాంతానికి మారుతూ ఉంటారు. పక్కా సమాచారంతో పోలీసులు వల పన్ని పట్టుకున్నారని తెలిపారు. అపరేషన్‌లో 8 మొబైల్స్, ఒక కియా కారు, మోష్ పబ్ మేనేజర్ చెరుకుపల్లి సాయికుమార్, మోష్ పబ్ యాజమానులు తరుణ్, జగదీశ్‌లను సైతం అరెస్ట్ చేశామని తెలిపారు.

## తలసాని శంకర్ యాదవ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి



ప్రజాపక్షం/హైదరాబాద్ : తలసాని శంకర్ యాదవ్ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కార్మికుల పక్షపాతిగా నిలిచారని బిసి సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఇటీవల మృతి చెందడంతో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ లు వెస్ట్ మారేడ్ పల్లిలోని రాధికా కాలనీలో గల శంకర్ యాదవ్ నివాసంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర నాయకులు నవీన్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

### ఉత్సాహంగా విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ హైదరాబాద్ జోన్ సమావేశం




ప్రజాపక్షం /హైదరాబాద్ : ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ – హైదరాబాద్ జోన్ బ్రాంచీల సంప్రదింపుల కమిటీ సభ్యుల సదస్సును బుధవారం నక్షత్ర హోటల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు శాఖల సంప్రదింపుల కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సుకు డైరక్టర్(మాజీ ఆర్‌బిఐ అధికారి) అధ్యక్షత వహించి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు, పురోగతి, ఈ మధ్యకాలంలో ఆర్‌బిఐ తీసుకొచ్చిన కొత్త నిబంధనలు, షరతుల గురించి వివరించారు. తద్వారా సహకార బ్యాంకుల ఖాతాదారులకు వస్తున్న కష్టనష్టాలు, వీటిని అధిగమించడానికి పాలకవర్గము, సిబ్బంది చేయాల్సిన పనుల గురించి వెల్లడించారు. హైదరాబాద్ జోనల్ మేనేజర్ పి.ప్రసాద్‌రావు మాట్లాడుతూ జోన్‌లో ఉన్నటువంటి ఆయా శాఖల ఆర్థిక స్థితిగతులు, పని విధానం బ్యాంకు లావాదేవీలు, ఖాతాదారుల షేర్లు,వాటి ఒడిదుడుకులు అన్ని రంగాల ఖాతాదారులకు చేస్తున్నటువంటి సేవల గురించి వివరించారు. డైరెక్టర్ చలికాని కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూదేశంలో, రాష్ట్రంలో, అంతర్జాతీయ స్థాయిలో సహకార భావన, సహకార సూత్రాలు, వాటి ఆవశ్యకత సమాజంలో కింది స్థాయిలో ఉన్నటువంటి, అట్టడుగు వర్గాలను, భాగస్వామ్యం చేస్తూ వారి ఆర్థిక ఎదుగుబాటుకు సహకార బ్యాంకులు, సహకార రంగం చేయవలసిన విధివిధానాల గురించి వెల్లడించారు. డైరెక్టర్ ఆచల రామకృష్ణారావు మాట్లాడుతూ నేటి సమాజంలో, సహకార బ్యాంకులు సహకార రంగం ద్వారా తమ విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ద్వారా చేస్తున్న సంక్షేమ పథకాల గురంచి వెల్లడించారు. డైరెక్టర్ పి.నారాయణ స్వామి మాట్లాడుతూ విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు అలాగే షేర్ హోల్డర్లకి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎలా ఉపయోగించుకోవాలి వాటికి అర్హులను ఎలా గుర్తించాలి ఖాతాదారులకి షేర్ హోల్డర్లకి పూర్తి న్యాయం జరిగే విధంగా సంప్రదింపుల కమిటీ సిబ్బంది పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్టీ స్టేట్ విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని .రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో, ఎంతో సహకార స్ఫూర్తితో, అనేక రంగాల నిపుణుల సహకారంతో, నేడు 109వ వసంతాలు పూర్తి చేసుకుని ముందుకు సాగుతున్నామన్నారు. బ్రాంచ్ మేనేజర్లు, సిబంది, పాలక వర్గం సంప్రదింపుల కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాలాల అభివృద్ధి పనులు వేగవంతం

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎస్ఎన్‌డిపి) పనులను వేగవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్‌తో కలిసి,వివిధ మున్సిపల్ కమీషనర్లు,సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎస్ఎన్‌డిపి)పనుల వేగవంతంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ మీర్పేట్, బడంగ్ పేట్,జల్ పల్లి మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న రాష్ట్ర స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎస్ఎన్‌డిపి) పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నాలా ప్రాజెక్టు కింద జరుగుతున్న పలు కాలువల పనులను అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ప్రణాళికలు తయారు చేసి, వాటి వివరాలు అందజేయాలని తెలిపారు. అదే విధంగా ఆయ మున్సిపాల్టీల పరిధిలోని నాలా పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటే స్థానికులకు ముంపు సమస్య ఉండదని,ప్రాణ నష్టం వంటివి వాటిల్లకుండా ఉంటుందన్నారు. వర్షాకాలంలో వచ్చే వరదల ద్వారా పౌరులు ఇబ్బందులు ఎదుర్కొకుండా, ప్రమాదాలను నివారించడానికి గుర్తించిన ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, మెబైల్, మినీ మొబైల్ స్టాక్ టీములను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నాలా పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారి యంత్రంగాలు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. వర్షాలు కురిసినా, పనులను అంతరాయం లేకుండా కొనసాగించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమావేశంలో కందుకూర్ అర్‌డిఓ సూరజ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు హైదర్ అలీ ఖాన్, వేముల గంగరాజు, మీర్పేట్,బడంగ్ పేట్, జల్ పల్లి మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు , రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టండి

### కలెక్టర్‌కు ఉపాధ్యాయ సంఘాల వినతి



ప్రజాపక్షం/షాద్‌నగర్ : తెలంగాణ వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టారని, రంగారెడ్డి జిల్లాలో మాత్రం ఎందుకు నిలిపివేశారో తెలియడం లేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు పేర్కొన్నారు. బుధవారం మొగిలిగిద్దకు వచ్చిన జిల్లా కలెక్టర్ శశాంకకు ఉపాధ్యాయ సంఘాల నేతలు వినతి పత్రాన్ని అందించారు. జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని, అలా చేయకుంటే తాము ఉద్యోగ పరంగా తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టి రంగారెడ్డి జిల్లాను ఎందుకు మినహించారో చెప్పాలని డిమాండ్ చేశారు. తమ బదిలీలపై స్పష్టత ఇవ్వకుంటే ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు.



### ఎంఎల్ఏకు బిల్ కలెక్టర్ల వినతి

చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని షాద్‌నగర్ మున్సిపల్ బిల్ కలెకర్లు ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్‌కు మొరపెట్టుకున్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకొని జీతాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ మీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ బిల్ కలెక్టర్లు శ్రీనివాస్, రాములు, శివశంకర్, భాస్కర్, రవికుమార్, నరేష్, వెంకటేష్, యాదయ్య ఉన్నారు.

# అమ్మ ఆదర్శ కమిటీలతో పాఠశాలలు అభివృద్ధి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాపక్షం/షాద్‌నగర్: విద్యతోనే మానవ జీవితంలో అనేక మార్పులు వచ్చే అవకాశం ఉందని, అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేయడంతోపాటు విద్యార్థులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత పాలకులు విద్యావ్యవస్థను పూర్తిగా విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యకు పెద్ద పీఠ వేశారని, అందుకే పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చరిత్ర కలిగిన మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలకు పూర్తి స్థాయిలో విద్యనే అంధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని జడ్పి చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి వివరించారు. చిన్నారుల విద్యపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తేనే వారి భవిష్యత్ బంగారు మయంగా ఉంటుందని జిల్లా విద్యాధికారి సుశీందర్ అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శ్రీలత, ఎంఇఓ శంకర్ రాథోడ్, తహశీల్దార్ పార్థసారధి, జడ్పిటిసి పి.వెంకట్‌రాంరెడ్డి, ఎంపిటిసి సభ్యుడు కావలి శ్రీశైలం, సిడిపిఓ నాగమణి, నేతలు బాల్‌రాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాంసుందర్, మహ్మద్ సిరాజ్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య

### ఎల్‌బినగర్ ఎంఎల్ఏ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యతమైన విద్య లభిస్తుందని ఎల్‌బినగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ప్రతిష్టను పెంచేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం వనస్థలిపురంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో ప్రజలు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. కార్యక్రమంలో హయత్ నగర్ ఎంఈఓ హిర్య నాయక్, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్ గుప్తా, లగ్గాని శ్రీధర్ గౌడ్, పాఠశాల హెడ్ మాస్టర్ దుర్గలత పాల్గొన్నారు.

బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లో... బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సాహెబ్ నగర్‌లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యతమైన విద్యా ఉంటుందని, ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యయులు ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ హిర్య నాయక్, ప్రధానోపాధ్యాయులు దినేష్, ప్రమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, మమత, నాగలక్ష్మీ పాల్గొన్నారు.







## భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి:** మహబూబ్ నగర్ నుండి చించోలి వరకు నిర్మాణం చేస్తున్న నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణం లో భూ సేకరణ, భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరం లో నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణ భూసేకరణ, నష పరిహారం చెల్లింపు పై రెవెన్యూ, నేషనల్ హైవే, అటవీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ హైవే 167 ఎన్ జిల్లాలో 0 % నుండి 60/255 వరకు 60 కి.మీ లలో 40 కిమీ నిర్మాణం పూర్తి కాగా 20 కి.మీ పెండింగ్ లో ఉందని, నిర్మాణం లో భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ల పై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎన్ మోహన్ రావు, నేషనల్ హైవేఈ. ఈఐ. రమేష్, ఆన్.డి.ఓ నవీన్, డి.ఎఫ్.ఓ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనసన్మానం

**ప్రజాపక్షం/వంగూర్ :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి విజయంసాధించి మొట్టమొదటిసారిగా అచ్చంపేట నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మండల ప్రచారకార్యదర్శి పాండురంగారెడ్డి స్వాగతంపలుకుతూ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌మండలపార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, నాయకులు మనోహర్‌యాదవ్ ఉన్నారు.



## విద్యారంగం బలోపేతానికి కృషి

### ఎంపి డాక్టర్ మల్లురవి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** రాష్ట్రంలో విద్యావ్యవస్థబలోపేతంకోసం సిఎం రేవంత్‌రెడ్డి అధికప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపి డాక్టర్‌మల్లురవి అన్నారు. బడిబాటలోభాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు ఉచితంగా పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్‌కుధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వబడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మండలపరిధిలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఇఓ గోవిందరాజులు, పిడిడిఆర్‌డివి చిన్న ఓబులేసు, డిపిఓ కృష్ణ, ఆర్‌డిఓ శ్రీనివాసులు, ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు పెద్దపీట

**ప్రజాపక్షం/వంగూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీటవేస్తుందని ఎంపి డాక్టర్ మల్లురవి అన్నారు. బుధవారం మండలపరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నేషనల్ అకాడమికన్‌స్ట్రక్షన్‌వారి సహకారంతో 38మంది మహిళలకు మూడునెలలపాటు ఉచితకుట్టుమిషన్‌శిబిరం నిర్వహించి ఈసందర్భంగావారికి కుట్టుమిషన్లతోపాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంనుంచివచ్చే పథకాలను మహిళలు అందిపుచ్చుకొని జీవితంలో గొప్పగాఎదగాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకువెళ్లి ప్రభుత్వంనుంచి వచ్చే ప్రతి సహకారాన్ని సద్వినియోగపర్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమమ్మలాల్ యాదవ్, జడ్పిటిసి కెవియన్‌రెడ్డి, ఆర్‌డిఓ శ్రీనివాస్, ప్రోగ్రాం డైరెక్టర్ రాజిరెడ్డి, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిచైర్మన్ ఎనుములకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు పండిత్‌రావు, తహసీల్దార్ కిరణ్‌మై, ఎంపిడిఓ విజయభాస్కర్, వివిధశాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## స్కూళ్లకు రూ.50వేల ఆర్థికసాయం

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** మండలంలోని ముష్టిపల్లి గ్రామ జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు కవి గాయకులు గాదరిచంద్రశేఖర్, పాఠశాలలచైర్మన్ గాదరిలింగమ్మ రూ.50వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా గాదారి చంద్రశేఖర్ మాట్లాడుతూ వంటకార్మికులకు దాదాపు 18నెలలుగా జీతాలులేకపోవడంతో విద్యార్థులకు మధ్యాహ్నబోజనం వండటంలేదని ఉపాధ్యాయులుతెలిపిన ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. ప్రజలతో మాట్లాడి విద్యార్థులకు వంట వండటానికి ముగ్గురిని వంటకార్మికులను ఏర్పాటుచేసివారికి బిల్లులువచ్చేవరకు అయ్యే ఖర్చులకు రూ.50వేలు అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నాపూర్తిసహకారాలు ఉంటాయన్నారు.



## లబ్ధిదారులకు త్వరలోనే డబుల్ బెడ్‌రూమ్‌లు : ఎమ్మెల్యే కసిరెడ్డి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి పట్టణకేంద్రంలో నిర్మించిన 240డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మరమ్మత్తులుచేసి త్వరలోనే లబ్దిదారులకు అందజేస్తామని ఎంఎల్‌ఎ కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సికాంప్లెక్స్ డబుల్‌బెడ్‌రూమ్‌లను మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికితీసుకెళ్లి త్వరలోనే మరమ్మత్తులు పూర్తిచేస్తామని లబ్దిదారులకు హామీ ఇచ్చారు. ఎస్సి కాంప్లెక్స్‌సెటర్లు పూర్తికావడంతో లబ్దిదారులను ఎంపిక చేసి అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ రాములు, కౌన్సిలర్లు, మాజీకౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

### గురుకుల ఉద్యోగులను

# యధావిధిగా కొనసాగించాలి

### మైనార్టీ, గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శితో ఎఐటియుసి నేతలు భేటీ

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యేకే గురుకులాల్లో ఉద్యోగాలు పోయాయని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే నిధులు, నియామకాలు, నీరు కోసం సాగిన అనేక సంవత్సరాల తెలంగాణ పోరాటం 2014లో తెలంగాణా వచ్చినా రాష్ట్రంలోని గురుకుల పాఠశాల, కాలేజీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఏలాంటి నోటీసు ఇవ్వకుండా తొలగించడాన్ని ఎస్.బాల్‌రాజ్ ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత పెంపొందించేందుకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ వెనుకబడిన కులాల బాలబాలికలకు గురుకుల విద్యాలయ సంస్థలు ఏర్పాటు చేసి విజయవంతంగా కొనసాగించేందుకు కృషి చేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగ కార్మికుల కృషిని గుర్తించకుండా వేలాది నాన్‌టీచింగ్ స్టాఫ్‌ను అక్రమంగా తొలగిస్తూ ఉత్తర్వులు ఇవ్వటాన్ని ఆయన తప్పుబట్టారు. ఒక్కో గురుకుల విద్యా సంస్థలో సెక్యూరిటీ గార్డులు, ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు, వంట కార్మికులు, అటెండర్, డెటా ఎంట్రీ ఆపరేటర్లు, వార్డెన్‌లు ప్రత్యేక అరబిక్ టీచర్లుగా పనిచేస్తూ గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ వారి మానసికాభివృద్ధికి పాటుపడుతున్న ఉద్యోగ కార్మికులను ఒక్క కలం పోటుతో తొలగించటాన్ని ఆయన ఖండించారు. పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరికి గతంలో ఏజెన్సీల ద్వారా నియామకాలు చేసి 12 గంటల నుండి 24 గంటల పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరికి ప్రావిడెంట్ ఫండ్, ఇయస్‌ఐ చట్టాలను అమలు చేస్తూ గుర్తింపు కార్డులు ఇచ్చిన గురుకులాల సంస్థలు విద్యా సంవత్సరం ప్రారంభం రోజు నుండి ఉద్యోగ కార్మికులందరు ఉద్యోగాలకు రావద్దని చెప్పటం చాలా అన్యాయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన ప్రకటనలు భూటకమేనా అని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం, గురుకుల విద్యాలయాల సంస్థలు అనాలోచితంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని గతంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందర్నీ యధావిధిగా ఉద్యోగాల్లో కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగాలు నియామకాలు , ఉద్యోగాలలో కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. మైనార్టీ, గురకుల విద్యా సంస్థల సొసైటీ సెక్రెటరీ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య గురుకుల విద్యా సంస్థల నాయకులు సయ్యద్ జహంగీర్, కె.శ్రీకాంత్ తదితరులు మైనార్టీ, గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి అయోషాఖాన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గురుకుల విద్యా సంస్థలలో పనిచేస్తున్న వారిని యధావిధిగా కొనసాగించాలని కోరగా కార్యదర్శి స్పందిస్తూ తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే ఈ విషయంపై స్పందించి గురుకులాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ను తొలగించేలా తక్షణమే తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## గొర్రెల స్కామ్ నిందితులకు ముగిసిన పోలీసు కస్టడీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గొర్రెల పంపిణి పథకం కుంభకోణం కేసులో పోలీసు కస్టడీలో ఉన్న పశుసంవర్ధక శాఖ సిఇఒ సబావత్ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఓఎస్‌డి కల్యాణ్‌కుమార్‌లను మూడో రోజు ఎసిబి అధికారులు విచారించారు.రూ.700 కోట్లు ఎక్కడికి వెళ్లాయనే వివరాలపై ఎసిబి అధికారులు ఆరా తీస్తున్నారు.ఎవరి ప్రమేయంతో బోగస్ కంపెనీల పేరుతో రైతులకు గొర్రెలు కొనుగోలు చేసి ఇవ్వాలని ఆదేశించారు అనే కోణంలో వారిద్దరిని ఎదురెదురుగా కూర్చొబెట్టి విచారిస్తున్నారు.ఓఎస్‌డి కల్యాణ్ నోరు విప్పితే గొర్రెల కుంభకోణంలో అసలైన నిందితుల పేర్లు బయట పడతాయని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.వందల కోట్ల రూపాయల అక్రమాల వెనుక ఎవరి అండదండలు ఉన్నాయనే విషయం కూడా లోతుగా ఆరా తీస్తున్నారు. రూ.700 కోట్ల కుంభకోణం జరిగిందని అభియోగాలు ఎదుర్కొంటున్న వీరిని నుంచి కీలక సమాచారం రాబట్టే దిశగా విచారణ కొనసాగుతుంది.ఈ సందర్భంగా వారి నుంచి కీలక ఆధారాలను



ఎసిబి రాబట్టినట్లు తెలుస్తుంది. వారిద్దరి బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వివరాలను సైతం ఎసిబి అధికారులు పరిశీలించారు.ఈ కుంభకోణంలో ఇప్పటికే ఎసిబి అధికారులు 10 మంది నిందితులను గుర్తించారు.కార్యాలయంలో ముఖ్యమైన ఫైళ్లు కాల్చివేయడం, మాయం చేయడంపై వీరిద్దరిని ప్రశ్నించారు. అయితే ఎసిబి వేస్తున్న పలు ప్రశ్నలను వీరు దాటవేస్తున్నట్లు తెలిసింది. కుంభకోణంలో అక్రమాల వ్యూహాలు, వచ్చిన సొమ్ములో వాటాల పంపకం, నిధుల దారి మళ్లింపు ఇలా కేసు దర్యాప్తునకు అవసరమైన జవాబులను వారి నుంచి రాబట్టడానికి ఎసిబి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఎసిబి వద్ద ఉన్న ఆయా సాక్ష్యాధారాలను వారి ముందు ఉంచి ప్రశ్నిస్తున్నారు. నిధులు ఎవరి ఎవరి ఖాతాలకు మళ్లించారే అంశంపై ఎసిబి అధికారులు దృష్టి సారించారు. ఈ మేరకు బంజారాహిల్స్ ఎస్‌బిఐ బ్యాంక్ నుంచి అనుమానిత ఖాతాలకు సంబంధించిన వివరాలను సైతం తెప్పించుకుని పరిశీలిస్తున్నారు.ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లో ఎవరెవరు ఎంత పంచుకున్నారు అనే విషయంపై ఆరా తీస్తున్నారు. అక్రమాల్లో రాజకీయ నాయకులు, అధికారుల పాత్ర ఏంటనే కోణంలోను దర్యాప్తు లో భాగంగా వీరిద్దరిని ప్రశ్నిస్తున్నారు.కేసుకు సంబంధించిన కీలక ప్రశ్నలకు జవాబు చెప్పకుండా మౌనం వహిస్తున్నట్లు తెలిసింది. మొదట రూ.201 కోటుల మాత్రమే కుంభకోణం జరిగిందని కేసు ప్రారంభంకాగా దర్యాప్తులో మాత్రం అదికాస్తా రూ.700 కోట్లకు చేరుకుంది.పోలీసు కస్టడీ ముగియడంతో వీరిద్దరిని తిరిగి కోర్టులో హాజరుపర్చారు. దీంతో వారిద్దరికి 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# విద్యా రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం





### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రాంనగర్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో షాషాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్‌తో కలిసి ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు , నోట్ బుక్‌లు విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు విద్య తో పాటు క్రీడలలో పాల్గొనాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలు ఉపయోగించుకుని ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులతో పోటీ ప్రపంచంలో టాపర్స్‌గా నిలవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ బడి బాట కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న, బడి మాని వేసిన విద్యార్థుల వివరాలు, తల్లిదండ్రుల వివరాలు ఉపాధ్యాయులకు తెలిపితే విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్పిస్తారని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఉద్భోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

### విద్యారంగం బలోపేతానికి సిఎం కృషి : ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ :** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. బుధవారం బడిబాటలో భాగంగా వనపర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు నోట్ , పాఠ్య పుస్తకాల, ఏకరూప దుస్తులు ఉచిఇతంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి, ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ , ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్ట పాకుల మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, తహసీల్దార్ , ప్రిన్సిపల్ ఉమాదేవి, కౌన్సిలర్లు ఉపాధ్యాయులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ తాడిపర్తి ప్రాథమికొన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు.

**ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి : జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**వంగూర్ :** ప్రతివిద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలోభాగంగా మండలపరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిణీచేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి కెవిఎన్‌రెడ్డి, ఎంపిపి భీమమ్మలాల్‌యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జిల్లాస్పెషల్ ఆఫీసర్ ఆర్‌డిఓ శ్రీనివాస్‌నాయక్, గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ ఎనుములకృష్ణారెడ్డి, తహసీల్దార్ కిరణ్‌మై, ఎంపిడిఓ విజయభాస్కర్, ఎంఈవో శంకర్‌నాయక్, హెచ్ఎంలు లింగమయ్య, వివిధశాఖల అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.







**జడ్చర్ల...**

జడ్చర్ల మున్సిపల్ పరిధిలో 10వ వార్డులో ఉన్న ప్రభుత్వ, ప్రాథమిక పాఠశాలలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ జడ్పి సీఈఓ రవీందర్, జడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, యంఈఓ మంజుల దేవి, విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను స్కూల్ డ్రెస్‌లను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి , కృష్ణారెడ్డి, మాజీ యంపిపి నిత్యానందం, నాయకులు ఇర్ఫాన్, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద , పాఠశాల టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు ...**

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని చెంచువాడ వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో పాల్గొని పుస్తకాలు, నోట్ బుక్‌లు, స్కూల్ యూనిఫాంలను, విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పార్వతీ శివ సాయి స్కూల్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి, పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్ గౌని కోదాండరాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, రాంపురం సత్యనారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గుర్రం గడ్డరాజురెడ్డి, పెబ్బేరు భారత్ కుమార్ , టైలర్ రాజగౌడ్ , శివ సాయి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**కొత్తకోటలో .....**

పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలను, పాఠ్య పుస్తకాలను దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన , గుణాత్మకమైన విద్య అందుతుందని అన్నారు. సర్కార్ బడుల్లో విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితిరులు పాల్గొన్నారు.

### 'నీట్' అవకతవకలపై

## సుప్రీం కోర్ట్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలి : నెల్లి సత్య

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపైన సుప్రీం కోర్ట్ న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని ఎఐఎస్‌ఎఫ్ ఒయు కార్యదర్శి నెల్లి సత్య డిమాండ్ చేశారు. ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సుబోత్ కుమార్ సింగ్ రాజీనామా చేయాలన్నారు. హైదరాబాద్, ఒయులోని పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నెల్లి సత్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం 2024 సంవత్సరం నీట్ పరీక్ష నిర్వహించిన, పరీక్ష ఫలితాలను వెల్లడించిన విధానంలోనూ అనేక అవకతవకలు జరిగాయని విమర్శించారు. నీట్ దోషులను కఠినంగా శిక్షించాలని, అలాగే నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించే, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మే 4వ తేదీన నిర్వహించిన నీట్ ఎగ్జామ్ పేపర్ ముందే లీక్ అయిందని, చినిగిన ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని, పరీక్షను కొన్ని సెంటర్లలో సకాలంలో నిర్వహించలేదని ఆరోపించారు. పరీక్ష షెడ్యూల్ ప్రకారం ఫలితాలను జూన్ 14న ప్రకటించాల్సి ఉండగా, జూన్ 4న ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు. ఒకే పరీక్ష కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు 720కి 720, దేశవ్యాప్తంగా 67 విద్యార్థులకు ఏ విధంగా 720కు 720 మార్కులు వస్తాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి భగత్, నాయకులు శ్రీకాంత్, నాగరాజు, రమేష్, దిలీప్, శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సన్మానం



**ప్రజాపక్షం / వీపనగండ్ల :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కాటమౌని తిరుపతమ్మగౌడ్ , కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటమౌని కృష్ణయ్యగౌడ్ బుధవారం రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శాలువాతో ఘనంగా సన్మానించి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో అక్రమాలను అన్యాలను ఎండగడుతూ మల్లు భట్టివిక్రమార్క 1365 కిలో మీటర్ల పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ముఖ్య పాత్ర పో,ఇంచిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సన్మానించడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తిరుపతమ్మగౌడ్ అన్నారు.

## ప్రైవేట్‌కు ధీటుగా...

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులు చిన్న చూపు చూడటం సరికాదని అర్హత గల ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని , ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలే నిదర్శనమని ఫ్లెక్సీల ద్వారా ఉపాధ్యాయులు ప్రచారం చేపట్టారు. వీపనగండ్లలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి, చరణ్ తేజ అనే విద్యార్థి 9.5 జీపిఏ సాధించి వనపర్తి జిల్లాలోనే పాఠశాలకు మూడో స్థానంలో గుర్తింపు లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రైవేట్ పాఠశాల ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యా భోదన, పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజనం, సువిశాలమైన ఆట స్థలాలు, పాఠశాలలోనే గ్రంథాలయాలు, ప్రొజెక్టర్ల ద్వారా విద్యా భోదన, ఉచితంగా స్కూల్ యూనిఫాం వంటివి అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు.




## ఆరోగ్య ఉప కేంద్రాల తనిఖీ

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని కంచిరావుపల్లి, రంగాపూర్ , కిష్టారెడ్డిపేట, పెబ్బేరు ఏఅండ్ బి ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. పరిమల మాట్లాడుతూ గ్రామంలోని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు , గర్భిణీ స్త్రీల టీకాలు సకాలంలో వారందరికి టీకాలు వేయించి, టీకా సమీకరణ సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలని అక్కడున్న వైద్య సిబ్బందిఇకి తెలియజేశారు. ప్రతి ఆశ కార్యకర్త దగ్గర ఇమ్యునైజేషన్ డ్యూ లిస్టు ఉండాలని, ఎప్పటికప్పుడు ఎంసిహెచ్ కిట్టు , విన్ యాప్‌లో ఆన్‌లైన్ అప్డేట్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించడం జరిగింది. వారి దగ్గర ఉన్న రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ , వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13 నుంచి గ్రూప్ 1 ప్రిలిమ్స్ 'కీ'

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించిన 'కీ' ని ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు టిజిపిఎస్‌సి వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టనున్నారు. ఈ ప్రాథమిక కీతో పాటు మాస్టర్ క్వశ్చన్ పేపర్‌నున కూడా అందుబాటులో ఉంటుంది. అభ్యర్థులు తమ లాగిన్ ద్వారా లాగిన్ అయి ' కీ' ని సరిచూసుకోవాలని టిజిపిఎస్‌సి సూచించింది. ప్రాథమిక కీపై అభ్యంతరాలను 13వ తేదీ నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కమిషన్ దృష్టికి తీసుకురావాలి. ఈ మెయిల్ ద్వారా వచ్చే అభ్యంతరాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని టిజిపిఎస్‌సి అధికారులు స్పష్టం చేశారు.

## నేడు లాసెట్, పిజి ఎల్ సెట్ ఫలితాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎల్‌ఎల్‌బి,ఎల్‌ఎల్‌ఎం కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్ , పిజి ఎల్ సెట్ పరీక్ష ఫలితలను గురువారం మధాహ్నం 3:30గంటలకు విడుదల చేయనున్నారు. http/lawcet.tsche.ac.in వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో పెట్టనున్నారు. ఈనెల 3న లాసెట్, పిజి ఎల్ సెట్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## 'దోస్త్' సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు పెంపు

డిగ్రీలో ప్రవేశాలకు సంబంధించిన 'దోస్త్' కౌన్సిలింగ్ గడువును పొడిగించారు. విద్యార్థులు తొలి విడత సెల్ఫ్ రిపోర్టింగ్ గడువును ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు, అలాగే రెండో విడత రిజిస్ట్రేషన్ గడువును ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు పొడిగించారు. దోస్త్ ఫేజ్2 వెబ్ ఆప్షన్ల నమోదు గడువును జూన్ 14 నుంచి 15 వరకు పెంచారు.

## పశు సంవర్ధక, మత్స్యశాఖ కార్యదర్శిగా సబ్యసాచి ఘోష్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పశు సంవర్ధక, మత్స్యశాఖ ముఖ్యకార్యదర్శి(ఎఫ్ఏసి)గా సబ్యసాచి ఘోష్‌ను ప్రభుత్వం నియమించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత కార్యదర్శి ఆధర్ సిన్హా పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ఘోష్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

## నకిలి పత్తి విత్తనాలు పట్టివేత



**ప్రజాపక్షం / కొడంగల్ (దౌల్తాబాద్):** అక్రమంగా నిషేధిత నకిలి విత్తనాలను పట్టుకుని కేసు నమోదు చేసిన ఘటన కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం కుదురుమళ్ల గ్రామం లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కుదురుమళ్ల గ్రామానికి చెందిన కమ్మరి వెంకటేష్ అనే వ్యాపారి ఇంట్లో 19 క్వింటాళ్ల నకి లి పత్తివిత్తనాలను బుధవారం స్థానిక ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తన సిబ్బందితో సోదాలు నిర్వహించగా నకిలి పత్తివిత్తనాలున్నాయని వాటిని స్వాధీనం చేసుకుని వారిపైయ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రైతులనుయ మోసం చేసి నకిలి పత్తివిత్తనాలు ఎవరైన అమ్మితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వీరితో పాటు వ్యవసాయ శాఖ అధికారులున్నారు.

## మ్యాన్‌హోల్స్ పైకప్పులను తెరిస్తే కఠిన చర్యలు




**ప్రజాపక్షం/నాగారం:** మ్యాన్ హోల్స్ పైకప్పులను ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.బుధవారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్స్, జవాన్లతో ప్రకృతి వైపరీత్యాలు విపత్తు నిర్వహణ, భారీ వర్షాల గూర్చి సమావేశం నిర్వహించారు. భారీ వార్షాల కారణంగా ఎక్కడ కూడా మురుగునీరు మాన్ హోల్‌నుండి పొంగితే త్వరితగతిన వాటిని తొలగించాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వాటిని ఖాళీ చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్,మేనేజర్,సానిటరీ సిబ్బంది,వార్డు ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం దృష్టికి లక్ష్మాపూర్ నక్ష సమస్య



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ నక్ష సమస్యను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ అన్నారు. బుధవారం సిఎం రేవంత్‌రెడ్డిని ఎంఎల్‌ఎ క్వార్టర్స్‌లో కలిసి లక్ష్మాపూర్ రెవెన్యూ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధుకృష్ణ మాట్లాడుతూ గత ఏడేళ్లుగా లక్ష్మాపూర్ గ్రామంలోని రైతులు నక్ష లేక ఇబ్బందులు పడుతున్నారని రికార్డు సరిగా లేక రైతులు రైతుబంధు, రైతుభరోసా లాంటి పథకాలకు అనర్హులుగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సిఎం కేసిఆర్ గ్రామస్థులకు ఇచ్చిన మాట ప్రకారం రీసర్వే చేస్తానని హామీ ఇవ్వగా అది నెరవేరలేదని చెప్పారు. అలాగే నక్ష లేకపోవడంతో అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయని సిఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంగా ఏర్పడిన పక్కా భవనాలు లేవని లక్ష్మాపూర్‌లో ప్రభుత్వ భూమి ఉందని ఈ ప్రాంతంలోనే ప్రభుత్వ భవనాలను ఏర్పాటు చేసి లక్ష్మాపూర్ మూడుచింతలపల్లి మండలంగా ప్రకటించాలని సిఎంను కోరానని తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ఇట్టి అంశం తన దృష్టిలో ఉందని గతంలో నేను ఆ ప్రాంతంలో బస చేశానని చెప్పారని అన్నారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చినట్లు మధుకృష్ణ తెలిపారు.

## బహుళ అంతస్తు భవనాలకు అనుమతులు ఎలా ఇస్తారు?

### జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్‌ను నిలదీసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి/ మల్కాజిగిరి:** డ్రైనేజి, త్రాగు నీరులాంటి కనీస మౌలిక వసతులైనా కల్పించలేకుండానే బహుళ అంతస్తు భవనాలకు అనుమతులు ఎలా మంజూరు చేస్తున్నారంటూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సైనిక్‌పురిలోని జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్‌ను నిలదీసారు. బుధవారం బిఆర్ఎస్ మల్కాజిగిరి ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, ఆల్వాల్ కార్పొరేటర్, శాంతి, సబిత, మేకల సునీత, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య వెంకన్న, హన్మంతరావు, రమేష్, శోభన్, ఉస్మాన్ తదితరులతో కల్సి జలమండలి కార్యాలయాలనికి వెళ్లి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొని వచ్చారు. భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే సమయంలో విద్యుత్, జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్, జలమండలి, అగ్ని మాపకదళం తదితర సంబంధిత శాఖాధికారులు సమన్వయంతో ఆ ఇళ్లల్లో నివసించే వారికి ఎలాంటి కనీస ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సి ఉంటందని ఆయన అన్నారు. భరత్‌నగర్, కావకూర్ రాజు గృహకల్ప వాసులకు తాగు నీటి సౌకర్యం కల్పించాలని, శరణ్‌నగర్, గంగా ఎన్‌క్లేవ్, ఎంఈసి కాలనీ, కావేరి ఎన్‌క్లేవ్,తుర్కపల్లి, కౌకూర్, మచ్చబొల్లారం, ఆల్వాల్, వినాయక్‌నగర్, మౌలాలి, కెసిఆర్‌బస్తీ, వాణినగర్ తదితర పలు కాలనీలు, బస్తీల్లో నీరు, డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే అధికారులను కోరారు.

## పోలీసు డ్రైవర్లకు విశ్రాంతి గదులు

### రాచకొండ కమిషనర్ తరుణ్‌జోషి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** విధి నిర్వహణల్లో కీలక పాత్ర వహించే పోలీసు వాహనాలను నడిపించే డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా కార్యాలయంలో నూతనంగా విశ్రాంతి హాలును ఏర్పాటు చేసామని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి తెలిపారు. నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీసు డ్రైవర్ల విశ్రాంతి గదిని ఆయన ప్రారంభించారు. పోలీస్ డ్రైవర్లు ఇకపై ఖాళీ సమయాల్లో విశ్రాంతి తీసుకోవచ్చన్నారు. అన్ని విభాగ పోలీసు అధికారులు సరైన ఫలితాలు సాధించటం వెనుక సుశిక్షితులైన డ్రైవర్ల పాత్ర ఎంతైనా ఉంటుందని, సమయానికి నిర్దేశిత గమ్యాలకు చేరుకోవటంలో డ్రైవర్లు కీలకమన్నారు. డిసిపి కరుణాకర్, డిసిపి క్రైం అరవింద్‌బాబు, డిఏసిపి ఎస్ఓటి మురళీధర్ పాల్గొన్నారు

## వ్యవసాయంలో దిగుబడులను పెంచుతున్న మునారా ఆగ్రోటెక్నాలజీస్

### నర్మదా బయోటెక్ లిమిటెడ్ డైరక్టర్ హిమలయపటేల్



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** రైతులకు వ్యవసాయంలో అత్యధిక దిగుబడులను పెంచుతు, అత్యాధునిక పరిష్కార మార్గాలను చూపుతున్న ఏకైక ఫెర్టిలైజర్ కంపెని మునారా ఆగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెని అని నర్మదా బయోకెమ్ లిమిటెడ్ డైరక్టర్ హిమలయ పటేల్ అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేటలోని లియోనియా రిసార్ట్స్ లో మునారా ఆగ్రో టెక్నాలజీస్ సీఈవో సిఎస్ఆర్ నాయుడుతో కలిసి భూమండల్ ఉత్పత్తిని మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునారా ఆగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెని వారు రైతు సోదరులకు మూడు విజయవంతమైన సంవత్సరాలుగ రైతులకు ప్రధాన ఎరువులు, సేంద్రీయ ఎరువులు, సూక్ష్మ పోషకాలు మరియు నీటిలో కరిగే ఎరువులను అందిస్తున్నారని చెప్పారు. భారతదేశంలోని నేలల్లో సేంద్రీయ కర్బనం తక్కువగా ఉండటం వలన మట్టిలో సూక్ష్మ జీవులు తక్కువగా ఉంటాయని దీని ఫలితంగా మట్టి నాణ్యత కోల్పోతుందన్నారు. మునారా వారు ఈ సమస్యను పరిష్కరించేందుకు భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా పులియబెట్టిన సేంద్రీయమైన భూమండల్‌ను రైతులకు అందజేయనున్నారని చెప్పారు. ఈ ప్రత్యేక ఎరువు ఎకరానికి నాలుగు నుంచి ఐదు బ్యాగులు వాడిన యెడల మట్టిలో నీటి సాంద్రత మరియు సూక్ష్మ జీవులు పెరిగి దిగుబడి పెరుగుతుందన్నారు. మునారా వారి ఎన్‌టెక్ ఈ ప్రత్యేక ఎరువు భారతీయ రైతుల కోసం స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునారా ఆగ్రో టెక్నాలజీస్ సీఈవో సిఎస్ఆర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత విద్య అందించాలన్నదే

# ప్రభుత్వ లక్ష్యం

### తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కూమార్




**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి విద్యార్థికి ఉన్నతమైన విద్యను అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ శాసన సభాపతి, స్ధానిక శాసన సభ సభ్యులు గడ్డం ప్రసాద్ కూమార్ బుధవారం అన్నారు. కార్యక్రమంలో బాగంగా దారుర్ మండల పరిధిలో ఉన్న కెరెళ్ళి జిల్లా పరిషతు ఉన్న పాఠశాలో నిర్వహించిన అమ్మ ఆదర్శ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమంలో ఆయన హజరయ్యారు. సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వత రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి విద్య వైద్యం పైన ఎక్కవగా దృషి సారించారని, తోందరలో తెలంగాణ రాష్ట్ర లో ఏక్కడ కూడా ఉపాద్యాయుల కోరత తీరుతున్నదని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన విద్యను మౌళిక సదుపాయాలను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కోన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాద్యాయులు ఉన్నారని కానీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైయివేట్ పాఠశాల మాయాలో పడి పోతున్నారని పేర్కోన్నారు . అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, యూనిఫాం, అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి, ఎస్పీడి మల్లయ్య, జిల్లా కలెక్టర్ నారయణ రెడ్డి, డీఈవో రేణుక దేవి దారుర్ మండల ఎంపిపి విజయ లక్ష్మీ , జడ్పీటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు సత్యానారయణ రెడ్డి, ఎంపిడివో నర్సిములు ఎమ్మార్వో సాజీదా బేగం , తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు అభివృద్ధికి సహకారం

### చేవెళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/తాండూరు:** చేవెళ్ళ పార్లమెంట్ ఎంపిగా ఎన్నికైన కొండ విశ్వేశ్వర్‌రెడ్డిని తాండూరులో ఘనంగా సన్మానించారు. ఎంపిగా ఎన్నికై తరువాత మొదటి సారిగా తాండూరు పర్యాటనకు వచ్చేసిన ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని యాలాల ఎంపిపి బాలేశ్వర్ గుప్తా ఆద్వర్యాన బుదవారం వెంకోబ గార్డ న్‌లో ఏర్పాటు సన్మాన కార్యక్రమంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన తాండూరు నియోజకవర్గ ప్రజలకు ముం దుగా ధన్యావాదాలు తెలియజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశం, నాయకులు రమేష్ కుమార్, కౌన్సిలర్‌లు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు

**పజాపక్షం/నాగారం:** పట్టబద్రుల ఎంఎల్‌సిగా గెలుపొందిన తీన్మార్ మల్లన్నను మేడ్చల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ అధ్యక్షులు గణేష్(కీసర)ఉప్పల్ క్యూ న్యూస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి నల్గొండ,వరంగల్,ఖమ్మం జిల్లాల పట్టబద్రుల ఎన్నికల్లో విజయం సాధించడంతో ఆయన కలిశారు.కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి,చర్లపల్లి కృష్ణారెడ్డి,రాజుయాదవ్,మచ్చాని శ్రీశైలంయాదవ్,రాగుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని కార్మికులందరూ వినియోగించుకోవాలి

### ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని లాస్ట్ బస్ స్టాప్ ఆవరణలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఎఐటియూసి ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన ఉచిత వైద్య శిబిరాన్ని భవన నిర్మాణ కార్మికులందరూ ఉపయోగించుకోవాలని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ లో లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి వచ్చిన మెడికల్ అసిస్టెన్స్ ద్వారా కార్మికులందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రక్త పరీక్ష బిపి షుగర్ థైరాయిడ్ వంటి ఉచిత పరీక్షలను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య కార్యక్రమాన్న, కార్మికులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు వుజ్జిని హరినాథ్ రావు, సి.పి.ఐ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, భవన నిర్మాణ కార్మికుల సంఘం జగద్గిరిగుట్ట అధ్యక్ష, కార్యదర్శులు సామ్యూల్, ము సలయ్య, నాయకులు యాదగిరి, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున నిర్వహించే ఈ మెడికల్ కాంప్ ను ప్రతి ఒక్క కా ర్మికుడు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందు లో భాగంగా గుండె, కిడ్నీ సంభందిత, కాన్సర్,మధుమేహ, బి.పి, తదితర పరీక్షలు నిర్వహించారు. కావున లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే : కలెక్టర్ గౌతమ్



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ చిన్న చూపు చూడవద్దని జిల్లా కలెక్టర్‌గౌతం కోరారు. ఉన్నత స్థాయిని అందుకొన్న పలువురు ప్రముఖులు, రాజకీయ ప్రతనిధులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఉన్నత పదవులను అధిష్టించారని, తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివిన వాడినే అన్న విషయాన్ని ఆయన తెలిపారు. ప్రయివేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. బుధవారం మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యా సంవత్సరం ప్రారంభ సందర్భంగా తిరిగి వస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియచేస్తూ మంచి ఫలితాలను రాబట్టేందుకు ఒకరికొకరు పోటీ పడి చదువాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జిల్లాలోని మౌళిక వసతుల కల్పనకు గాను రూ. 12 కోట్ల రూపాయలు మంజురు చేసామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారాలు ఉచితంగా ఆయన అందచేసారు. పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన లక్ష్మీ ప్రసన్నకు కలెక్టర్ గౌతం సర్టిఫికెట్ అందించారు. జిల్లా విద్యా శాఖ అధికారి విజయకుమారి మాట్లాడుతూ గత ఏడాది ఈ పాఠశాల నుండి పదవ తరగతిలో పది పాయింట్స్ వచ్చాయన్నారు. డిఆర్‌డిఓ సాంబశివరావు, స్పెషల్ ఆఫీసర్ రేఖమేరి, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, ఎంపిడిఓ వసంత లక్ష్మి , ఎమ్మార్వో శైలజ, ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీలత పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ









**ప్రజాపక్షం/తాండూరు:** బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించే విధంగా ప్రతి తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం తాండూరు మండల పరిధి కరన్‌కోట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి పాల్గోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం(ఏకరూపదుస్తులు) పంపిణి చేశారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ పిల్లలందరిని బడి పంపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమ్మ ఆదర్శ కార్యక్రమాన్ని తీసుకుని ప్రభుత్వ బడులను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. పిఎసిఎస్ చైర్మన్ రవిగౌడ్, మాజీ ఎంపిపి శరణు బసప్ప, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వడ్డే శ్రీనివాస్ ,ఎంపిటిసి వసంత్‌కుమార్, ఎంఈఎ వెంకటయ్యగౌడ్, నాయకులు ఉత్తమ్ చంద్, మండల పార్టీ అధ్యక్షులు నాగప్ప, జర్నప్ప, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

**మేడ్చల్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్, విద్యాశాఖాధికారులు తగు చర్యలు తీసుకొని అంసంపూర్తిగా ఉన్న పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర కోరారు. మల్లాపూర్‌లోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరిరెడ్డి, ఉపాధ్యాయులు శేషగిరి, నళిన, భారతిలతో కల్సి పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో అజీమ్ పాషాతో కల్సి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫారాలను సమయానికి ఎలాంటి కొరత లేకుండా అందించాలన్నారు.

**జగద్గిరిగుట్ట:** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి గుట్ట ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ను అభివృద్ధి కమిటీ సభ్యులు కే.ఏసురత్నం మాజీ కౌన్సిలర్ మరియు రాములు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం పదో తరతి ఫలితాల్లో భవ్య శ్రీ 9.5 ఈశ్వరి 9.0 రక్షిత 9.0 ఆశ్రయ 9.2 సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. మొత్తం ప్రభుత్వ పాఠశాలలో 69 శాతం, విద్యార్థులు పాసయ్యారు. అని ప్రధాన ఉపాధ్యాయులు, సుభాష్ చంద్రబోస్ రెడ్డి తెలిపారు. అనంతరం జగద్గిరిగుట్ట స్కూ ల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కే.యేసు రత్నం, రాములు, స్కూలు ప్రధానా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కలెక్టర్ నాలుగు రూములు కట్టి ఇవ్వడం జరిగింది ప్రస్తుతానికి,ఇంక నాలుగు రూములు కట్టించి, ఇద్దరు టీచర్లను ఇస్తే పిల్లలకు మంచి చదువు అందుతుందని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అన్నారు.

**ఘట్‌కేసర్ :** ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చైర్‌పర్సన్ పావనిజంగయ్య యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ నస్రిన్ సుల్తానాలు కలిసి విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వ హిస్తున్న ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు పంపిణీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సిరాజుద్దీన్, కట్కూరి నర్సింగ్‌రావు,బాబు,ప్రధానోపాధ్యాయురాలుపాల్గొన్నారు.

**పోచారం :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ఉచితంగా అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. బుధవారం అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో లక్ష్మి నరసింహ కాలనీలోని బడిబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్ ,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు కవిత, శంకర్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ రవీందర్,పోచారం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ ఆకిటి బల్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట :** విద్యార్థులను విధిగా ప్రభుత్వ పాఠశాల లోనే చేర్పించాలని పొన్నాల్ ఎంపిటిసి మౌనిక శివవీరప్రసాద్ అన్నారు. బుధవారం శామీర్‌పేట మండలం పొన్నాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మౌనిక శివవీరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి పాఠశాలకు గ్రామానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని అన్నారు. నూతన విద్యాసంవత్సరంలో పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారుపాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగం సంజీవ, ఉపాధ్యాయులు రవీంద్రచారి, పవిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

**నవాబుపేట్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యంగా ఈనెల 6 నుంచి ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుందని నవాబుపేట్ మండల ప్రత్యేక అధికారి ఎన్ గోపాల్ అన్నారు. శుక్రవారం చించల్ పేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ పాండు,ఎంపీపీ కాలే భవాని రవికాంత్, మండల విద్యాధికారి అధికారి ఈ గోపాల్, ఎంపీడీవో అజయ్ కుమార్ తో కలిసి చించల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదిని ప్రారంభించారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి స్కూల్ యూనిఫామ్ ను, అలాగే పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. మండల ప్రత్యేకధికారి గోపాల్, మండల విద్యాధికారి ఈ గోపాల్, ఎంపిడిఓ అజయ్ కుమార్, ఎంపీఓ విజయ్ కుమార్,డిఈ రాజు, పాఠశాలఏపిసి చేర్మెన్ సావిత్రమ్మ,ప్రాథమిక పాఠశాల ఏఏపిసి చేర్మెన్ యాదమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాచయ్య నర్సిములు, నవనీత, వనిత, హేమలత, యశోద, అమృత, యాకూబ్, లక్ష్మి, ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**నాగారం:** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జెపిహెచ్‌ఎస్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు,ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలను చైర్మన్ అందజేశారు. పాఠశాలలో ఎటువంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నా రు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్,ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకటేశం, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బోడుప్పల్:** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభం కానున్న సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థిని, విద్యార్థులకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చరాజు,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల ఆనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీర్ఎస్ నగర అధ్యక్షులు బండారి రవీందర్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**బంట్వారం :**
బంట్వారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బుధవారం రోజు 202425 విద్యా సంవత్సరం మండల కేంద్రంతో పాటు పరిధిలోని అయా గ్రామాల్లో పాఠశాలలు ప్రారంభం అయ్యాయని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బుధవారం మొదటి రోజు పాఠశాలలు ప్రారంభం కావడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొందన్నారు. కార్పోరేటు విద్యకు ధీటుగా విద్యనందిస్తామని, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా వారి తల్లిదండ్రుల ప్రోత్సహం ఏంతో అవసరమని ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించడం జరిగిందన్నారు.మండల అధ్యక్షులు ప్రభాకర్, జెడ్పిటీసి సంతోషరాజు, జిల్లా ఎస్సీ సేల్ అధ్యక్షులు రాజు, బిజెపి మండ ల పార్టీ మండల అధ్యక్షులు మహేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ వివో స్వరూప, మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ విజ య్ కుమార్, ఏపీయం దేవయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాంచందర్, ఉపాధ్యాయులు సుదర్శన్, తుకారాం, యాదమ్మ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.










# క్రీడ

## శ్రీలంకకు షాక్ ఇచ్చిన వరుణుడు..




### సూపర్-8కు చేరిన దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా

**న్యూయార్క్ :** టీ20 ప్రపంచకప్ 2024లో శ్రీలంక లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టనుంది! గ్రూప్ డిలో ఉన్న శ్రీలంక.. దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌తో జరిగిన మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. నేడు నేపాల్‌తో జరగాల్సిన మ్యాచ్‌లో నెగ్గి సూపర్8 రేసులో నిలవాలనుకున్న శ్రీలంక ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. ఫ్లోరిడాలో జరగాల్సిన ఆ మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దయింది. కనీసం ఐదు ఓవర్ల ఆటను నిర్వహించాలనుకున్నా సాధ్యపడలేదు. చివరకు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. దీంతో గ్రూప్ డిలో మూడు విజయాలు సాధించి 6 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న దక్షిణాఫ్రికా సూపర్8కు అర్హత సాధించింది. గ్రూప్ బిలో సూపర్8కు అర్హత సాధించిన తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. బుధవారం ఆంటిగ్వాలోని నార్త్ సౌండ్‌లో నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత కంగారుల బౌలింగ్ ధాటికి నమీబియా 17 ఓవర్లలో 72 పరుగులకే కుప్పకూలింది. గెర్హార్డ్ ఎరాస్మస్ (36), మైఖేల్ వాన్ లింగేన్ (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మిగతా బ్యాటర్లు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా (4/12) అదరగొట్టగా.. హేజిల్‌వుడ్ 2, స్టొయినిస్ 2, కమిన్స్, నాథన్ ఎలిస్ తలో వికెట్ పడగొట్టారు. ఈ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 5.4 ఓవర్లలోనే ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. దీంతో మరో మ్యాచ్ మిగిలుండగానే 6 పాయింట్లతో ఆస్ట్రేలియా సూపర్8కు చేరింది. ఈ గ్రూప్‌లోని నమీబియా (3 మ్యాచ్‌లు ఒక విజయం), ఒమన్ (3 మ్యాచ్‌లు 3 ఓటములు) లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టనున్నాయి. ఈ గ్రూప్ నుంచి స్కాట్లాండ్ రెండో జట్టుగా సూపర్ 8కు చేరే అవకాశముంది. ప్రస్తుతం ఆ జట్టు మూడు మ్యాచ్‌లు ఆడి ఐదు పాయింట్లతో ఉంది.

### డిఫెండింగ్ ఛాంపియన్ లీగ్ దశలోనే?

గ్రూప్ బిలో ఉన్న డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ ఈసారి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించేలా కనిపిస్తోంది. ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో ఇంగ్లిష్ జట్టు ఒక దాంట్లో పరాజయం పాలవగా.. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఇంగ్లాండ సూపర్8కు చేరాలంటే తప్పకుండా మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో (ఒమన్, నమీబియాతో) భారీ తేడాతో గెలవాలి. దాంతోపాటు స్కాట్లాండ తన చివరి మ్యాచ్ (ఆస్ట్రేలియాతో) ఓడిపోవాలి.

## అమెరికాపై విజయం..సూపర్-8కు భారత్

**న్యూయార్క్:** టీ20 వరల్ కప్‌లో భాగంగా అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో చెమటోడ్చి నెగ్గింది. దీంతో టీమ్‌ఇండియా సూపర్8కు చేరింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఎస్‌ఏ నిర్ణీతఓవర్లలో 8వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది. నితీశ్ కుమార్ (27)టాప్ స్కోరర్.భారత బౌలర్లలోఅర్ష్‌దీప్4, హార్దిక్ 2,అక్షర్ ఒక వికెట్ తీశారు. బ్యాటి ంగ్ చేసినభారత్ 18.2ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సూర్య (50*) అర్ధశతకం చేయగా, దూబె(29*) రాణించాడు. యూఎస్‌ఏ బౌలర్లలో సౌరభ్ 2, అలీ ఖాన్ ఒక వికెట్ తీశారు.

### చరిత్ర సృష్టించిన అర్ష్‌దీప్ సింగ్..!

టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇన్నింగ్స్ ఫస్ట్‌బాల్‌కే వికెట్ తీసిన తొలి భారత బౌలర్‌గా చరిత్రకెక్కాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా అమెరికాతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్(4/9) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అమెరికా ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ షయన్ జహంగీర్(0)ను వికెట్ల ముందు బోల్తాకొట్టించిన అర్ష్‌దీప్ సింగ్.. గోల్డెన్ డక్‌గా పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో అంతర్జాతీయ టీ20ల్లో ఇన్నింగ్స్ ఫస్ట్ బాల్‌కు వికెట్



తీసిన తొలి భారత బౌలర్‌గా గుర్తింపు పొందాడు. టీమిండియా టీ20ల్లోకి అరంగేట్రం చేసిన 18 ఏళ్ల తర్వాత 222వ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఈ ఫీట్ అందుకోవడం గమనార్హం.

## పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అమ్మాయి

పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో బరిలోకే దిగే భారత రైఫిల్, పిస్టల్ షూటింగ్ జట్టును జాతీయ రైఫిల్ సమాఖ్య (ఎన్‌ఆర్‌ఏఐ) ప్రకటించింది. రెండు విభాగాలకు 15 మంది షూటర్లను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ చోటు దక్కించుకుంది. మహిళల 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో పోటీపడనుంది. ఇటీవల నిర్వహించిన ట్రయల్స్‌లో కనబరిచిన ప్రదర్శన ఆధారంగా భారత జట్టును ఎంపిక చేశారు. ట్రయల్స్‌లో 19 ఏళ్ల ఇషా సింగ్ సత్తాచాటింది. ఈ హైదరాబాదీ గత ఆసియా క్రీడల్లో, ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో స్వర్ణపతకాలు గెలిచిన విషయం తెలిసిందే. విశ్వక్రీడల్లోనూ మెరిసి పతకాన్ని ముద్దాడాలని భావిస్తోంది. కాగా, షాట్‌గన్ విభాగంలోనే పాల్గొనే షూటర్ల ఎంపిక ఇంకా ఖరారు కాలేదు. ఇటలీలో ప్రపంచకప్ ముగిసిన తర్వాత షాట్‌గన్ జట్లను ప్రకటిస్తారు. కాగా పిస్టల్ విభాగంలో ఇషా సింగ్, శరబ్‌జ్యోత్ సింగ్, అర్జున్ చీమా, మను బాకర్, రిథమ్ సంగ్వాన్, అనీష్ బన్వల్ చోటు దక్కించుకున్నారు. అలాగే రైఫిల్ విభాగంలో సందీప్ సింగ్, అర్జున్ బబుతా, ఇలవేనిల్ వలరివన్, రమిత, సిఫ్త్‌కౌర్, అంజుమ్ మౌద్గిల్, ఐశ్వరీ తోమర్, స్వప్నిల్ జట్టులో స్థానం సంపాదించారు. స్టార్ షూటర్ మను బాకర్ పిస్టల్‌లో రెండు ఈవెంట్లలో బరిలోకి దిగనుంది. 10 మీటర్ల పిస్టల్, 25 మీటర్ల పిస్టల్ విభాగాల్లో పోటీపడనుంది. ఇక సందీప్‌సింగ్, అర్జున్ బ బుతా, ఇలవేనిల్, రమిత 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో పోటీపడనున్నారు. అలాగే 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో సిఫ్త్‌కౌర్ అంజుం మౌద్గిల్, ఐశ్వరీ తోమర్, స్వప్నిల్ కుస్లే పోటీలో ఉన్నారు. శరబ్‌జ్యోత్ సింగ్, అర్జున్ చీమా, రిథమ్ సాంగ్వాన్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌ల్లో; అనీష్ బన్వాల్, విజయ్‌వీర్ సిద్ధూ 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో పోటీలో ఉన్నారు.

# రీల్

## మాస్,యాక్షన్-బ్యాగ్‌డ్రాప్‌తో 'దేవకి నందన వాసుదేవ'



**సూ**పర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ మూవీ 'దేవకి నందన వాసుదేవ'లో మాస్, యాక్షన్‌ప్యాక్ డ్రాప్ పాత్రలో కనిపించనున్నారు. గుణ–369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రం డివైన్ ఎలిమెంట్స్ తో కూడిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్‌ఆర్‌ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలై టీజర్ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ కం పోజర్ భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి బ్లాక్ బస్టర్ అల్బం ఇచ్చారు. ఇప్పటికే విడుదలైన ఏమయ్యిందే, జై బోలో సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరించి మంచి బజ్‌ని క్రియేట్ చేశాయి. రసూల్ ఎల్లోర్‌తో పాటు ప్రసాద్ మూరెళ్ల ఈ చిత్రానికి డీవోపీగా పని చేస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో చాలా గ్రాండ గా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారుమేకర్స్. నటీనటులు: అశో క్ గల్లా, వారణాసి మానస, సాం కేతిక సిబ్బ ంది: కథ: ప్రశాంత్ వర్మ, దర్శక త్వం: అర్జున్ జంధ్యాల, నిర్మాత: సోమినేని బాలకృష్ణ, బ్యానర్: లలితాంబిక ప్రొ డక్షన్స్, సమర్పణ: నల్లపనేని యామిని, సం గీతం: భీమ్స్ సిసిరోలియో, డీవో పీ: ప్రసాద్ మూ రెళ్ల, రసూల్ ఎల్లోర్, ఎడిటర్: త మ్మిరాజు, డైలాగ్స్: బుర్రా సాయి మాధవ్, పబ్లిసిటీ డిజైనర్: ధనిఏలే.

## బాత్రూమ్ దెబ్బకి చైతన్యను వదిలి పారిపోయాను

### నటి చాందిని చౌదరి



తెలుగు సినిమా ఇండస్ట్రీలో తెలుగు హీరోయిన్ కూడా రాణించగలదు అని నిరూపిస్తున్న నటి చాందిని చౌదరి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఆమె సొంతం. కేవలం తన టాలెంట్‌ని నమ్ముకొంటు ఒక్కో మెట్టు ఎదుగుతు ప్రేక్షకులకి వాంటెడ హీరోయిన్‌గా మారే స్థాయికి చేరుకుంటుంది. రీసెంట్‌గా తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇప్పు డు అవి వైరల్ గా మారాయి. హీరోల సినిమాలే ఒకే రోజు రెండు విడుదల అవ్వవు. అలాంటిది చాందిని చౌదరి ఇప్పుడు రెండు సినిమాలతో వస్తుంది. జూన్ 14 న యేవమ్, మ్యూజిక్ షాప్ మూర్తి విడుదల అవుతున్నాయి. వాటికి సంబంధించిన ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ సందర్భంగా జరిగిన ఒక ఇంటర్వ్యూ లో చాందిని తన కాలేజ్ డేస్‌ని గుర్తు చేసుకుంది. నేను ఇంటర్మీడియేట్ విజయవాడ చైతన్య కాలేజీలో చదివాను. ఎడ్యుకేషన్ బాగా కొనసాగాలని హాస్టల్‌లో జాయిన్ అయ్యాను.కానీ మూడే మూడునెలల్లో అక్కడ నుంచి జంప్ అయ్యాను. అందుకు కారణం ఉంది. అందరికీ కామన్ బాత్ రూంలు ఉండేవి. బాత్ రూం దొరకాలంటే గంటన్నర పాటు లైన్‌లో ఉండాల్సిన పరిస్థితి. బకెట్లు పట్టుకుని క్యూలో అలాగే నిలబడేదాన్ని. పైగా ఉదయం ఆరు గంటలకే క్లాస్‌లు స్టార్ట్. దాంతో ఆ బాధలు పడలేక జంప్ అయ్యానని చెప్పుకొచ్చింది. ఇక యేవమ్(yevam)లో సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతుంది. ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ తో సినిమా మీద అందరిలో అంచనాలు పెరిగాయి. మ్యూజిక్ షాప్ మూర్తి ట్రైలర్ కి కూడా మంచి స్పందన వస్తుంది. మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

## 'సరిపోద శనివారం'లో సూర్య పాత్రలో నాని



నేచురల్ స్టార్ నాని తన అప్ కమింగ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోద శనివారం'లో సూర్య పాత్రలో మునుపెన్నడూ చూడని ఇంటెన్స్ పవర్ బ్యాగ్‌రడాప్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈఅడ్రినలిన్‌తో కూడిన యూనిక్ అడ్వంచర్ ని భారీ కాన్వాస్‌పై హై బడ్జెట్‌తో డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.తాజాగా మూవీ టీం మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్ చేసింది. సరిపోదా శనివారం ఫస్ట్ సింగిల్ జూన్ 15 రిలీజ్‌చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. జేక్స్ బిజోయ్ ఈ సినిమా కోసం అద్భుతమైన ఆల్బమ్ కంపోజ్ చేశారు. మేకర్స్ రిలీజ్ చేసిన అనౌన్స్ మెంట్ వీడియోలో నాని స్లో మోషన్‌లో నడుచుకుంటూ వచ్చి క్లాత్ ని తొలగించాక టేలగించాక రికార్డ్ రివిల్ కావడం, పవర్ ప్యాక్డ్ మ్యూజిక్ వినిపించడం చాలా క్రియేటివ్, ఇంట్రస్టింగ్ గా వుంది.ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఎస్జే సూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. మురళి జి డివోపీగా పని చేస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్.ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నటీనటులు: నాని, ప్రియాంక అరుల్ మోహన్, SJ సూర్య, సాయి కుమార్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వివేక్ ఆత్రేయ, నిర్మాతలు: డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మురళి జి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్‌లక్ష్మ ణ్.

## 24న కొలువుదీరనున్న కొత్తసభ

### జులై 3 వరకు పార్లమెంట్ సమావేశాలు



**న్యూఢిల్లీ :** కొత్త లోక్‌సభ ఈనెల 24వ తేదీన కొలువుదీరనుంది. కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. జులై 3వ తేదీ వరకు సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. సెషన్ తొలి మూడు రోజుల్లో కొత్తగా ఎన్నికైన వారు లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణం చేయనున్నారు. అనంతరం స్పీకర్ ఎన్నిక జరగనుంది.ఈనెల 27న లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే ఐదేళ్లకు ప్రభుత్వ రోడ్‌మ్యాప్‌ను ఆమె వెల్లడించనున్నారు. అదే విధం గా రాజ్యసభ సమావేశాలు కూడా 26న ప్రారంభమై జులై 3వ తేదీన ముగియనున్నట్లు మంత్రి కిరణ్ రిజిజు'ఎక్స్'లోపోస్టు చేశారు. రాష్ట్రపతి ప్రసంగం తరువాత ప్రధాని మోడీ తన మంత్రివర్గ సభ్యులను సభకు పరిచయం చేయనున్నారు.ఆ తరువాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. మరోవైపు వివిధ సమస్యలపై ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు నిలదీయనున్నాయి. చివరగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని సమాధానమిస్తారు.

## ఉగ్రదాడులపై మోడీ మౌనమేల?

**న్యూఢిల్లీ :** జమ్ముకశ్మీర్‌లో శాంతి, సాధారణ పరిస్థితులను తిరిగి తీసు కొచ్చామని బిజెపి రొమ్ము విరిచి చెప్పుకుంటున్నప్పటికీ గత మూడు రోజుల్లోనే మూడు ఉగ్రదాడులు జరిగాయని కాంగ్రెస్ విమర్శించింది. పాలనలో దేశంపై కుట్రలు పన్నుతున్న వారిని బిజెపి పాలనలో ఎందుకు పట్టుకోలేదో సమాధానం చెప్పాలని యావత్‌భారత్ డిమాండ్ చేస్తుందని కాంగ్రెస్ అధినేత రాహుల్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అభినందన సం దేశాలకు ప్రతిస్పందించడంలో బిజీగా ఉన్నారని, జమ్ముకశ్మీర్‌లో దారుణం గా చంపబడిన భక్తుల కుటుంబాల రోదనలు కూడా వినలేకపోతున్నారని రాహుల్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. జమ్ముకశ్మీర్‌లోని రియాసి, కథువా, దోడాలో గత మూడు రోజుల్లో మూడు వేర్వేరు ఉగ్ర సంఘటనలు జరిగగా, ప్రధానమంత్రి ఇప్పటికీ సంబరాలలో బిజీగానే ఉన్నారని ఎద్దేవా చేశారు. ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా కూడా ప్రధాని మోడీ మౌనం వహించడాన్ని ప్రశ్నించారు.పాక్ నాయకులకు సమాధానం చెప్పడానికి తనకు సమయం ఉంది కానీ,క్రూరమైన ఉగ్రవాద దాడులను ఖండించ డానికి సమయం లేదని పేర్కొన్నారు. గడచిన 10 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఛాతిని చర్చుకోవడంవల్లేజాతీయ భద్రత 'ప్రమాదం'గా మార్చిందని ఖేరా పేర్కొన్నారు.

## పాక్ ఉగ్రవాదికి క్షమాభిక్ష తిరస్కరించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ ఉగ్రవాది మహ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫక్‌కు క్షమాభిక్ష ప్రసాదించేందుకు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము తిరస్కరించారు. 24 సంవత్సరాలు వయసుగల అష్ఫక్‌కు ఎర్రకోటపై జరిగిన దాడిలో నిందితుడుగా ఉన్నాడు.2022 జులై 25న రాష్ట్రపతిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ద్రౌపదీముర్ము క్షమాభిక్ష తిరస్కరించడం ఇది రెండవసారి. 2022 నవంబరు మూడో తేదీన సుప్రీంకోర్టు ఈ కేసులో ఇచ్చిన తీర్పుపై సమీక్షకు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. అష్ఫక్‌కు విధించిన మరణశిక్షణను మరోసారి ఖరారు చేసింది. ఇప్పటికే అతడి మరణశిక్ష అమలులో సుదీర్ఘ జాప్యం జరిగిందని కూడా పేర్కొంది. మే 15వన రాష్ట్రపతి భవన్‌కు అతడి క్షమాభిక్ష చేరింది. 2000 సంవత్సరం డిసెంబరు 22న ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి ఎర్రకోట ప్రాంగణంలో రాజ్‌పుటన రైఫిల్స్‌పై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు సైనికులు మరణించారు. అష్ఫక్ పాకిస్థాన్ జాతీయుడు, లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ సభ్యుడు. ఢిల్లీ పోలీసులు ఈ ఘటన జరిగిన నాలుగు రోజులకు అతడిని అరెస్టు చేశారు.

# ఢిల్లీలో తాగునీటి చోరీ

### ప్రభుత్వానికి సుప్రీం మొట్టికాయ
### చైనాతో కొన్ని సమస్యలున్నాయ్
### ట్యాంకర్ మాఫియాపై ఏం చర్యలు తీసుకున్నారు?

**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీ నగరాన్ని కొద్ది రోజులుగా నీటి కొరత వేధిస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. ఢిల్లీలో వాటర్ ట్యాంకర్ల మాఫియా అక్రమాలకు పాల్పడుతుంటే ఏం చర్యలు తీసుకున్నారని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు బుధవారంనాడు నిలదీసింది. ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో తమకు తెలియజేయాలని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర, జస్టిస్ ప్రసన్న బిజవరళేలతో కూడిన వేసవికాల ధర్మాసనం వివరణ కోరింది. వాటర్ ట్యాంకర్ మాఫియాపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారులను కూడా ధర్మాసనం నిలదీసింది. ఎగువ నుండి విడుదలైన నీటిని గనుక ట్యాంకర్ల ద్వారా ప్రజలకు చేరవేసే కార్యక్రమం జరుగుతున్నట్లయితే ప్రజల అవసరాలు తీర్చడానికి ఆ నీరు ఎందుకు సజావుగా చేరడం లేదని నిలదీసింది. ఈ నీటిని ఎందుకు పైపుల ద్వారా సరఫరా చేయలేకపోతున్నారని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. విద్యుత్, నీరు వంటి వాటిని అదుపు చేయడానికి, తనిఖీ చేయడానికీ, నీటి వృథా అరికట్టడానికీ మనకు ఎన్నో కఠినమైన చట్టాలు ఉన్నాయనీ, ఈ వ్యవస్థలు సజావుగా పనిచేసేందుకు చట్టాల సహాయంతో ఎందుకు తనిఖీలు చేయలేకపోతున్నారని ప్రశ్నించింది. ''తాగు నీరు హిమాచల్ ప్రదేశ్‌కు గనుక దిగువకు వస్తే ఢిల్లీలో ఆ నీరంతా ఎక్కడికి వెళ్ళిపోతోంది? చాలా ఎక్కువగా రవాణాపరమైన నష్టాలు, చిల్లర మల్లర నీటి దొంగతనాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. వాటర్ ట్యాంకర్ మాఫియా పనిచేస్తోంది, ఈ విషయాలపై మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా? లేదా? మీరు గనుక ఎలాంటి చర్యలూ తీసుకోనట్లయితే మేం ఈ సమస్యను ఢిల్లీ పోలీసులకు అప్పగిస్తాం, ప్రజలు నీటి సమస్యతో ఎన్నో బాధలు పడుతున్నారు, ఈ నీరు వాటర్ ట్యాంకుల ద్వారా వస్తోంది, కానీ పైపులైన్ల ద్వారా మాత్రం ప్రజలకు నీరు సరఫరా కావడంలేదు, ఢిల్లీలో చాలా పెద్ద వాటర్ ట్యాంకర్ మాఫియా నడుస్తోందని ప్రతి వార్తా ఛానల్‌లోనూ సంబంధిత అనేక దృశ్యాలు చూపిస్తున్నారు, మీరు ఈ విషయంలో తీసుకున్న చర్యలేంటి? 2018, 2019, 2021 సంవత్సరాల్లో కూడా ఈ సమస్య తలెత్తింది, అందువల్ల అఫిడవిట్ ద్వారా సంపూర్ణ సమాచారం చూడగలం, ఈ సమస్య తలెత్తిన ప్రతిసారీ న్యాయస్థానం ఏం చేయలేదని చెబుతూ వస్తోంది, ఇప్పుడు య మునా జల మండలి (అప్పర్‌యమునా రివర్ బోర్డ్–యువైఆర్‌బి) ద్వారా చేయనిద్దాం, రెండు బ్యారేజీల ద్వారా వస్తు న్న నీటిని వృథా చేయకుండా మీరు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి, ఇది పదే పదే వస్తున్న సమస్య, ఈ సమస్య పెరుగుతోంది ట్యాంకర్ మాఫియాపై మీరు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారా? మాకు చూపించండి'' అని పెద్ద ఎత్తున ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ నిలదీసింది.



## అప్రస్తుతంగా మారిన ఆర్‌ఎస్‌ఎస్

**న్యూఢిల్లీ:** ఆర్‌ఎస్‌ఎస్ అప్రస్తుతంగా మారి పోయిందనికాంగ్రెస్‌పేర్కొంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సమాజానికి ఆర్‌ఎస్‌ఎస్ లేదా దాని ఛీఫ్ మోహన్ భాగవత్ అవసరం లేదని, అవి వాటంతటే అవే రక్షించుకోగలరని తెలిపింది. మనిపూర్ హింస, లోక్‌సభ ఫలితాలు సహాపలు అంశాలపై మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీలో ఎఐసిసి మీడి యా, పబ్లిసిటీ విభాగం చైర్మన్ పవన్ ఖేడా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతులు చలికి ఎదురొడ్డి దేశ రాజధాని సరిహద్దుల్లో ఆందోళన చేసినప్పుడు భాగవత్ మౌనంగా ఉన్నారని, బిల్కిస్ బానోను అత్యాచారం చేసినవారు విడుదలైన సందర్భంలో మీ సైద్ధాంతిక సోదరులు స్వాగ తం పలికినప్పుడు కూడా మౌనం వహించారని అన్నారు. మీ మౌనమే మిమ్మల్ని, ఆర్‌ఎస్‌ఎస్‌ను మోదీ, అమిత్‌షా అప్రస్తుతంగా మార్చేశారని విమర్శించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు అన్నప్పుడే మీరు మాట్లాడేందుకు చివరిఅవకాశమని, అప్పుడు కూడా మీరు మౌనం పాటించారని గుర్తు చేశారు.

## ఒడిశా నూతన సిఎంగా మోహన్ మాఝి ప్రమాణం



**భువనేశ్వర్:** ఒడిశా నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ మాఝి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో రాష్ట్రంలో భాజపా తరఫున తొలి సిఎంగా రికార్డు సృష్టించారు. ఆయనతో పాటు ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కనక్ వర్ధన్ సింగ్‌దేవ్, తొలిసారి ఎమ్మెల్యే అయిన ప్రవతి పరీదాలు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితోపాటు మంత్రులుగా సురేశ్ పుజారి, రబీనారాయణ్ నాయక్, నిత్యానంద గోండ్, కృష్ణ చంద్ర పాత్ర ప్రమాణం చేశారు. గవర్నర్ రఘుబర్‌దాస్ చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ కూడా హాజరయ్యారు. అంతకుముందు తాజా మాజీ సిఎం నవీన్ పట్నాయక్‌తో మోహన్ చరణ్ భేటీ అయ్యారు. నవీన్ నివాస్‌కు వెళ్లిన ఆయన ప్రమాణస్వీకారానికి హాజరుకావాలని నవీన్‌ను స్వయంగా ఆహ్వానించారు. ఈ క్రమంలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నవీన్ హాజరయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 78 స్థానాల్లో విజయం సాధించిన బిజెపి.. రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే, గిరిజన నేత మోహన్ చరణ్ మాఝి రైతు బిడ్డ. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగానూ పని చేశారు. 1997 నుంచి 2000 వరకు సర్పంచిగా పని చేసిన మాఝి.. 2000లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. భాజపా గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన ఆయన... కేంఝర్ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ శాసనసభలో భాజపా సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.

## లోక్‌సభ ఫలితాలపై సంతృప్తి లేదు

### సీతారామ్ ఏచూరి

**న్యూఢిల్లీ :**తమ పార్టీ సీట్ల సంఖ్య స్వల్పంగా పెరిగినప్పటికీ లోక్‌సభ ఫలితాల పట్ల సంతృప్తి లేదని సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి అన్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేసే సత్తాకు, ఎన్నికల్లో సీట్లు గెలిచే శక్తికి మధ్య అంతరాన్ని ఎలా తొలగించాలో అనే అంశంపై తీవ్రంగా ఆత్మవలోకనం చేసు కుంటామని చెప్పారు. వామపక్ష సంఘాలు అనేక ప్రజా పోరాటాలు చేస్తున్న ప్పటికీ ఎన్నికల ఫలితాలలో అవి ప్రతిబింబిచకపోవడంకొంత నిరుత్సాహాన్ని కలిగిస్తుందన్నారు.'పిటిఐ'వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలోవామపక్ష ప్రభుత్వం ఉన్న ఏకైక రాష్ట్రం కేరళలో బిజెపి ప్రవేశించడంపై స్పందిస్తూ వామపక్ష ఓట్లశాతం ఎటూ పోలేదని, కాని యుడిఎఫ్ నుండి కొన్ని ఓట్లు బిజెపికి మళ్ళాయని చెప్పారు. లోక్‌సభలో వామపక్షాలు తమ సంఖ్యాబలాన్ని స్వల్పంగా పెంచుకున్నప్పటికీ, తాము సంతోషంగా లేమని ఏచూరి అన్నారు.న అన్ని పోరాటాలకు వామపక్షాలే నేతృత్వం వహిస్తున్నప్పటిని,వాటినిఎన్నికల ఫలితాలుగా మా ర్చు కోలేకపోతున్నామన్నారు. రైతు ఉద్యమాలు, ఉద్యోగాల కోసం యువత పోరాటాలు, విద్యా వ్యవస్థపై ఉద్యమాలు, ఇలాంటి ప్రజల జీవనోపాధితో ముడిపడి ఉన్న అంశాలపై పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఐ(ఎం)పొలిట్‌బ్యూ రో నిర్ణయించిందని చెప్పారు. కేరళలో యుడిఎఫ్‌ఓట్లు తగ్గిపోయాయని, అవి బిజెపికి మళ్ళ డం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఇది కేరళకు మాత్రమే సంబంధించింది కాదని దేశమంతటికి సంబంధించిందన్నారు.మతపరమైన విభజనను సృష్టించాలనుకున్న బిజెపి ప్రయత్నా లు విఫలమయ్యాయని,అయోధ్య ఉన్న ఫైజాబాద్ స్థానం లో బిజెపి ఓటమే అందుకు పెద్ద ఉదాహరణని తెలిపారు.ఆర్టికల్ 370రద్దు తరువాత భారతదేశంలో కశ్మీర్ కలిసిపోయిందని చెప్పిన వారు కశ్మీర్‌లో ఒక్కస్థానంగెలుచుకోలేకపోయారన్నా రు. వాళ్ళు తీసుకొచ్చిన ఎజెండాకు ఎదురుదెబ్బ తగిలిందనివిమర్శించారు.వారి ఎజెండా రాజ్యాంగంపై, ప్రజల జీవనోపాధిపై దాడి చేసే విధం గా ఉన్నదన్నారు.ప్రజలు తమ పద్ధతిలో తాము ఓటు వేసేందుకు బలం చేకూర్చాయన్నారు.

## మణిపూర్‌లో మోదీ ఇప్పడైనా సందర్శిస్తారా!

**ముంబై :** ఈశాన్య రాష్ట్రాలలో పరిస్థితులపై ఆర్‌ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యల తరువాతనైనా మణిపూర్‌ను ప్రధాని సందర్శిస్తారా? అని శివసేన (యుబిటి) అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే అన్నారు. ముంబైలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు తరువాత క్షేత్ర స్థాయిలో వచ్చిన మార్పులు ఏమిటని ప్రశ్నించారు. ఏడాది తరువాత కూడా శాంతి నెలకొనని మణిపూర్ పట్ల మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చూస్తూ, తక్షణ ప్రాధాన్యతతో ఈ రాష్ట్రాన్ని పట్టించుకోవాలని రెండు రోజుల క్రితం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఉద్ధవ్ థాక్రే స్పందిస్తూ మణిపూర్ తగలబడిపోతుందని, కనీసం ఏడాది తరువాతైనా భాగవత్ స్పందించారని, ఇప్పటికైనా ప్రధాని, హోం మంత్రి అక్కడికి వెళ్ళరా? అని నిలదీశారు. మణిపూర్, జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులను నియంత్రించలేదని మోదీకి మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అర్హత లేదన్నారు. జమ్మూకశ్మీర్ అట్టుకుతోందని, అక్కడ ఉగ్రదాడులకు బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.

తమ కూటమిలో విబేధాలు లేవు : మహా వికాస్ ఆఘాడీలో ఎలాంటి విబేధాలు లేవని ఉద్ధవ్ థాక్రే స్పష్టం చేశారు. త్వరలో నాలుగు ఎంఎల్‌సి ఎంఎల్‌సి స్థానాలకు జరిగే ఎన్నికలపై తమలో విబేధాలు లేవని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తరువాత తాను ఇక్కడ లేనని, దీంతో అన్ని పార్టీలు నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి నామినేషన్లు వేశాయని తెలిపారు.